https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ✍ ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 184 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 23

తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | బుధవారం, మార్చి 11, 2026

## దేశీయంగా 10శాతం ఎల్పీజీ ఉత్పత్తి పెంపు

గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం

పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు

కృత్రిమ కొరత సృష్టిస్తే అత్యవసర చట్టం ప్రయోగం

కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ



02

## త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగింపు

పుతిన్‌తో గంటసేపు ఫోన్లో మాట్లాడిన ట్రంప్

కీలక అంశాలపై చర్చించిన ట్రంప్, పుతిన్

ఇరాన్ పూర్తిగా ఓడిపోయే వరకు కొనసాగుతోంది

ఇరాన్ పెద్ద తప్పు చేసిందని ట్రంప్ వ్యాఖ్యలు



**వాషింగ్టన్, మార్చి10(ప్రజా ప్రతిభ):** పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడారు. వారిద్దరూ దాదాపు గంటసేపు ఫోన్‌లో కీలక అంశాలపై చర్చించారు. అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని త్వరగా ముగించేందుకు పుతిన్ కొన్ని ప్రతిపాదనలు చేసినట్లు క్రెమ్లిన్ మిగతా 2లో..

## బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

ఈసీ ఆదేశాల మేరకే ఉద్యోగులు పనిచేయాలి

అర్హులైన ఏ ఒక్కరి పేరూ తొలగించలేదు

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్



**కోల్‌కతా, మార్చి10(ప్రజా ప్రతిభ):** ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ మిగతా 2లో..

## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు

చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపీ జావెద్

విపక్ష నేతను అవమానిస్తూ మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ

కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు

నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి



**న్యూఢిల్లీ, మార్చి10(ప్రజా ప్రతిభ):** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ మిగతా 2లో..



# పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలి

ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు వెళ్లే దారుల్లో సూచిక బోర్డులు

పర్యాటక శాఖ బస్సులను నిరుపయోగంగా ఉంచరాదు

రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

స్పెషల్ ప్యాకేజీలు, ప్రత్యామ్నాయ రూట్ల ద్వారా ఆదాయాన్ని పెంచాలి

పర్యాటక శాఖ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్,మార్చి10(ప్రజా ప్రతిభ):** తెలంగాణ పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) కార్యాలయంలో సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరి,ఇతర ఉన్నతాధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పర్యాటక ఆస్తుల వినియోగం, ప్రాచుర్యం, ప్రచారం, ఆదాయ మార్గాలు, హరిత హోటళ్ల నిర్వహణ, పెండింగ్ పనులపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ప్రధాన పర్యాటక ప్రాంతాలలో సూచిక బోర్డులు, ఫుడ్ కోర్టులు, టూరిజం సమాచార కేంద్రాలు వంటి ప్రాథమిక సౌకర్యాల స్థితిగతులపై మంత్రి సమీక్షించారు. బోటింగ్ సౌకర్యాలు, కాటేజీలు, వ్యూ పాయింట్లు, హరితహోటళ్ల నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, పర్యాటకుల సంఖ్య పెరిగేలా, వారికి మరింత సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రపంచ మిగతా 2లో..

## మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు

వివిధ శాఖల అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష



**హైదరాబాద్, మార్చి10(ప్రజా ప్రతిభ):** రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌ను పురస్కరించుకుని మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. 'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై మిగతా 2లో..

## హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

శివప్రతాప్ శుక్లాను స్వాగతించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి10(ప్రజా ప్రతిభ):** తెలంగాణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం రేవంత్ తదితరులున గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉన్నారు. అనంతరం గవర్నర్ నేరుగా లోక్‌భవన్ చేరుకున్నారు.



## యుద్ధంతో చమురు, గ్యాస్ కొరత

వాణిజ్య సిలిండర్ సరఫరాకు అంతరాయం

దేశవ్యాప్తంగా ఆగిపోయిన గ్యాస్ సరఫరా..

ఢిల్లీ, ముంబై, బెంగళూరులో మరింత తీవ్రతరం

తెలంగాణలోనూ బంద్ దిశగా హోటళ్లు

సంక్షోభంలో మూతపడుతున్న హోటల్ ఇండస్ట్రీ



**న్యూఢిల్లీ, మార్చి10(ప్రజా ప్రతిభ):** ఇరాన్-అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధ పరిణామాలను ప్రస్తుతం ప్రపంచం మొత్తం అనుభవిస్తోంది. దీని విస్తృత ప్రభావం ఇప్పటికే చాలా చోట్ల కనిపిస్తోంది. భారత్‌లో పెట్రోలియం, గ్యాస్ పరిస్థితి బాగానే ఉందని ప్రభుత్వం చెబుతోంది, కానీ వాణిజ్య మిగతా 2లో..

## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం



ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం

మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, మార్చి10(ప్రజా ప్రతిభ):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు. మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు ఊరట

అరెస్టు నుంచి మినహాయిస్తూ సుప్రీం ఉత్తర్వులు



**హైదరాబాద్, మార్చి10(ప్రజా ప్రతిభ):** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు లభించింది. ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు ఇస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభాకర్‌రావు మిగతా 2లో..

## దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

ఏకంగా రూ. 8.8 లక్షల కోట్లతో ఆరు భారీ ప్రాజెక్టులు

రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ మధ్య 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు

కేంద్ర కేబినేట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



02

## పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధం

లెబనాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్



ఆస్తులు, ఆయుధ నిల్వపై వైమానిక దాడులు

లెబనాన్‌లో పలువురిని హతమార్చిన ఐడీఎఫ్

బాలిస్టిక్ క్షిపణిని కుల్చేసిన సౌదీ అరేబియా

అమెరికాతో చర్చల ప్రసక్తే లేదన్న ఇరాన్

ఇరాన్ ప్రజల చేతుల్లోనే రాజకీయ భవిష్యత్తు

ఇరాన్ విముక్తి ఆ దేశ ప్రజల చేతుల్లోనే ఉంది

ఇరాన్‌లో నిరంకుశ పాలన రాజ్యమేలుతుంది

ఇరాన్‌పై ఇంకా మా యుద్ధం కొనసాగుతుంది

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యలు

02

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రతి అక్షరం ప్రజా పక్షం · తెలుగు దినపత్రిక

# పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)
పర్యాటక ముఖ చిత్రంలో తెలంగాణ కీలక స్థానంలో ఉండాలనే సీయం రేవంత్ రెడ్డి అకాంక్షలకు అనుగుణంగా పర్యాటక రంగ అభివృద్ధి, బ్రాండింగ్, ప్రమోషన్, ప్రచారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి తెలంగాణను ఆకర్షణీయమైన టూరిజం గమ్యస్థానంగా తీర్చిద్దేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని చెప్పారు. పర్యాటక ప్రచారంపై ఆయా రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి వాటికి ధీటుగా మన పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు పర్యాటకులు సులభంగా చేరుకునేలా సూచిక బోర్డులను (డైరెక్షన్ సైనేజ్) ఏర్పాటు చేయాలని, సాధ్యమైనంత త్వరగా వీటిని పూర్తి చేయాలన్నారు. కేవలం దారి చూపడమే కాకుండా, ఆయా ప్రాంతాల చరిత్ర, ప్రాధాన్యతను బోర్డులపై క్లుప్తంగా వివరించాలని తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు, కళాకారులను ప్రోత్సహించేందుకు పర్యాటక కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. మన కళలు, మన భాష, మన సంస్కృతి మన అస్తిత్వానికి ప్రతీకలు. వాటిని పరిరక్షించుకుంటూ భావితరాలకు అందించేందుకు కృషి చేయాలి. కళాకారులకు తగిన గుర్తింపు, ఆర్థిక చేయూత అందించే దిశగా చర్యలు ఉంటాడాలి. ప్రసిద్ధ ప్రదేశాల్లో హంపి థియేటర్లు నిర్మించాలని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆయా రూట్లలో నడుస్తున్న బస్సుల వివరాలను, ఆదాయంపై మంత్రి ఆరా తీశారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం పర్యాటక ప్యాకేజీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేయడంతో గణనీయంగా ఆదాయం తగ్గిందని మంత్రికి అధికారులు సర్ది చెప్పే ప్రయత్నం చెప్పగా మంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి బస్సులను కొనుగోలు చేశామని, వాటిని నిరుపయోగంగా ఉంచడం వల్ల ఆదాయం కోల్పోవాల్సి వస్తుందని, స్పెషల్ ప్యాకేజీలు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి,



ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా చేపట్టిన సుమారు 84 పనుల పురోగతిపై ప్రాజెక్ట్ ల వారీగా సమీక్ష నిర్వహించారు. పరిపాలనాపరమైన అనుమతులు మంజూరై... ఇంకా టెండర్ల దశలో ఉన్న, పనులు ప్రారంభం కాని వాటిపై ఆరా తీశారు. ప్రభుత్వ అనుమతుల వచ్చిన వెంటనే టెండర్లు పిలచి, త్వరితగతిన పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రధాన కార్యాలయం నుంచి రోజువారీ నివేదిక తెప్పించుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనులను మరింత వేగవంతం చేయాలని అన్నారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా నిరర్థకంగా ఉన్న పర్యాటక స్థలాలను వినియోగంలోకి తెచ్చి ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను అన్వేషించాలని, దీనికి సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఆ స్థలాల్లో పర్యాటకులకు హోటల్స్ నిర్మాణం, ఆతిథ్యం, వెల్నెస్ సెంటర్, అమ్యూస్మెంట్ పార్క్ వంటి ఏర్పాటుకు ఉన్న అవకాశాలు, సాధ్యసాధ్యాలను పరిశీలించాలని సూచించారు.

## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

(మొదటిపేజీ తరువాయి)
హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు ఊరట

(మొదటిపేజీ తరువాయి)
దర్యాప్తునకు సహకరించాల్సిందేనన్న జస్టిస్ నాగరత్న ధర్మాసనం సాక్ష్యాలు, ఆధారాలు ట్యాంపర్ చేస్తే ముందస్తు బెయిల్ రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తెలిపింది. సాక్షులను ప్రభావితం చేస్తే ముందస్తు బెయిల్ రద్దు అవుతుందని ట్రయల్ కోర్టు అనుమతి లేకుండా ఎక్కడికి వెళ్లకూడదని ధర్మాసనం పేర్కొంది. గతంలో సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభాకర్‌రావు గత డిసెంబర్ నెలలో సిట్ ఎదుట లొంగిపోయారు. ఆయన్ని కస్టోడియల్ ఇంటరాగేషన్ చేసేందుకు సిట్‌కు సుప్రీంకోర్టు అనుమతించిన నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి చేరుకున్నారు. హైదరాబాద్ పోలీస్ జాయింట్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, దర్యాప్తు అధికారి వెంకటగిరి విచారించారు. ప్రభాకర్ రావు వినియోగించిన జీ-మెయిల్, ఐ క్లౌడ్ ఖాతాల సమాచారం గురించి పలు ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభాకర్‌రావును గత డిసెంబర్ నెల 19 వరకు పోలీస్ కస్టడీలోనే ఉంచి విచారించారు. సిట్ కార్యాలయంలో అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. సిట్ విచారణలో తన సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్‌ల్లాంటి డివైజ్‌ల పాస్‌వర్డ్‌లు తనకు గుర్తు లేవని ప్రభాకర్‌రావు చెప్పడంతో సుపరిచితమైన పది ఆప్షన్లను ఎంచుకొని పాస్‌వర్డ్‌లను గుర్తించాలని అప్పట్లో సుప్రీంకోర్టు ఆయనకు స్పష్టం చేసింది. ఆ ప్రయత్నంలోనే ప్రభాకర్‌రావు కొన్ని పాస్‌వర్డ్‌లను చెప్పడంతో ఆయా డివైజ్‌లను తెరిచి ఎఫ్?ఎస్?ఎల్?లో డేటాను రిట్రీవ్ చేయడంపై సిట్ దృష్టి సారించింది. వాటిల్లోని డేటాను తొలగించినట్లు ఎఫ్ఎస్ఎల్ విశ్లేషణలో తేలింది. అదే విషయమై నాడు సిట్ ప్రశ్నిస్తే డివైజ్‌ల్లోని తన వ్యక్తిగత సమాచారాన్ని మాత్రమే తొలగించానని ప్రభాకర్‌రావు వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలంలో వాస్తవమెంత అని తెలుసుకునేందుకు జీ-మెయిల్, ఐ క్లౌడ్ ఖాతాలను లోతుగా విశ్లేషించడంపై సిట్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

(మొదటిపేజీ తరువాయి)
ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలని భట్టి విక్రమార్క వెల్లడించారు.

## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

(మొదటిపేజీ తరువాయి)
నిర్వహించనున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో



సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగిస్తున్నారని అన్నారు. ఎన్‌డిఎ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో హుందాగా మెలగడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. ఈ క్రమంలో గతంలో ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఘటనను ప్రస్తావించారు. ప్రధాని మోదీ దగ్గరకు వచ్చిన రాహుల్.. ఆలింగనం చేసుకొని వెళ్లి తన సీట్లో కూర్చున్నారు. అనంతరం తోటి ఎంపీలను చూసుకుంటూ కళ్లు ఎగరవేశారు. అటువంటి నేతను ఎప్పుడూ చూడలేదు' అని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో నెహ్రూ చెప్పిన నాటి స్పీకర్ జీవీ మావలాంకర్‌ను సమర్థిస్తూ మాటలను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దీనిపై దీటుగా స్పందించిన ప్రియాంకా గాంధీ.. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రిజిజు విమర్శలను ఎంపీ ప్రియాంకా గాంధీ తిప్పికొట్టారు. విపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పే విషయాలను అధికార పక్షం జీర్ణించుకోలేక పోతోందన్నారు. గడిచిన 12 ఏళ్లలో ప్రభుత్వానికి దీటుగా నిలిచిన వ్యక్తి రాహుల్ ఒక్కరేనని అన్నారు. నెహ్రూను ఎప్పుడూ విమర్శించే వాళ్లు అకస్మాత్తుగా ఆయన్ను ప్రశంసించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే తనకు నవ్వు వస్తోందన్నారు. నిరంతరం నెహ్రూను ఆడిపోసుకుంటున్న వారు ఆయన గురించి మాట్లాడంతో నవ్వు ఆపుకోలేక పోయానని అన్నారు. అయితే, ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సభలో లేని సమయంలో ఈ చర్చ జరిగింది. ఆ సమయంలో స్పీకర్ స్థానంలో టిడిపికి చెందిన తెన్నేటి కృష్ణప్రసాద్ ఉన్నారు.

## దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

**కేంద్ర కేబినేట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్**

**న్యూఢిల్లీ, మార్చి10(ప్రజా ప్రతిభ):** ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇక జల్ జీవన్ మిషన్ పొడింపు కోసం మరో రూ.8.7 లక్షల కోట్లను కేటాయించింది. మధురై ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

## బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

(మొదటిపేజీ తరువాయి)
ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో వరుస సమావేశాల అనంతరం మీడియాతో సీఈసీ మంగళవారంనాడు మాట్లాడారు. పశ్చిమబెంగాల్‌లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ ప్రక్రియలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ ప్రక్రియ అమలు చేస్తామని తెలిపారు. రాజ్యాంగం ప్రకారమే ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించామని, పూర్తిగా పారదర్శకతంగా జరిగిందని తెలిపారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం జరుపుతుందని



చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో హింస మరియు బెదిరింపులకు తావు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణపై ఇసి రెండు రోజుల పాటు సమీక్ష సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని చట్ట అమలు సంస్థలు భయం లేదా పక్షపాతం లేకుండా వ్యవహరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఓటింగ్ శాతం అధికంగా ఉందని, ఓటర్లు మరియు ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవిస్తారని అన్నారు. శాంతియుతంగా, స్వేచ్ఛాయుతమైన వాతవారణంలో పోలింగ్ జరిగేలా చూడాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాగా, ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు వచ్చిన సీఈసీకి మంగళవారంనాడు కూడా నిరసనల సెగ తప్పలేదు. మంగళవారం ఉదయం దక్షిణెశ్వర్ కాళి ఆలయాన్ని సందర్శించేందుకు ఆయన వచ్చినప్పుడు కొందరు నల్లజెండాలతో నిరసన తెలుపుతూ 'గో బ్యాక్' నినాదాలు చేశారు. ఆదివారం రాత్రి సీఈసీ రాక సందర్భంగా నేతాజి సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం బయట కూడా ఇలాంటి నిరసన ప్రదర్శనలు చేటుచేసుకున్నాయి. ఎస్ఐఆర్ పక్రియ అనంతరం విడుదల చేసిన ఓటర్ల తుదిజాబితా నుంచి పక్షపాత ధోరణితో పెద్దఎత్తున పేర్లు తొలగించారని నిరసన ప్రదర్శకులు ఆరోపిస్తున్నారు.

## దేశీయంగా 10శాతం ఎల్పీజీ ఉత్పత్తి పెంపు

**గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం**

**పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు**

**కృత్రిమ కొరత సృష్టిస్తే అత్యవసర చట్టం ప్రయోగం**

**కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ**

**పెట్రో, గ్యాస్ నిల్వలు, సరఫరాలపై సమీక్ష**

**న్యూఢిల్లీ, మార్చి10(ప్రజా ప్రతిభ):** దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కనీసం 10శాతం గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాల వల్ల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలను అధిగమించి, దేశీయ అవసరాలకు తగినంత స్టాక్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. సామాన్య ప్రజలకు వంట గ్యాస్ ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఎల్పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి.

## త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగింపు

(మొదటిపేజీ తరువాయి)
వెల్లడించింది. వాషింగ్టన్ చొరవతో జరిగిన ఈ చర్చల్లో యుద్ధాన్ని దౌత్యమార్గాల ద్వారా పరిష్కరించుకోటంపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిపింది. ఉక్రెయిన్ యుద్ధం, వెనెజువెలా అంశాలు కూడా ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చినట్లు క్రెమ్లిన్ తెలిపింది. ఈ చర్చలు యుద్ధ వాతావరణాన్ని తగ్గించేందుకు ఉపయోగపడతాయని భావిస్తున్నట్లు రష్యా తెలిపింది. మరోవైపు ఇరాన్‌పై యుద్ధం చాలా వరకు పూర్తైందని, గతంలో అంచనా వేసిన నాలుగైదు వారాల కన్నా ముందే ముగిసిపోతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. ఇరాన్‌కు ఇప్పుడు నేవీ, ఎయిర్‌ఫోర్స్, కమ్యూనికేషన్లు లేవని, వారి క్షిపణులు చెల్లాచెదురుగా పడుతున్నాయని తెలిపారు. ఆసియాకప్‌లో పాల్గొన్న ఇరాన్ మహిళా ఫుట్‌బాల్ జట్టును స్వదేశానికి పంపవద్దని ఆస్ట్రేలియాను కోరారు. వారికి అక్కడే ఆశ్రయం కల్పించాలని సూచించారు. లేకుంటే అమెరికా వారిని చేరదీస్తుందని ట్రంప్ అన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీని ఎంపిక చేయడంపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో ఇరాన్ పెద్ద తప్పు చేసిందన్నారు. మొజ్తబా ఎంతకాలం పదవిలో కొనసాగుతారో తెలియదని, ఐతే ఆయన ఎంపిక సరైన నిర్ణయం కాదని తాను భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. తన మనసులో మొజ్తబా ఖమేనీకి బదులుగా మరొకరు ఉన్నారని వివరించారు. అణు కార్యక్రమాలు, క్షిపణి పరీక్షలు ఆపాలన్న అమెరికా డిమాండ్‌ను అంగీకరించకుంటే మొజ్తబాను లక్ష్యంగా చేసుకోవడానికి వెనుకాడబోమని ట్రంప్ తన సన్నిహితుల్తో అన్నట్లు అమెరికా మీడియా తెలిపింది.

## యుద్ధంతో చమురు, గ్యాస్ కొరత

(మొదటిపేజీ తరువాయి)
సిలిండర్లు అందుబాటులో లేకపోవడం , గృహ సిలిండర్లపై తప్పనిసరి 25 రోజుల వారంటీ కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దీనిని సైడ్ ఎఫెక్ట్ లేదా పుకారు అని పిలిచినా, గ్యాస్ సిలిండర్ గిడ్డంగుల వెలుపల ఇప్పుడు ప్రజల పొడవైన క్యూలు కనిపిస్తున్నాయి. రాజధాని బెంగళూరు వాణిజ్య గ్యాస్ సిలిండర్ల కొరతను ఎదుర్కొంటోంది. నగరంలోని ఆహార పరిశ్రమతో పాటు, రోజూ బయట భోజనం చేసే వారు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. బెంగళూరు హోటల్స్ అసోసియేషన్ నగరం అంతటా హోటళ్ళు రేపటి నుంచి మూసివేస్తున్నట్టు ప్రకటించింది. సిలిండర్లు ప్రస్తుతం స్టాక్‌లో ఉన్నందున కొన్ని హోటళ్ళు ఈరోజు తెరిచి ఉన్నాయి. స్టాక్ అయిపోయిన తర్వాత, గ్యాస్ సరఫరా లేకపోవడం వల్ల హోటళ్ళు మూసివేస్తున్నారు. చాలా ప్రధాన హోటళ్లలో కొన్ని గంటల సరఫరా మాత్రమే మిగిలి ఉంది. రాబోయే మూడు రోజులు గ్యాస్ కొరత కొనసాగితే, ముంబైలోని 50% హోటళ్ళు మూతపడే అవకాశం ఉందని హోటల్ నిర్వాహకులు చెబుతున్నారు. ముంబైలోని డోంగ్రి ప్రాంతంలోని అన్ని హోటళ్ళు మూసివేశారు. ఢిల్లీలోని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలోని గిడ్డంగిలో ఖాళీ వాణిజ్య సిలిండర్లు పడి ఉన్నాయి. గత రెండు రోజులుగా వాణిజ్య సిలిండర్ల సరఫరా లేదు. వాణిజ్య సిలిండర్లు ప్రస్తుతం రావని పై వారికి సమాచారం ఇచ్చామని ఇన్‌ఛార్జ్, మేనేజర్ చెబుతున్నారు.

## పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధం

**లెబనాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్**

**ఆస్తులు, ఆయుధ నిల్వపై వైమానిక దాడులు**

**లెబనాన్‌లో పలువురిని హతమార్చిన ఐడీఎఫ్**

**బాలిస్టిక్ క్షిపణిని కుల్చేసిన సౌదీ అరేబియా**

**అమెరికాతో చర్చల ప్రసక్తే లేదన్న ఇరాన్**

**ఇరాన్ ప్రజల చేతుల్లోనే రాజకీయ భవిష్యత్తు**

**ఇరాన్ విముక్తి ఆ దేశ ప్రజల చేతుల్లోనే ఉంది**

**ఇరాన్‌లో నిరంకుశ పాలన రాజ్యమేలుతుంది**

**ఇరాన్‌పై ఇంకా మా యుద్ధం కొనసాగుతుంది**

**ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యలు**

**లెబనాన్, మార్చి10(ప్రజా ప్రతిభ):** పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ తీవ్రమవుతోంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్‌కు చెందిన ఐడీఎఫ్ విరుచుకుపడింది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లాకు చెందిన అల్ క్వార్డ్ అల్ హసన్ అసోసియేషన్ ఆస్తులు, ఆయుధ నిల్వ సౌకర్యాలపై వైమానిక దాడులు చేపట్టింది. హెజ్‌బొల్లా సైనిక సామర్థ్యాలను మరింత దెబ్బతియడానికి ఈ దాడులను ఐడీఎఫ్ చేసింది. ఈ మేరకు ఐడీఎఫ్ ఎక్స్ పోస్టులో పేర్కొంది. అలాగే లెబనాన్ రాజధాని బీరూట్‌లో కచ్చితమైన దాడులు జరిపినట్లు మరో ఎక్స్ పోస్టులో ఐడీఎఫ్ పేర్కొంది. ఈ దాడుల్లో లెబనాన్ కార్ప్స్‌లోని ఐదుగురు సీనియర్ కమాండర్లను హతమార్చినట్లు తెలిపింది. "లెబనాన్ కార్ప్స్ కమాండర్ దావూద్ అలీ జాదే, లెబనాన్‌లోని ఇరాన్ కుద్‌ఫోర్స్ శాఖలకు నిధులను బదిలీ చేసే మాజిద్ హసిని, లెబనాన్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ సెక్టార్ కమాండర్ అలీ రెజా అజార్, లెబనాన్ కార్ప్స్‌లో ఇంటెలిజెన్స్ ఆపరేటివ్ హసన్ అహ్మద్‌ను హతమార్చాం. " అని పోస్టు చేసింది. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ సైనిక కార్యాలయ కొత్త అధిపతి అబు అల్ ఖాసిం బాబాయాన్‌ను కూడా హతమార్చినట్లు మరో పోస్టులో ఐడీఎఫ్ తెలిపింది. ఆపరేషన్ రోరింగ్ లయన్‌లో భాగంగా ఈ మెరుపు దాడి జరిగిందని పేర్కొంది. మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలోనూ యుద్ధం మరింత తీవ్రమవుతోంది. ఈ క్రమంలో సౌదీ ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరం వైపు ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణిని అడ్డగించి నాశనం చేశామని సౌదీ అరేబియా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి చెప్పారు. దేశ రాజధాని నగరం రియాద్‌లో ప్రయోగించిన రెండు డ్రోన్‌లను తమ దళాలు కూల్చివేసినట్లు పేర్కొన్నారు. వాషింగ్టన్‌తో దౌత్య చర్చలలో తిరిగి పాల్గొనే అవకాశాన్ని తోసిపుచ్చారు. అమెరికాతో చర్చలు జరపడం అనే ప్రశ్న మరోసారి తలెత్తుతుందని తాను అనుకోవట్లేదని తెలిపారు. ఎందుకంటే అమెరికాతో చర్చలు తమకు చేదు అనుభవాన్ని మిగిల్చాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. టెహ్రాన్ శత్రువులను ఎదుర్కోవడానికి నిమగ్నమై ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి స్పష్టం చేశారు. "మేము గతేడాది జూన్‌లో అమెరికాతో చర్చలు జరిపాం. చర్చల మధ్యలో అమెరికా మాపై దాడి చేసింది.

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
బుధవారం
11 మార్చి 2026

# గురుకులంలో బ్యూటీ అండ్ వెల్నెస్ ల్యాబ్ ప్రారంభం

నడిగూడెం,మార్చి 10 (ప్రజా ప్రతిభ):



పీఎం శ్రీ పథకంలో భాగంగా స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం బ్యూటీ అండ్ వెల్నెస్ ల్యాబ్‌ను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సులో లెవెల్--1నుంచి లెవెల్--4 వరకు శిక్షణ ఉంటుందని, అందులో నైపుణ్యాలను పెంపొందించుకుని భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందవచ్చని తెలిపారు. పీఎం శ్రీ పథకంలో భాగంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించే కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు ఈ కోర్సులపై అవగాహన పెంపొందించుకుని నైపుణ్యాలను సాధించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత,ఒకేషనల్ ట్రైనర్ రమాదేవి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఆహ్వాన శుభ పత్రిక ఆవిష్కరణ






చౌటుప్పల్ మార్చి 10(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మార్చి 13 ,14,15,తేదీల్లో



వార్షిక బ్రహ్మోత్సవాల్లో 15వ తేదీ నా శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ ఆహ్వాన శుభ పత్రిక ఆవిష్కరణ చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోదుగాల పావని రమేష్ గౌడ్,వైస్ చైర్మన్ ఓసిగా వినయ్ చేతుల మీదగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు ఎలక రాజు మల్లేశం,ఊదరి శ్యామ్,ఊషంగుల శ్రీనివాస్,కాసుల వెంకటేశం,ఆరుట్ల లింగస్వామి,చివగొని మల్లేశం గౌడ్,గంగిరెడ్డి నాగలక్ష్మి,ఊదరి మారయ్య,గట్టు పవన్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

## కర్నాటి విద్యాసాగర్

### కెవిఎస్ ఫౌండేషన్ ద్వారా 10 వేల రూపాయలు ఆర్థిక సాయం



చండూరు, మార్చు 10( ప్రజా ప్రతిభ):

చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డుకు చెందిన కొంపెల్లి శంకరయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు, ఈ విషయం గంజి వెంకటేష్ ద్వారా తెలుసుకున్న కర్నాటి విద్యాసాగర్

కెవిఎస్ ఫౌండేషన్ సంస్థ నాయకులు గంజి వెంకటేశం ద్వారా మృతుని కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం పదివేల రూపాయలు సహాయం చేశారు, భవిష్యత్తులో కుటుంబానికి అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో చెరుపల్లి కృష్ణ, చెరుపల్లి అనూష్, చెరుపల్లి నరేష్ ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి

చౌటుప్పల్ మార్చ్ 10(ప్రజా ప్రతిభ)



యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిబోయ లింగస్వామి వారి ఆధ్వర్యంలో సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే వారి వర్ధంతి నిర్వహించడం జరిగింది. అలాగే సావిత్రిబాయి పూలే వారి చిత్రపటానికి పూలమాల ను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్టు చైర్మన్ బోయ రామచంద్రంవారు పాల్గొని మాట్లాడుతూ...భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వారు అని ఈ దేశానికి సావిత్రిబాయి పూలే వారు చేసిన సేవలను కొనియాడారు. సావిత్రిబాయి పూలే అనగానే వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో పాటు పడ్డారని అన్నారు ఇలాంటి మహనీయులను ఆదర్శంగా నేటి తీసుకొని నేటి మన యువత ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేశం మహాజన్,మాదిగ జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమ కంఢ్ల శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బర్రె సుధాకర్,చేగురి బాబు,ఎమ్మార్పీఎస్పంతంగి గ్రామ శాఖ అధ్యక్షులుబోయ శ్రావణ్ కుమార్,బోయ అరవిందు,తదితరులు పాల్గొన్నారు...

# మాడ్గుల.యాదగిరి దాతృత్వం అభినందనీయం

## తహశీల్దార్ సరోజ పావని

మాడ్గులపల్లి మార్చి 10(ప్రజా ప్రతిభ )






ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిన మండలంలోని సీత్యతండ గ్రామపంచాయతీ పరిధిలోని పుచ్చకాయలగూడెం గ్రామానికి చెందిన మాడ్గుల. యాదగిరి దాతృత్వం అభినందనీయమని మండల తహశీల్దార్ సరోజ పావని,కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం కళాశాల ప్రత్యేక అధికారి సునీత అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోనికస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్దులకు మాడ్గుల.యాదగిరి ఆర్థిక సహకారంతో అందించిన పరీక్ష కిట్ లను మండల తహశీల్దార్ సరోజ పావని ,కస్తూర్బాగాంధీ బాలిక ల విద్యాలయం కళాశాల ప్రత్యేక అధికారి సునీత లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టమైనప్పటికీ ఇష్టంతో చదివి పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభను చాటాలని కోరారు. విద్యతోనే విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు ఆధారపడి ఉన్నందున విద్యార్థినులు ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలను పొంది కనిపించిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన ఎా ం. శా ల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ శ్యామ్, గ్రామ పాలన అధికారులు శ్రీనివాస్, రవి, కేజీబీవీ ఉపాధ్యాయులు మున్నీసా బేగం శ్రీదేవి లలిత రమణమ్మ శైలజ షాహిన్ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన

## మంత్రి ఉత్తమ్ దంపతుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### సర్పంచ్ దున్నా శ్రీనివాస్

నడిగూడెం, మార్చి 10 (ప్రజా ప్రతిభ ):



రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాన్నిఅ భివృద్ధి చేసేందుకుకృషి చేస్తానని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ,10 లక్షల వ్యయంతో తో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చొరవ కనభరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, ఎంపీఓ విజయలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనీషా,పోలేబోయిన విజయ నాగరాజు, నాగవరపు సరస్వతి రాము,కాసాని సతీష్ శైలజ,గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్,షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని వెంకన్న,గడ్డం మల్లేష్ యాదవ్,పందిరి శ్రీనివాస్ రెడ్డి,షేక్ ఇస్మాయిల్, పల్లపు శ్రీనివాస్,గుండు విజయ రామారావు,కాసాని శివకృష్ణ,దున్న రాజు, శ్రీరాముల శ్రీనివాస్,వేపూరి గవాస్కర్,వీరబాబు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే వర్ధంతి

వలిగొండ మార్చి 10 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)



వలిగొండ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి వర్ధంతి ఘనంగా బీసీ సంఘం సాయిని యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు సాయిని మాట్లాడుతూ భారత దేశ సామాజిక సంస్కరణల చరిత్రలో గొప్ప స్థానం సంపాదించిన మహనీయురాలు సావిత్రి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప సంస్కర్తగా ఆమె పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది ప్రతి సంవత్సరం మార్చి 10న ఆమె వర్ధంతిని దేశవ్యాప్తంగా ఘనంగా స్మరించుకుంటారు 18 31 జనవరి 3 న మహారాష్ట్రలోని నయ గావ్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జన్మించారు ఆ కాలంలో మహిళలకు చదువు అనేది చాలా అరుదైన విషయం కానీ ఆమె భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో ఆమె విద్యను అభ్యసించి సమాజంలో మహిళా విద్యకు బాటలు వేసింది 1848లో పూణేలో బాలికలకోసంభారతదేశంలోనే మొదటి పాఠశాలను ప్రారంభించడం ఆమె గొప్ప సేవగా గుర్తింపు పొందింది సావిత్రిబాయి పూలే కేవలం ఉపాధ్యాయురాలే కాకుండా మహిళల హక్కుల కోసం దళితుల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన మహనీయురాలు సమాజంలో ఉన్న అంద విశ్వాసాలు కుల వివక్ష లింగ అసమానతలను వ్యతిరేకిస్తూ ఆమె ఎన్నో ఉద్యమాలు చేసింది బాల్య వివాహాలు ప్రతి వ్యవస్థ వంటి చెడు ఆచారాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించింది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యమకారుడు శీలం స్వామి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమండ్ల యాదగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామచందర్ రైతు సంఘం నాయకులు యాస రంగారెడ్డి కామ్రేడ్ కొండూరు సత్తయ్య (అలియాస్) చంటి, మస్కు నరసింహ బీఎస్పీ జిల్లా నాయకులు పాలేర్ల నరేష్ బీసీ నాయకులు మెరుగు వెంకటేశం దాసరి లింగస్వామి రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు అండగా ప్రభుత్వం..

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ఉపకరణాల పంపిణీ



భద్రాచలం, మార్చి 10 (ప్రజా ప్రతిభ):

దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాల భాగంగా తెలంగాణ వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ ద్వారా అందించిన సహాయ ఉపకరణాలను భద్రాచలం నియోజకవర్గ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగుల రోజువారీ కార్యకలాపాలను సులభతరం చేయడంలో సహాయ ఉపకరణాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీజీఓబి ఎంఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులను జిల్లా సెలెక్షన్ కమిటీ ఎంపిక చేయగా, వారికి సహాయ ఉపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు రెట్రో ఫిట్టర్ మోటార్ వాహనాలు, బ్యాటరీ ట్రైసైకిళు ,, బ్యాటరీ వీల్‌చైర్లు, ఎకనమిక్ రీహాబిలిటేషన్ సబ్సిడీ, వివాహ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మొత్తం 17 మంది లబ్ధిదారులు ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, సిబ్బంది వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ కార్యాలయంలో పాత ఫైళ్ల పరిశీలన, భద్రపరచడం





భద్రాచలం, మార్చి 10 (ప్రజా ప్రతిభ):

ప్రజా పాలన ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలలో ఉన్న పాత ఫైళ్లు మరియు ప్రస్తుతం వాడకంలో లేని ఫైళ్లను గుర్తించి రికార్డు రూములో భద్రపరిచినట్లు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన ప్రగతి పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ సారథ్యంలో కార్యాలయంలోని వివిధ విభాగాల సిబ్బంది ఫైళ్లను పరిశీలించి రికార్డు రూములో భద్రపరిచారు. అడ్మిన్ వ్యవస్థాపన, మోటార్ వెహికల్, డీజిల్, మరమ్మత్తులు, కోర్టు కేసులు, ఎల్‌టీఆర్ కేసులు, ఆర్టీఐ, ఆర్ఓఎఫ్ఆర్, మిసిలేనియన్స్, అసిస్టెంట్ ఐటీడీఏ, లెక్కల విభాగం, వ్యవసాయం, విద్యుత్ శాఖ, ఉద్యానవన శాఖ, మత్స్యశాఖ, ఈజీఎస్, కొండ రెడ్ల విభాగాలకు సంబంధించిన ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి భద్రపరిచినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, డీటీఆర్ ఓఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, అడ్మిన్ శ్రీనివాస్, సిబ్బంది సాయిచంద్, సూపల్, చలపతి, లక్ష్మయ్య, కళ్యాణ్, కార్తీక్, అనిత, భావన, జానీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్ నారగని రాంప్రసాద్

ఖమ్మం బ్యూరో, మార్చి 10 (ప్రజా ప్రతిభ):



వేసవి కాలంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ నారగని రాంప్రసాద్ (ఎండీ) సూచించారు. వైద్యులు ఎన్నిసార్లు సూచనలు చేస్తున్నప్పటికీ కొంతమంది వాటిని పట్టించుకోకపోవడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా చంటి పిల్లలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు మరియు ఇప్పటికే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఎక్కువగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉదయం 11 గంటల లోపే తమ పనులను ముగించుకోవాలని, మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. వేసవి కాలంలో శరీరానికి చల్లదనాన్ని కలిగించే మజ్జిగ, మంచినీరు, నిమ్మరసం, పండ్ల రసాలు తరచుగా తీసుకోవాలని చెప్పారు. దాహం వేయకముందే నీరు తాగడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నట్లు అనిపించిన వెంటనే సమీప వైద్యులను లేదా ప్రభుత్వ వైద్య అధికారులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని డాక్టర్ రాంప్రసాద్ తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ ఎండాకాలం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న ప్రజా ప్రతిభ పత్రికను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం బ్యూరో, మార్చి 10 (ప్రజా ప్రతిభ):

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మంగళవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్‌ను పరిశీలించిన అధికారులు, రాజకీయ ప్రతినిధుల సమక్షంలో సీల్‌ను తీసి లోపలికి వెళ్లి ఈవిఎంలు, వీవీప్యాట్ యంత్రాలు ఉన్న గదులను పరిశీలించారు. అనంతరం తిరిగి గోడౌన్‌కు సీల్ వేసి తనిఖీ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా తనిఖీ రిజిస్టర్‌లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అలారం వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ పరికరాల పనితీరును కూడా పరిశీలించిన కలెక్టర్, సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ భద్రతపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. ఎన్నికల సామాగ్రి భద్రత అత్యంత కీలకమని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఏఇ లలిత, ఎన్నికల డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి ఎం. కిషోర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్‌సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టి.ఆర్. కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్ చివర ఇంకుడు గుంతల నిర్మాణం

- సర్పంచ్ కోర్సా చంద్రలేఖ.

- ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు.

- సెక్రటరీ చేకూరి రవి.

ములకలపల్లి , మార్చి 10 , (ప్రజా ప్రతిభ):



ములకలపల్లి గ్రామ పంచాయతీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డ్రైన్ చివర ఇంకుడు గుంతల నిర్మాణం కొరకు మార్కింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎమ్ రమేష్, తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి, పిఆర్ఎఇ, ఎంపిఓ, ములకలపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కోర్స చంద్రలేఖ, సెక్రటరీ చేకూరి రవి, ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు, ఎపిఓ, టిఎ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల బాలికలకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ




నడిగూడెం,మార్చి 10 (ప్రజా ప్రతిభ):

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం పదవ తరగతి చదువుతున్న బాలికలకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు, పెన్సిల్స్,స్కేల్స్ తదితర సామాగ్రిని ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి పంపిణీ చేశారు.పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి నూరు శాతం ఫలితాలను సాధించాలన్నారు.మంచి మార్కులు సాధించి జిల్లా, రాష్ట్రస్థాయి లో ర్యాంకులు పొందాలన్నారు.గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక



నడిగూడెం,మార్చి 10 (ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులు పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు.చెత్తను తొలగించారు. తరగతి గదులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

# ఆహ్వాన శుభ పత్రిక ఆవిష్కరణ



చౌటుప్పల్ మార్చ్ 10(ప్రజా ప్రతిభ)




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మార్చి 13,14,15,తేదీల్లో వార్షిక బ్రహ్మోత్సవాలలో 15వ తేదీన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది.ఈరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఆహ్వాన శుభ పత్రిక ఆవిష్కరణ చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోదుగాల పావని రమేష్ గౌడ్,వైస్ చైర్మన్ గోశిక వినయ్ చేతుల మీదగా ఆవిష్కరణ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు,నాగిళ్ల రామచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి,కార్యదర్శి ఉదరి శంకర్,మంచి కంటి భాస్కర్ గుప్తా,బత్తుల శ్రీశైలం,కాసుల వెంకటేశం,కార్యవర్గ సభ్యులు ఎలక రాజు మల్లేశం,ఊదరి శ్యామ్,ఉషాంగుల శ్రీనివాస్,ఆరుట్ల లింగస్వామి,చెవగోనిమహేష్ గౌడ్,గంగిరెడ్డి నాగలక్ష్మి,ఊదరి మారయ్య,గట్టు పవన్ కమిటీ సభ్యులు తదితరు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

# సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి

చౌటుప్పల్ మార్చ్ 10(ప్రజా ప్రతిభ)



యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిబోయ లింగస్వామి వారి ఆధ్వర్యంలో సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే వారి వర్ధంతి నిర్వహించడం జరిగింది.అలాగే సావిత్రిబాయి పూలే వారి చిత్రపటానికి పూలమాల ను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్టు చైర్మన్ బోయ రామచంద్రంవారు పాల్గొని మాట్లాడుతూ...భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వారు అని ఈ దేశానికి సావిత్రిబాయి పూలే వారు చేసిన సేవలను కొనియాడారు.సావిత్రిబాయి పూలే అనగానే వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో పాటు పడ్డారని అన్నారు ఇలాంటి మహనీయులను ఆదర్శంగా నేటి తీసుకొని నేటి మన యువత ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేశం మహాజన్,మాదిగ జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమ కండ్ల శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బర్రె సుధాకర్,చేగురి బాబు,ఎమ్మార్పీఎస్పంతంగి గ్రామ శాఖ అధ్యక్షులుబోయ శ్రావణ్ కుమార్,బోయ అరవిందు,తదితరులు పాల్గొన్నారు...

# మార్చి 12న ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**శిక్షణ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి**

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పట్ల అవగాహన**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై సీఎస్ నిర్వహించిన వీసీలో పాల్గోన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం, బ్యూరో మార్చి -10:ప్రజా ప్రతిభ




మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు వంటి ప్రజా ప్రతినిధులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, మార్చి12న సర్పంచ్, కౌన్సిలర్ లకు ఏర్పాటు చేయనున్న శిక్షణ కార్యక్రమంపై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అంశంపై ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లియరెన్స్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. క్షేత్ర స్థాయి సందర్శనలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ల భాగస్వామ్యం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో ఉండటం గమనించినట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ప్రజా ప్రతినిధికి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం వివిఐపి, వి.ఐ.పి. లకు ఆహ్వానం అందేలా జాగ్రత్తలు పాటించినట్లు అన్నారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు అవసరమైన ఆహారం, ఇతర ఏర్పాట్లు కూడా కల్పించామని, ఆడియో, వీడియో వ్యవస్థ సరిగ్గా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు.శిక్షణ కార్యక్రమంలో ఉదయం సెషన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ, 10 థీమ్స్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టే పనులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంపై అవగాహన కల్పిస్తామని, లంచ్ అనంతరం పిఆర్ చట్టం, మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం సంబంధించి మినెట్ టు మినెట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పిఆర్ చట్టంపై ఇది వరకే శిక్షణ అందించినందున, దానికి కొంత సమయం కేటాయించి, మున్సిపల్ యాక్ట్ ముఖ్యమైన అంశాలు క్లియర్ గా తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. శిక్షణ కార్యక్రమం అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా ఇంటారాక్టివ్ సెషన్ పెట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, విద్య, వైద్య శాఖలో చేపడుతున్న చర్యలు వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, వాటి అమలులో ఎదురయ్యే ఇబ్బందులు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి కూడా స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సిపీఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డిఓ కె. శ్రీరాం, డిపిఓ రాంబాబు, మునిసిపల్ కమీషనర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలోకౌన్సిలర్లకు సన్మానం





చౌటుప్పల్ మార్చ్ 10(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి సేవా ఫౌండేషన్తనే ఆధ్వర్యంలో నలుగురు కౌన్సిలర్ల4వార్డు కౌన్సిలర్ ఊదరి యాదయ్య,5వార్డు కౌన్సిలర్ కొయ్యడ శేఖర్6వార్డు కౌన్సిలర్ ఆలే శ్రీలత చిరంజీవి,మరియు గడ్డం ఇంద్ర రాజారత్నం వార్లని ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవి చారి వారు,ఉపాధ్యాయులు రాజుల ఆంజనేయులు మరియు ప్రధాన కార్యదర్శి సిలివేరు యాదేశ్ వారు అలాగే నాలుగు వార్డుల ప్రజలు కలసి ఘనంగా సన్మానించడం జరిగింది.

## తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



నడిగూడెం, మార్చి 10 (ప్రజా ప్రతిభ):

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలను అధికారులు, సిబ్బంది కలిసి శుభ్రం చేసి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో తాసిల్దార్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని,ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కార్యాలయ వాతావరణం శుభ్రంగా ఉండడం ఎంతో అవసరమని తాసిల్దార్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు గోపాలకృష్ణ,మన్సూర్ అలీ,వివిధ శాఖల అధికారులు,కార్యాలయ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొప్పోల్‌లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



గుర్రంపోడు మార్చి 10 ( ప్రజా ప్రతిభ )

గుర్రంపోడ్ మండల పరిధిలోని కొప్పోల్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశుగణన సహాయకురాలు మాచర్ల శ్రావ్య మాట్లాడుతూ.. ఈ సీజన్‌లో పశు వులకు గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉన్నందున రైతులు ముందుజాగ్రత్తగా టీకాలు వేయించుకోవాలని సూచించారు.వ్యాధి సోకితే పశువులకు నోటిలో పుండ్లు పడటం, డెక్కలు వాచి కుంటడం వంటి లక్షణాలు కనిపిస్తాయని, దీనివల్ల పశువులు మేత సరిగ్గా మేయలేక నీరసించిపోతాయని వివరించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకాలను పశువుల యజమానులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొప్పోల్ సర్పంచ్ మారేపాక శంకర్, వార్డ్ మెంబర్ ఏడ్ల శైలజ నరేష్, గ్రామ ప్రజలు మరియు పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పనులు పరిశీలన

**- సర్పంచ్ కోర్స చంద్రలేఖ.**

**- సెక్రటరీ చేకూరి రవి.**




ములకలపల్లి , మార్చి 10 , (ప్రజా ప్రతిభ):

ములకలపల్లి పంచాయతీలో జరుగుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పంచాయతీ సర్పంచ్ కొర్సా చంద్రలేఖ పనుల తీరును పరిశీలించారు. ముందుగా పంచాయతీ ఆఫీస్ నుండి స్థానిక డిఆర్ఓ ఆఫీస్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తూ పరిశుభ్రతకై ప్రజలందరూ స్వచ్ఛంగా తమ ఇంటి ముందు చెత్త తొలగించుకోవాలని కోరారు. డ్రైనేజీలను దగ్గర ఉండి శుభ్రం చేయించడం జరిగింది. అనంతరం ఉపాధి హామీ కూలీలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోర్సా చంద్రలేఖ, సెక్రటరీ చేకూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం బార్ ఎన్నికల బరిలో కొడాలి శ్రీనివాసన్ ప్యానల్

**- మొబైల్ కోర్టు పునరుద్ధరణ లక్ష్యంగా కొడాలి శ్రీనివాసన్ ప్యానల్**

**- న్యాయవాదుల సమస్యల పరిష్కారమే లక్ష్యం: కొడాలి శ్రీనివాసన్**

భద్రాచలం, మార్చి 10 (ప్రజా ప్రతిభ):




2026--2027 సంవత్సరానికి జరగనున్న భద్రాచలం బార్ అసోసియేషన్ ఎన్నికల నేపథ్యంలో కొడాలి శ్రీనివాసన్ ప్యానల్ తమ అభ్యర్థులను ప్రకటించింది.ఈ ప్యానల్ నుంచి అధ్యక్ష పదవికి కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్ష పదవికి సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శిగా పూసాల శ్రీనివాస చారి, సంయుక్త కార్యదర్శిగా టాటా లలిత, కోశాధికారిగా దానానా రాము, గేమ్స్ కార్యదర్శిగా బండి రాంప్రసాద్, లైబ్రరీ కార్యదర్శిగా పి. కవిత పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ, తమ ప్యానల్ విజయం సాధించిన అనంతరం భద్రాచలంలో మొబైల్ కోర్టును మళ్లీ పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా భద్రాచలంలో సెషన్స్ కోర్టు స్థాపన కోసం ప్రయత్నాలు చేస్తామని, అలాగే ఎటపాకలో మొబైల్ క్యాంప్ కోర్టును తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.బార్ సభ్యుల సహకారంతో న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరి

## మండల పశు వైద్యాధికారి ఎర్రగుంట్ల అన్వేష్

బోనకల్ , మార్చి 10 (ప్రజా ప్రతిభ):




పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి ఎర్రగుంట్ల అన్వేష్ అన్నారు. మండల పశు వైద్యశాల ఆధ్వర్యంలో బోనకల్ గ్రామంలో మంగళవారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మండల పశు వైద్యాధికారి ఎర్రగుంట్ల అన్వేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ.. బోనకల్ గ్రామంలో మొత్తం 96 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. ఏప్రిల్ 10వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రైతుల తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ టీకాలు వేయటం వలన పశువులు బలంగా ఉండటంతో పాటు పాడి పశువులు అయితే మరింత సురక్షితంగా ఉంటాయన్నారు. ఎటువంటి వ్యాధులు రాకుండా ఈ టీక నిరోధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరీదు శేషు, అంతోటి శ్రీను, షేక్ మీరా సాహెబ్, జర్పుల లావణ్య, తాళ్లూరి జ్యోతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, పశుసంవర్ధకశాఖ సిబ్బంది లైవ్ స్టాక్ అసిస్టెంట్ గరిడేపల్లి నాగేంద్ర కుమార్, రవికృష్ణ, వెంకటనారాయణ, శ్రీకాంత్, పశుమిత్ర త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలి

## జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణ

బోనకల్, మార్చి 10 (ప్రజా ప్రతిభ):

ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పుల సంఖ్య పెంచాలని, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ వెంటనే పూర్తి చేయాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణ కోరారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఆశ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణ, ఎన్ హెచ్ ఎం -- డి పి ఓ దుర్గ, హెచ్ ఇ ఓ సత్యనారాయణ హాజరయ్యారు. సందర్భంగా డాక్టర్ అరుణ మాట్లాడుతూ.. ఆన్లైన్ చేయుటలో సిబ్బంది కి ఉన్న సందేహాల పై అవగాహన కల్పించారు. డ్రగ్ స్టాక్ పోసిషన్ ఎప్పటికపుడు చూసుకుంటూ, అవసరమైనపుడు ఇండెంట్ పెట్టుకొని అందరికీ సకాలం లో మందులు అందేలా చూసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఈనెల 13వ తేదీన స్పెషల్ లిస్టు క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు.



మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.అనంతరం మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా బోనకల్ గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతిని శాలువాతో సన్మానించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ కేడర్ లలో పనిచేస్తున్న సిబ్బంది, ఉత్తమ సేవలు అందించిన సిబ్బందిని శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వేముల స్రవంతి, హెల్త్ సూపర్వైజర్లు టీ స్వర్ణమార్తమ్మ, శోభ, నర్సింగ్ ఆఫీసర్లు ఉదయశ్రీ అనూష, రమాదేవి, ఫార్మసి ఆఫీసర్ మిరియాల రాధాలత, ఎన్సిడి డిడిఎం నరేంద్ర చారి ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇర్సులాపురం గిరిజన ఆశ్రమ

# పాఠశాల తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి

**-శ్రీనివాసరావు**





బయ్యారం,ప్రజా ప్రతిభ,మార్చి 10.

బయ్యారం మండలం ఇర్సులాపురం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల బయ్యారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు తనిఖీ చేశారు.మధ్యాహ్న సమయంలో పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అనంతరం 10వ తరగతి విద్యార్థులతో సమావేశమై 60 డేస్ యాక్షన్ ప్లాన్ గురించి మాట్లాడారు.మార్చి 14వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాసి పాఠశాలకు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు.అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల సూచనలను పాటించాలని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, హాస్టల్ సౌకర్యాలు,పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా,వసతి సౌకర్యాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.బి.శోభన్ బాబు,సర్పంచ్ సరోజినీ,సెక్రటరీ ప్రియా,వార్డెన్ లాలయ్య,రవి,కృష్ణవేణి, కాంతారావు,పిడి వాలు,తులసీదాస్, వెంకటేశ్వర్లు,రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ తొలి జనరల్ బాడీ మీటింగ్‌లో పాల్గొన్న

## శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్



మహబబూబాద్ మార్చి 10 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం తొలిసారిగా మున్సిపల్ చైర్మన్ అయినటువంటి గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మహబూబాబాద్ చెందినటువంటి 36 వార్డుల కౌన్సిలర్లకు దిశ నిర్దేశిస్తూ వార్డు అభివృద్ధి పనుల గురించి , అదేవిధంగా వార్డులో ఉన్నటువంటి సమస్యల గురించి అడిగే తెలుసుకున్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ,ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి 36 వార్డులలో సంపూర్ణ అభివృద్ధి జరిగే విధంగా అడుగులు వేస్తామని అదే విధంగా వార్డుల్లో ఉన్నటువంటి ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటిని అన్నిటిని త్వరలో పూర్తి చేస్తామని అదే విధంగా పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి డ్రైనేజీ, సమస్య కావచ్చు మురికి కాలవల, సమస్య కావచ్చు తాగునీటి సమస్య కావచ్చు, అండర్ డ్రైనేజీ, సమస్యలు కావచ్చు కరెంటు స్తంభాల సమస్య కావచ్చు , పూర్తిస్థాయిలో సమీక్షించి వాటిని పూర్తి చేస్తామన్నారు అదే విధంగా ఏదైతే ఆ నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిలర్లు అయితే ఉన్నారో నిత్యం వార్డుల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యలను తెలుసుకుంటూ మరి వార్డుల్లో ఉన్నటువంటి సమస్యలను మరియు దృష్టికి తీసుకురావడంలో వారు ముందుండాలని అదేవిధంగా నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరి ప్రజా శ్రేయస్సు కై పనిచేయాలని వారికి సూచించారు.అదేవిధంగా మరి వార్డులలో కుక్కలు, కోతులు, పందుల, బిరద ఎక్కువగా ఉందని కౌన్సిలర్లు నా దృష్టికి తీసుకువచ్చినట్టు ఈ యొక్క సమస్యను మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరత గతిలో వాటిని పట్టణ కేంద్రాల నుండి దూరంగా అడవి ప్రాంతానికి తరలించే విధంగా చర్యలు చేపడతానన్నారు.మానుకోట పట్టణ కేంద్రం అభివృద్ధి చెందాలంటే పరిశుభ్రత ,ఆరోగ్యం, యువత, క్రీడలు విద్య ,పిల్లల భద్రత,మహిళలు ,పర్యావరణం వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టితో ప్రగతి వైపు అడుగులు వేస్తుందని అన్నారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాలనీలు, వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి పౌరుడు కూడా పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ 36 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు , పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాల సరఫరా




మహబూబాబాద్ మార్చి 10 (ప్రజా ప్రతిభ).





మహబూబాబాద్ పట్టణం లోని రైతు వేదిక కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ 9 లక్షల రూపాయల సబ్సిడీ విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలు బ్యాటరీ స్ప్రేయర్లు 19, పవర్ స్ప్రేయర్లు 74 , రోటోవేటర్ సబ్సిడీపై రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో, రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని వినియోగించుకొని సరియైన యంత్ర పరికరాలను సకాలంలో ఉపయోగించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు.అదేవిధంగా రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి భూసారాన్ని కాపాడాలని, నానో యూరియా, నేను డిఏపి మరియు సేంద్రియ ఎరువులను వాడి భూమి కాలుష్యాన్నివారించాలని తెలిపారు.ఆయిల్ పాము , ఉద్యాన పంటల సాగు లాభదాయకమని ,ఆయిల్ పాము వంటి పంట మార్పిడితో అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి జినుగు మరియన్న, మహబూబాబాద్ ఏడిఏ అజ్మీరా శ్రీనివాసరావు, వ్యవసాయ, ఉద్యాన, కె వి కే మల్యాల శాస్త్రవేత్తలు.వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి భారత భాగ్య విధాతలు

## జిల్లా న్యాయ సేవధికార సంస్థ .

మహబూబాబాద్ మార్చి 10( ప్రజా ప్రతిభ).

నేటి విద్యార్థులే రేపటి భారత భాగ్యవిధాతలని, వారు చిన్నతనం నుంచే దేశ న్యాయ వ్యవస్థపై కనీస అవగాహన కలిగి ఉండటం వల్ల ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్ద బడతారని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ పేర్కొన్నారు.మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కేసముద్రం మండలం కల్వల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో పాల్గొన్న డిఫెన్సె కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు న్యాయం చేకూర్చడంలో న్యాయస్థానాలు పోషించే పాత్రను వివరించారు. ముఖ్యంగా నిరుపేదలకు, అణగారిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించే “లీగల్ ఎయిడ్” వ్యవస్థ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడంతో పాటు బాధ్యతలను కూడా విస్మరించకూడదని ఆయన సూచించారు.ప్రతి విద్యార్థి దేశ చట్టాలను, నియమ నిబంధనలను గౌరవించే అలవాటు చేసుకోవాలని,సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే తత్వాన్ని, బాధితులకు అండగా నిలిచే గుణాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ తప్పితే అది భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థి దశలో సామాజిక మాధ్యమాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించినటువంటి లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు

# పరీక్ష సామాగ్రి పంపిణీ..

**కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాప సుధాకర్ బాబు...**




తల్లాడ, మార్చి 10 (ప్రజా ప్రతిభ )::

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యార్థులకు కావలసిన రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాప సుధాకర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ సమయాన్ని దృష్టిలో పెట్టుకొని, క్రమశిక్షణతో, చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు, తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకురావాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ద

## తెలంగాణ సోషల్ వెల్ఫేర్

# రెసిడెన్షియల్ స్కూల్లో ఆకస్మిక తనిఖీ

**- బాలికల గురుకుల పాఠశాల**

**- జూనియర్ కళాశాల**



ములకలపల్లి , మార్చి 10 , (ప్రజా ప్రతిభ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం రోజున మండల ప్రత్యేక అధికారి రమేష్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ , (జూనియర్ కాలేజీ) హాస్టల్ తనిఖీలో భాగంగా భోజనం పెట్టే బియ్యాన్ని , కోడిగుడ్లను పరిశీలన చేయడం జరిగింది. హాస్టల్ లో పిల్లలు చక్కగా చదువు చదువుకోవాలి, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి, భోజనం కూడా పిల్లలకు చక్కగా వండి పెడుతున్నారు అని తెలిపారు. మధ్యాహ్న సమయంలో విద్యార్థులతో పాటు విందు లో హాజరైనారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో రామారావు, ఎంపీఓ రమేష్, సెక్రెటరీ చేకూరి రవి, కళాశాల ప్రిన్సిపాల్ జి. సునీత తదితరులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాట్మెంటన్ కోచ్

# లింగయ్యకు ఆర్థిక సహాయం

**ఆర్థిక సహాయం అందజేసిన పైడిపల్లి కిషోర్, పిల్లలమర్రి నాగేశ్వరరావు**



బోనకల్, మార్చి 10(ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది జాతీయ స్థాయికి పంపిన మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బాల్ బ్యాట్మెంటన్ కోచ్ అమరేషి లింగయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మానవత్వం చాటి కోచ్ లింగయ్య కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు ముష్టికుంట్ల గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు కూడా లింగయ్యకు ?5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సీతయ్య, మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయినపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరలో నూతన బందెలదొడ్డి ఏర్పాటు

**- సర్పంచ్ కోర్సా చంద్రలేఖ**



**ములకలపల్లి , మార్చి 10 , (ప్రజా ప్రతిభ):**

ములకలపల్లి గ్రామ పంచాయతీకి గతంలో ఉన్న బందెలదొడ్డి ని పంచాయతీ ట్రాక్టర్ మరియు ట్రాలీ పెట్టుకోడం కోసం తొలగించడం జరిగింది. సర్పంచ్ ఆధ్వర్యంలో త్వరలో నూతన బందెలదొడ్డి నిర్మాణం కొరకు వైయస్సార్ నగర్ నర్సరీ ప్రక్కన ఉన్న స్థలాన్ని పరిశీలిస్తున్న స్థానిక సర్పంచ్ కోర్సా చంద్రలేఖ, ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, పంచాయతీ కార్యదర్శి.

## డ్రైనేజీలోని వ్యర్థాలు తొలగింపు

**- సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి**




**ములకలపల్లి , మార్చి 10 , (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని మూకమామిడి గ్రామపంచాయతీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం రహదారుల శుభ్రపరుస్తూ డ్రెయిన్ ల డీసిల్టింగ్, బ్లీచింగ్ పనులను పరిశీలించిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి. సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని రహదారులు శుభ్రపరచాలని, డ్రైనేజీలలో ఉన్న డీసిల్టింగ్ బయటికి తీయాలని డ్రైనేజీలకు,మురికి నీటి కాలువలకు బ్లీచింగ్ లేదా లైమ్ చల్లాలని తద్వారా నీటి నాణ్యత మెరుగుపడుతుంది. మరియు నీటి పారుదల సజావుగా సాగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కేసుపాక శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కురుసం సీత, వార్డు మెంబర్ కొడిమే ముత్తయ్య, అంగన్వాడి టీచర్ సున్నం మహలక్ష్మి, వివో తోట అరుణ కుమారి, ఆశావర్కర్ కోడిమే వనిత, సున్నం లక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డోక్రా గ్రూపు మహిళలకు ఆరోగ్య పరీక్షలు



**బూర్గంపహాడ్, మార్చి 10, ప్రజా ప్రతిభ;**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న డ్వాక్రా గ్రూపు మహిళలకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మిషన్ హెల్త్ 100 రోజుల లో భాగంగా మొరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఎంపీడీవో జమలారెడ్డి ,ఏపిఎం హేమంత్ ని ల చేతులు మీదుగా ప్రారంభించారు. మండల వ్యాప్తంగా ఉన్న డోక్రా గ్రూపు సభ్యులకు ఆరోగ్య పరీక్షలు స్క్రీనింగ్ టెస్ట్ లు విడుదలవారీగా చేయనున్నట్లు వైద్యులు డాక్టర్ స్పందన తెలిపారు. మహిళలకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే మహిళా అభివృద్ధి లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు ఇప్పటికే ప్రవేశపెట్టారని అందులో భాగంగా మిషన్ హెల్త్ 100 రోజుల లో మహిళలు ఆరోగ్యంతో ఆనందంగా ఉండాలని ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ రవి ఏఎన్ఎంలు సిహెచ్ఓ వైద్యశాల సిబ్బంది డ్వాక్రా గ్రూపు మహిళలు సిసిలు పాల్గొన్నారు.

## వైరా మున్సిపల్ వైస్ ఛైర్మన్ కట్ల సంతోష్‌ను సన్మానించిన...

**బీమ్ వారియర్స్**



**వైరా మార్చి 10 ( ప్రజా ప్రతిభ )**

భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతొష్ ను ఘనంగా సన్మానించారు.నిస్వార్థపరుడుగా, ప్రజలపక్షం , అభ్యుదయ భావాలతొ అందుబాటులో ఉండే కట్ల సంతొష్ వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అవ్వడం గర్వకారణం.....బీమ్ వారియర్స్ నాయకులకు,చేసే కార్యక్రమలకు ఎప్పుడు సపోర్ట్ గా ఉండే కట్ల సంతొష్ నిఘనంగా సన్మానించుకోవడం జరిగింది...అదే భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో త్వరలో కార్యక్రమాలకు సపోర్ట్ గా ఉండమని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో భీమ్ వారియర్స్ నాయకులు ఉదయ్ వారియర్, పృథ్వీ రాజ్, వై.వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోబ్బిళ్ళపాటి బాబురావు పాల్గొన్నారు....

# నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం తప్పనిసరిగా అందించాలి

-పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,
-విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, విద్యా నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోను...
-జిల్లా కలెక్టర్ అంకిత్
-బూర్గంపహాడ్ తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్.



**బూర్గంపహాడ్, మార్చి 10, ప్రజా ప్రతిభ;**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.తనిఖీల సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలు, తరగతి గదులు, వంటశాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అనే విషయాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంటశాలలో భోజనం తయారీ విధానం, ఆహార పదార్థాల నిల్వ విధానం, పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న ఐస్‌క్రీమ్ డిస్క్ బండిని గమనించిన కలెక్టర్ అక్కడికి వెళ్లి విక్రయిస్తున్న ఐస్‌క్రీమ్‌లపై ఉన్న గడువు తేదీలను, నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యతలేని లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయించరాదని స్పష్టం చేశారు. పాఠశాలలు, వసతి గృహాల్లో బయట నుంచి వచ్చే ఆహార పదార్థాలను అనుమతించకూడదని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులను చూడటానికి వచ్చిన తల్లిదండ్రులకు కూడా భోజనం అందించాలని ఆదేశించారు.అనంతరం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) పాఠశాలను కూడా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా తరగతి గదులు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్, వంట ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారం కొన్ని ఆహార పదార్థాలు అందుబాటులో లేనివి గమనించిన కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం తప్పనిసరిగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తరగతి గదిలో విద్యార్థుల పాఠన సామర్థ్యాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల ఇంగ్లీష్ పఠన సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాలలో ఉన్న 30 మరుగుదొడ్లను రోజుకు మూడు సార్లు శుభ్రపరచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడంతోపాటు ఉదయం రాగి జావ, పల్లి పట్టి ఇవ్వాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహించాలని, ఆ సమయంలో వారికి తగిన స్నాక్స్ అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, విద్యా నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ జమలా రెడ్డి, అదేవిధంగా గ్రామ ఉపసర్పంచ్ గుండె వెంకన్న, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

**క్వింటాల్‌కు ?2400 మద్దతు ధర ఇవ్వాలి...**

**సిపిఎం వైరా డివిజన్ కమిటీ డిమాండ్**

**వైరా మార్చి 10( ప్రజా ప్రతిభ )**



చేతికి వచ్చిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం వైరా డివిజన్ కమిటీ కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు.వైరా నియోజకవర్గం పరిధిలో రైతులు పెద్ద ఎత్తున మొక్కజొన్న పంట సాగు చేసినప్పటికీ, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో ఆలస్యం చేయడంతో రైతులు తమ పంటను ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ప్రైవేట్ వ్యాపారులు క్వింటాల్‌కు కేవలం ?1400--?1500 మాత్రమే ఇవ్వడం వల్ల రైతులు తీవ్ర నష్టపోతున్నారని తెలిపారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, క్వింటాల్‌కు కనీసం ?2400 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రైతులు ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేసి, తేమ శాతం పేరుతో కోతలు పెట్టకుండా పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని కోరారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# అంత్య పుష్కరాల ఏర్పాట్లను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, మార్చి 10 (ప్రజా ప్రతిభ):**






కాళేశ్వరంలో నిర్వహించనున్న అంత్య పుష్కరాల ఏర్పాట్ల పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయం లో అంత్య పుష్కరాల ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్, మిషన్ భగీరథ, వైద్య, ప్రణాళిక శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంత్య పుష్కరాలకు చేపట్టిన అన్ని పనులను ఏప్రిల్ 30 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు.ఘాట్ల వద్ద పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, విద్యుత్, తాత్కాలిక మరుగుదొడ్లు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులు సురక్షితంగా స్నానం చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోలీస్ శాఖ ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వైద్య శాఖ అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్ సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పనుల పురోగతిని తరచూ పరిశీలిస్తూ సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ, ఇరిగేషన్, పీఆర్, ఆర్ అండ్ బి, విద్యుత్, మిషన్ భగీరథ, వైద్య, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఎస్ఐ అమూల్య స్వామి వారికి ప్రత్యేక పూజలు

**జయశంకర్ జిల్లా బ్యూరో మార్చి 10 ప్రజా ప్రతిభ న్యూస్:**





గణపురం మండలంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో టేకుమట్ల ఎస్ఐ గా నియమితులైన గైకవాడ అమూల్య మంగళవారం గణపేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపురం రెండవ ఎస్ఐ గా పనిచేసిన అమూల్య మంగళవారం జరిగిన బదిలీల్లో భాగంగా టేకుమట్ల ఎస్ఐ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

## వెంకటాపురంలో మెగా వైద్య శిబిరం

వెంకటాపురం నూగూరు మార్చి 10 ప్రజా ప్రతిభ...

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వరంగల్, ములుగు ప్రాంతాల నుండి వివిధ విభాగాల స్పెషలిస్ట్ డాక్టర్లు శిబిరంలో పాల్గొని వైద్య సేవలందించారు. ఎదిరప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెంకటాపురం మండలం లోని గ్రామాలలో ప్రజలకు మెగా ఉచిత వైద్య శిబిరం లో పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.వెంకటాపురం వైద్యశాల లో స్పెషలిస్ట్. వైద్య నిపుణులు,ప్రసూతి మరియు స్త్రీల రోగాల వైద్యుడు,చిన్నపిల్లల వైద్యుడు,ఎముకలు మరియు కీళ్ల వైద్యులు,కంటి వైద్యుడు. డెంటల్ వైద్యుడు,జనరల్ మెడిసిన్ వైద్యులు, మరియు రక్త పోటు, మధుమేహం వంటి దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి, పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వివిధ విభా గాలకు చెందిన వైద్య నిపుణులతో, ప్రత్యేక వైద్య శిబిరంలొ చుట్టుపక్కల గ్రామానికి చెందిన అనేకమంది శిబిరంలో పాల్గొన్నారు . ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గైనిక్ వ్యాధితో బాధపడే మహిళలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 335 మందికి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 41 మందికి పరీక్షలు చేసి రిఫర్ చేశారు.. ఈ కార్యక్రమానికివెంకటాపురం గ్రామపంచాయతీసర్పంచ్ టీ. సరస్వతి, ఉప సర్పంచ్ సరిపుద్దీన్, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్, వెంకటాపురం వైద్యశాల వైద్యాధికారి, వైద్యాధికారి భాస్కర్, పి హెచ్ ఎన్ ఏకమ్మ,హెచ్ వి. రామలక్ష్మి, హెచ్ ఇ ఓ. కుప్పిలి కోటిరెడ్డి. హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎం,మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

సాంస్కృతిక కార్యక్రమాలు. వెంకటాపురం నూగూరు మార్చి 10 ప్రజా ప్రతిభ..

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జడ్పీఎస్ఎస్ వెంకటాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వి వి సత్యనారాయణ, ఉపాధ్యాయుల బృందం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. వెంకటాపురం ఉన్నత పాఠశాల యందు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలో పలువురు పాల్గొని విద్యార్థులకు సూచనలు ఇస్తూ, పరీక్షలు బాగా రాసి, ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ సమావేశానికి ఏఎంసి చైర్మన్ స్వరూప రాణి, మరియు వెంకటాపురం గ్రామపంచాయతీ సర్పంచి సరస్వతి ఉప సర్పంచ్ సర్ఫుద్దిన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గత విద్య సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన గుడిమెట్ల లిఖితకి, శ్రీదేవి అనే గృహిణి స్పాన్సర్ చేసిన 5,000 వేల రూపాయలు నగదు బహుమతిని బాలిక తండ్రిగారైన రమేష్ కు అందజేశారు. .ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఈ సంవత్సరం, గత సంవత్సరం లో 10వ తరగతి లో మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించాలని కోరారు. తల్లిదండ్రులకి, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాటలకు డాన్సులు, నృత్యాలు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.



## దోవా"వీర"శేఖర రావును
## సన్మానించిన "బైండ్ల కుమార్"

పటాన్చెరు, మార్చ్ 10 (ప్రజా ప్రతిభ):

భారత సైన్యంలో విశిష్ట సేవలు అందించిన సుబేదార్ మేజర్ హానరరీ లెఫ్టినెంట్ దోవా వీరశేఖర రావు తాను 31 సంవత్సరాలు భారత సైన్యంలో విశిష్ట సేవలందించిన ఆయన జీవితం నేటి యువతరానికి ఆదర్శప్రాయమని టెలికం బోర్డు నెంబర్, బిజెపి జిల్లా నాయకుడు బైండ్ల కుమార్ ఉన్నారు. మంగళవారం దోవా వీర శేఖర రావు తన పదవి విరమణ అనంతరం మొదటిసారిగా పటాన్చెరు వచ్చిన సందర్భంగా పటాన్చెరు అంబేద్కర్ నగర్ కాలనీలోగల బైండ్ల కుమార్ ఇంటికి వచ్చిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా టెలికం బోర్డు మెంబర్, బిజెపి జిల్లా నాయకుడు బైండ్ల కుమార్ మాట్లాడుతూ భారత సైన్యంలో విధులు నిర్వహించే సైనికులు అహర్నిశలు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి భారతావని పై కన్నేసే వారిని అంతమొందించే క్రమంలో తమ ప్రాణాలు సైతం పోతాయన్న విషయం తెలిసినా నిర్భయంగా భారతావని సేవ కోసం కృషి చేసే దోవ వీరశేఖర్ రావు లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. భారత దేశ ప్రజలు నిర్భయంగా గుండెలపై చేతులు వేసుకొని ఉన్నారంటే ఆ ఘనత భారత సైనికులకే దక్కుతుందని ఆయన అన్నారు. దోవ వీర శేఖర రావు పదవి విరమణ తర్వాతి జీవితం ఎలాంటి ఆటంకాలు లేకుండా సంతోషంగా సాగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. సుబేదార్ మేజర్ హననరీ లెఫ్టినెంట్ దోవ వీరశేఖర్ రావు మాట్లాడుతూ యువత వ్యసనాల జోలికి పోకుండా, శారీరక ధృఢత్వం పెంచుకొని భారత సైన్యంలో చేరడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారత సైన్యంలో తన 31 సంవత్సరాలు సుదీర్ఘంగా సాగిన విధుల నిర్వహణ పట్ల సంతృప్తిగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.



## ఉద్యోగులు ఆరోగ్యంగా
## ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, మార్చి 10 (ప్రజా ప్రతిభ):

ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఐడీఓసీ కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి మరియు వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలరని తెలిపారు. అందుకే ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ఈ మెగా ఆరోగ్య శిబిరం ద్వారా వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు అందిస్తున్నామని తెలిపారు.ఈ శిబిరంలో మెడికవర్ మరియు ప్రభుత్వ వైద్య బృందం రక్తపోటు, షుగర్, గుండె, కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి ఉద్యోగులకు ఆరోగ్య సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టీజీఓ కార్యదర్శి సునీల్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యులు డా. మధుసూదన్, ఫణి కుమార్, డా. వెంకన్న, సంతోష్, శ్రీనివాసరావు, స్వాతి, టీజీఓ ప్రతినిధులు, మెడికవర్ మరియు ప్రభుత్వ వైద్యులు డా. శ్రీదేవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.






## ఇరాన్ - ఇజ్రాయిల్
## యుద్ధ నేపథ్యంలో గ్యాస్ కొరత...

### బుకింగ్ చేసుకున్న రెండు మూడు రోజులకు గ్యాస్ డెలివరీ..
### చాలా పొదుపుగా గ్యాస్ వినియోగించుకోవాలి



వైరా మార్చ్ 10 ( ప్రజా ప్రతిభ)

ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ నేపథ్యంలో గ్యాస్ కొరత ఏర్పడనుంది ఇప్పటికే బెంగళూరు హైదరాబాద్ ఢిల్లీ వంటి మెట్రోపాలిటన్ సిటీస్ లో హోటల్కు అందించే కమర్షియల్ సిలిండర్ను నిలిపివేశారు దానితో హోటల్ అసోసియేషన్ కలిసి తమ యొక్క హోటల్స్ అండ్ రెస్టారెంట్ల ను బంద్ చేశారు ఈ నేపథ్యంలో గ్యాస్ ను గృహానికి ఇవ్వాలని కేంద్రం భావించిన నేపథ్యంలో దాదాపుగా బుకింగ్ చేసుకున్న రెండు మూడు రోజులకు గ్యాస్ డెలివరీ చేసే అవకాశం ఉంది అని గ్యాస్ అందించే కంపెనీలు పేర్కొన్నాయి

## వైరా మున్సిపాలిటీ 3వ వార్డులో
## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



వైరా మార్చి 10( ప్రజా ప్రతిభ )

మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మంగళవారం 3వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ బొర్రాఉమాదేవి మున్సిపల్ కమిషనర్ గురులింగం, శానిటరీ ఇన్స్పెక్టర్ వీరన్నతో కలిసి వార్డులోని అంతర్గత రహదారులను స్వయంగా ఊడుస్తూ శుభ్రపరిచారు.ఈ సందర్భంగా వారు వార్డులోని మురుగు కాలువలను పరిశీలించి, వాటిలో పేరుకుపోయిన సిల్ట్‌ను ఎప్పటికప్పుడు తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని శానిటరీ సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా నిరంతరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ బొర్రా.ఉమాదేవి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్సా రవి, బాసాటి రామారావు, ఉయ్యూరు నాగేశ్వరరావు, సురభి శ్రీను, పంది కృష్ణవేణి, ఏదునూరి కోటయ్య, గాలిబు సైదులు, మోటపోతుల భద్రాచలం, కట్ల వెంకన్న, పామర్తి వెంకన్న, సురభి వాసు, తెలగారపు శ్రీను, యడవల్లి శ్రీను, వార్డు శానిటరీ ఇన్‌చార్జ్ ఇండ్ల గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డు ప్రజల సమస్యల
## పరిష్కారానికి అధికారులకు వినతి

### - కౌన్సిలర్ నిఖిత ప్రేమ




సంగారెడ్డి, మార్చి 10(ప్రజా ప్రతిభ):

సదాశివపేట పట్టణ మున్సిపాలిటీలోని 18వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని 18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్ మున్సిపల్ అధికారులను కోరారు. వార్డులో ఉన్న రోడ్లు, డ్రైనేజీ, చెత్త నిర్వహణ, తాగునీటి వంటి సమస్యలను మున్సిపల్ ఏఈ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ కి వివరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు తీసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు. అధికారులు కూడా సమస్యలను పరిశీలించి త్వరలోనే పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిట్ల నికిత ప్రేమ్, 18వ వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.



https://prajapratibha.com
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
బుధవారం
11 మార్చి 2026

## సదాశివపేట పట్టణం నుండి కొండగట్టుకు పాదయాత్ర



**సంగారెడ్డి, మార్చి 10 (ప్రజా ప్రతిభ):**
పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ లో నెలకొన్న శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం నుండి బీఆర్ఎస్ పార్టీ వార్డు ఇంచార్జ్ నాగుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులు మంగళవారం కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా నాగుల విజయకుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా భక్తులతో కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరడం జరుగుతుందని అన్నారు. కోరిన కోరికలు తీర్చే కొండగట్టు అంజన్న స్వామి ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ పాదయాత్రలో మంబిగారి ఆంజనేయులు, దూరజి నాగరాజ్, సిల్వరి అంబదాస్, మంబిగారి రమేష్, అల్లం శీను, చిన్న, నీరుడి శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వర్క్ షాప్ కార్యక్రమం

### - పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, మార్చి 10 (ప్రజా ప్రతిభ):**
గండిపేటలోని గోల్కొండ రిసార్ట్స్ లో బీ.ఆర్.ఎస్ ఎమ్మెల్యేల వర్క్‌షాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే కే.మాణిక్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యలను సమర్థంగా ప్రస్తావించే విధానం, ప్రభుత్వ విధానాలపై పార్టీ తరఫున తీసుకోవాల్సిన వైఖరి గురించి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసింది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల సమస్యలను బలంగా వినిపించడంతో పాటు పార్టీ విధానాలను సమర్థంగా ప్రతిపాదించాలని నాయకత్వం సూచించింది. కార్యక్రమంలో పలువురు బీ.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## గణపురం ఎస్సైగా బి. అశోక్ నియామకం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, మార్చి 10 (ప్రజా ప్రతిభ):**



గణపురం సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బి. అశోక్ నియమితులయ్యారు. ప్రస్తుతం మొగుళ్లపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయనను గణపురానికి బదిలీ చేస్తూ రామగుండం సీపీ (ఐజీ ఇన్-ఛార్జ్) మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.పరిపాలనా కారణాలతో జరిగిన ఈ బదిలీల్లో భాగంగా ప్రస్తుతం గణపురంలో పనిచేస్తున్న ఆర్. అశోక్‌ను భూపాలపల్లి వీఆర్‌కు పంపారు. నూతనంగా నియమితులైన బి. అశోక్ త్వరలోనే గణపురం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీగా ఎస్సై బదిలీలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, మార్చి 10 (ప్రజా ప్రతిభ):**



C. No. E1/01/Zone-I/2026
Z.O.O.No.76/2026

Office of the
Dy. Inspector General of Police,
Zone-I Kaleshwaram
Ramagundam, Dt:10.03.2026

ORDER

Sub: - Police - Zone-I Kaleshwaram, Ramagundam – Transfer and Posting of SIs of Police of Zone-I Kaleshwaram on administrative grounds - Orders - Issued.

Ref:- This Office PEB C.No. E1/01/Zone-I/2026, Dt.10.03.2025.

-o0o-

In pursuance to the orders issued vide reference cited, the following Sub Inspectors of Police of Zone-I Kaleshwaram are transferred and posted to the places noted against them at Column No. (04) with immediate effect on administrative grounds.

| Sl. No. | Name of the SI S/Sri | Working Place | Posted to |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1. | B. Ashok | SHO, Mogullapally PS | SHO, Ghanpur PS |
| 2. | D. Sudhakar | SHO, Tekumatla PS | SHO, Regonda PS |
| 3. | G. Shravan Kumar | SHO, Chityal PS | SI-II, Bhupalpally PS |
| 4. | S. Sai Triloknath Reddy | VR, JS Bhupalpally | SHO, Kothapally Gori PS |
| 5. | P. Sathish | VR, JS Bhupalpally | SHO, Chityal PS |
| 6. | M. Suresh | VR, Mulugu District | SHO, Mogullapally PS |
| 7. | G.Amulya | VR, JS Bhupalpally | SHO, Tekumatla PS |
| 8. | R. Ashok | SHO, Ghanpur(M) PS | VR, JS Bhupalpally |
| 9. | S.Divya | SHO, Kothapally Gori PS | VR, JS Bhupalpally |

The Superintendents of Police, JS Bhupalpally & Mulugu Districts are requested to take necessary action accordingly and report compliance.

Commissioner of Police,
Ramagundam.
I/c Dy. Inspector General of Police,
Zone-I Kaleshwaram, Ramagundam

To:
The Superintendents of Police, JS Bhupalpally.
The Superintendent of Police, Mulugu District.
Copy to the ZOO Book.

జిల్లాలో మంగళవారం ఒకేసారి 9 మంది పోలీసు ఎస్సైలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు విడుదల చేశారు. మొగుళ్లపల్లి ఎస్సై బి. అశోక్‌ను గణపురం ఎస్సైగా నియమించారు. టేకుమట్ల ఎస్సై డి. సుధాకర్‌ను రేగొండ ఎస్సైగా, చిట్యాల ఎస్సై జి. శ్రావణ్ కుమార్‌ను భూపాలపల్లి సెకండ్ ఎస్సైగా బదిలీ చేశారు.గణపురం ఎస్సై ఆర్. అశోక్‌ను భూపాలపల్లి వేకెన్సీ రిజర్వ్ (వీఆర్)కు, కొత్తపల్లి గోరి ఎస్సై ఎస్. దివ్యను భూపాలపల్లి వీఆర్ ఎస్సైగా నియమించారు.ప్రస్తుతం భూపాలపల్లి వీఆర్‌లో ఉన్న ఎస్సై సాయి త్రిలోక్ నాథ్ రెడ్డిని కొత్తపల్లిగోరి ఎస్సైగా, వీఆర్‌లో ఉన్న ఎస్సై పి. సతీష్‌ను చిట్యాల ఎస్సైగా బదిలీ చేశారు. అలాగే ప్రస్తుతం ములుగులో వీఆర్‌లో ఉన్న ఎస్సై ఎం. సురేష్‌ను మొగుళ్లపల్లి ఎస్సైగా నియమించారు.

## అన్నారం రైతుల కోసం

# అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష..

### రియల్ ఎస్టేట్ ఏజెంట్ గా వ్యవహరిస్తున్న , రాష్ట్ర ప్రభుత్వం..
### ఆరుగాలం పండే భూములను ఆగమాగం చేస్తున్నారు.
### అన్నారం సర్వే నంబర్ 261లో గజం భూమిని సైతం కోల్పోనివ్వం..
### తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో ప్రతి రైతుకు పాస్ బుక్కులు అందిస్తే.. నేడు అంగట్లో వేలం వేస్తున్నారు..
### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్పూర్, మార్చ్ 10(ప్రజా ప్రతిభ ):**



గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం గ్రామ పరిధిలోగల సర్వేనెంబర్ 261 లోని 580 ఎకరాలలో ఆరుగాలం పంటలు పండి రైతన్నకు వెన్నుదన్నుగా నిలుస్తున్న పచ్చని భూములను నేడు రాష్ట్ర ప్రభుత్వం, ౧+××జ సంస్థలు రియల్ ఎస్టేట్ ఏజెంట్గా వ్యవహరిస్తూ అంగట్లో కూరగాయల్లాగా అమ్మకాలు చేపడుతోందని.. రైతు వ్యతిరేక నిర్ణయాలను విరమించుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష సైతం చేపడుతామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి అన్నారం పరిధిలోని సర్వే నంబర్ 261లో గల వ్యవసాయ భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ పేరుతో చేపడుతున్న ఆగడాలను రైతులు స్వయంగా ఎమ్మెల్యే జిఎంఆర్ కు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాల మేరకు గతంలో సర్వేనెంబర్ 261 లో వ్యవసాయ భూములకు సంబంధించిన 117 మంది రైతుల వివరాలను ప్రభుత్వ రికార్డుల్లో చేర్చడంతో పాటు పాస్ బుక్కులు సైతం అందించడం జరిగిందని తెలిపారు. నాటి నుండి నేటి వరకు ప్రతి రైతు తన కుటుంబంతో కలిసి కష్టపడుతూ పంటలు పండిస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తో కలిసి రియల్ ఎస్టేట్ ఏజెంట్గా వ్యవహరిస్తూ.. పేద, సన్నకారు, మధ్యతరగతి వ్యవసాయ భూములను పరిశ్రమలకు కేటాయిస్తున్నామన్న పేరుతో బడా కంపెనీలకు, రియల్ ఎస్టేట్ సంస్థలకు దారదత్తం చేస్తుందని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే అన్నారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 261 లో గల 580 ఎకరాలను ప్రైవేటు పరిశ్రమలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పనంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత కొంతకాలంగా ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ప్రజా అవసరాల కోసం రైతులను ఒప్పించి.. మెరుగైన నష్టపరిహారం అందించి తీసుకోవడం దేశవ్యాప్తంగా జరుగుతుందని.. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం రైతులను బెదిరించి అక్రమంగా.. అన్యాయంగా పచ్చని పంట భూమాలను లాక్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నారం భూముల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే.. వేలాది మంది రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు సెక్రటేరియట్ ను ముట్టడించడంతోపాటు ఆమరణ నిరాహార దీక్ష సైతం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. గజం భూమిని సైతం కోల్పోనివ్వమని భరోసా అందించారు. ఈ సమావేశంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు సంజీవ రెడ్డి, కిషన్, మురళి, రాధిక రాజు, మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచులు రుక్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరహరి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్యం పట్ల రైతులు శ్రద్ధ వహించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**జయశంకర్ భూపాలపల్లి, మార్చి 10 (ప్రజా ప్రతిభ):**
పశువుల ఆరోగ్యం పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని బుద్ధారం గ్రామంలో పశువులకు సోకే గాలికుంట వ్యాధి నివారణ కోసం నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పశువులకు టీకాలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గాలికుంటు వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తుగా టీకాలు వేయించడం అవసరమని తెలిపారు.రైతుల పశుసంపదను రక్షించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్, ఉపసర్పంచ్ మారబోయిన ఐలయ్య, ప్రజాప్రతినిధులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీఓ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, మార్చి 10 (ప్రజా ప్రతిభ):**



గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు సావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందారని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణిగా ఆమె బాలికల విద్యకు విశేష కృషి చేసి భారతదేశంలో తొలి బాలికల పాఠశాలను స్థాపించారని చెప్పారు. అట్టడుగు వర్గాల బాలికలకు ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం అందించడంలో ఆమె కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. మహిళా సేవా మండల్ స్థాపించి స్త్రీల హక్కుల కోసం, వితంతువుల పునర్వివాహం కోసం, కుల వివక్ష మరియు మూఢనమ్మకాల నిర్మూలన కోసం పోరాటం చేశారని తెలిపారు.అదేవిధంగా బాల్యహత్య నిరోధక గృహాన్ని ప్రారంభించి గర్భిణీ వితంతువులకు ఆశ్రయం కల్పించారని చెప్పారు. జ్యోతిరావు పూలేతో కలిసి సత్యశోధక సమాజ్ ద్వారా సామాజిక సంస్కరణలకు కృషి చేసినందుకు ఆమెను "క్రాంతి జ్యోతి"గా అభివర్ణిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెటింగ్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు తిక్క సంపత్, అంబేద్కర్ సంఘ వ్యవస్థాపకుడు కట్ల శంకర్, కోటగుళ్ల పరిరక్షణ సమితి అధ్యక్షుడు మామిండ్ల మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆరుమూల ఎల్లస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బుల్లిబాబు మాదిగ, మండల నాయకులు చిలువేరు దయాకర్, మూల రఘు, సామర్ల సంపత్, ఎన్నెల శ్రీకాంత్, తాళ్లపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

### 33 18 25 వార్డులతో పాటు పట్టణంలో

# ఉన్న సమస్యలను పరిష్కరించాలని

**సమస్యల బోర్డ్ మెడల ధరించి వినూత్న నిరసన .**

**మున్సిపాలిటీ సమావేశానికి హాజరైన సిపిఐ కౌన్సిలర్లు .**



మహబూబాబాద్ మార్చి 10( ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ మున్సిపాలిటీ మొదటి సమావేశం సందర్భంగా మంగళవారం సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 33 వ వార్డు కౌన్సిలర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ కౌన్సిలర్లు రేషపల్లి నవీన్ నర్రా సంధ్య శ్రావణ్ లతో కలిసి వార్డుల్లో ముఖ్యంగా



మహబూబాబాద్ పట్టణంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని సమస్యల బోర్డు మెడలో ధరించి వినూత్నంగా మున్సిపాలిటీ సమావేశంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ సమావేశానికి హాజరు అయ్యారు ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 33 వ వార్డు కౌన్సిలర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు ముఖ్యంగా 33 వ వార్డులో మార్కెట్ ను గాంధీ పార్క్ నుండి నూతనంగా నిర్మించిన మార్కెట్లోకి తీసుకుపోయే విధంగా చర్యలు తీసుకోవాలని శ్రీ రాముని కళ్యాణం గాంధీ పార్క్ లో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని 18 25 వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పట్టణంలో ఇంటి నెంబర్లు ఇవ్వాలని యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ముఖ్యంగా కొత్త బజార్ లో కరెంటు బిల్లులు కట్టే ఆఫీస్ వెంటనే ఏర్పాటు చేయాలని వివిధ సమస్యలను తెలియజేస్తూ నిరసన చేశారు ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ దేశపల్లి నవీన్ 25వ వార్డు కౌన్సిలర్ సంధ్యా శ్రావణ్ లతోపాటు పార్టీ శ్రేణులు పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న వెలుగు శ్రావణ్ తోట రమేష్ మంద శంకర్ తండా శ్రీనాథ్ పాల్గొన్నారు.

# స్త్రీ విద్యా విముక్తి ప్రదాత క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే వర్ధంతి

**బాల,బాలికలకు నోటు బుక్కులు పంపిణీ చేసిన.**

**గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు**

**గుగులోత్ కిషన్ నాయక్.**



మహబూబాబాద్ మార్చి 10 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని రజాలిపేట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోత్ కిషన్ నాయక్



సారథ్యంలో పాఠశాల హెచ్ఎం చేపూరి వెంకన్న అధ్యక్షతన, క్రాంతి జ్యోతి స్త్రీ విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించగా. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గూగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిసారిగా స్త్రీలకు విద్యను అందించిన గొప్ప త్యాగశీలి మానవతా మూర్తి సావిత్రిబాయి పూలే, స్త్రీలకు విద్యతోపాటు స్వేచ్ఛ సమానత్వం కోసం సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా వితంతు పునర్వివాహాల కోసం సతీసహగమనం లాంటి దురాచారాలకు వ్యతిరేకంగా మహిళా విముక్తి పోరాటాలు చేసిన విద్యా జ్యోతి గొప్ప సంఘసంస్కర్త అని కిషన్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోత్ లక్ష్మణ్ నాయక్,దీప్తి, అంగన్వాడీ టీచర్ సుభద్ర, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పలకలు,నోట్ పుస్తకాలు అందించారు.

### భవానీ రామలింగేశ్వరుని రథోత్సవం ఘనంగా ...

# వేలాది భక్తులతో ఆలయం కళకళ

**రథోత్సవ వైభవంలో ఎమ్మెల్యే బాలు నాయక్,మాజీ ఎమ్మెల్యే**

**రామావత్ రవీంద్ర కుమార్ భక్తులతో కలిసి స్వామివారి దర్శనం**





చింతపల్లి ఫిబ్రవరి 10:(ప్రజా ప్రతిభ )

చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని నియోజకవర్గ ఎమ్మెల్యే బాలు నాయక్ మరియు బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రాంత ప్రజలు స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టశ్వర్యాలతో ఆనందంగా మెలగాలనిమనస్పూర్తిగా కోరుకుంటున్నమని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్య నాయక్,కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి,రమావత్ కొండల్ నాయక్,తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోనగంటి గొవర్ధనాచారి,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**సి ఐ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు**

**కుమ్మరి కుంట్ల నాగన్న డిమాండ్**




మహబూబాబాద్ మార్చి 10 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ పట్టణంలో మంగళవారం సి ఐ టీ యు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని వ్యవసాయం మార్కెట్ సెంటర్ అన్నా నిర్వహించగా, ఈ ధర్నాను ఉద్దేశించి కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ మహిళలకు కానుకగా గ్యాస్ ధర లు భారీగా పెంచడం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం సిగ్గుచేటని ఎద్దేవ చేశారూ.పచ్చిమాసియా యుద్ధ ప్రభావం వంటింటి పై పడింది. అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్ ధర లు ఒక్కసారిగా పెరగడంతో కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగ ఎల్పిజి గ్యాస్ 60 రూపాయలు ధరలను పెంచింది కమర్షియల్ సిలిండర్ పై 115 ధర పెంచింది.ఇది రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రవాణా ఖర్చులను బట్టి మారనుంది ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో గ్యాస్ ధరలు పెంపు గృహ బడ్జెట్ పై మరింత ఒత్తిడి పెంచుతుందని కమర్షియల్ సిలిండర్ ల వలన చిన్న చిన్న హోటల్లు క్యాటరింగ్ సంస్థలు టిఫిన్ సెంటర్లు గ్యాస్ను వినియోగించే చిన్న చిన్న వ్యాపారులు ఒత్తిడిని ఎదుర్కొనే పరిస్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు.వెంటనే గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ యాకన్న బాలు మాలి రాణి శాంతి రాజు వెంకటేష్ లాలి బద్రి మంగ నవీను పద్మ జ్యోతి పాల్గొన్నారు.

### ఢిల్లీలో జరిగే అంతర్జాతీయ

## మహిళా దినోత్సవంకు ఎంపిక

**కొత్తగూడ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ**

**కేంద్ర స్థాయిలో కొత్తగూడ గ్రామాన్ని గుర్తింపు తెస్తా.**

మహబూబాబాద్ మార్చి 10( ప్రజా ప్రతిభ).



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఏజెన్సీ గ్రామపంచాయతీ నుండి దేశ రాజధాని ఢిల్లీలో జరిగే మహిళా దినోత్సవ వేడుకలకు ఎంపికైన కొత్తగూడ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ , కొత్త ఢిల్లీలో జరిగే మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు ఇప్పటికే ఢిల్లీకి బయలుదేరిన భాగ్యమ్మ.కొత్తగూడ గ్రామంలో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలు, పచ్చదనం పెంపు, మహిళల స్వయం ఉపాధి పథకాల అమలు వంటి అంశాలు జాతీయ స్థాయిలో.అద్భుతమైన పాలన అందిస్తుంది.మహిళా సాధికారతకు కృషి చేస్తున్నందుకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వ వర్గాల నుంచి ఆమెకు ఈ ప్రత్యేక ఆహ్వానం అందింది.సర్పంచ్ భాగ్యమ్మ మాట్లాడుతూ ఈ గౌరవం నా ఒక్కరిది కాదు, నాకు నిరంతరం అండగా నిలుస్తున్న కొత్తగూడ గ్రామ ప్రజలందరిదీ. రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దడానికి, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఈ గుర్తింపు తెస్తానని అన్నారు.

### రాజ్యసభ సభ్యులుగా

## వేం నరేందర్ రెడ్డి ఎన్నిక పట్ల హర్షం





బయ్యారం,ప్రజా ప్రతిభ,మార్చి 10.

తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక పట్ల బయ్యారం కాంగ్రెస్ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను రాజ్యసభలో ప్రస్తావించి వాటిని పరిష్కరించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని సుధాకర్ రెడ్డి అన్నారు.

# పాత్రికేయ ధిగ్గజానికి జన్మదిన శుభాకాంక్షలు

## ఘనంగా వగ్గు సోమన్న జన్మదిన వేడుకలు



పెన్ పహాడ్, మార్చి 10(ప్రజా ప్రతిభ):

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఆంధ్రప్రభ సీనియర్ పాత్రికేయులు, మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు వగ్గు సోమన్న జన్మదిన వేడుకలను మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు సోమన్న ను శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల అధ్యక్షులు ధనియాకుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వగ్గు సోమన్న నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, పాత్రికేయ రంగంలో అదేవిధంగా జర్నలిస్టు సంఘ నాయకుడిగా మరిన్ని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు చలిగంటి పుల్లారావు, చట్టు వెంకటేశ్వర్లు, నల్లగంతుల సైదులు, మండల ప్రెస్ క్లబ్ కోశాధికారి నీలకంఠం జయరామకృష్ణ, సహాయ కార్యదర్శి మీసాల నాగయ్య, సంయుక్త కార్యదర్శి షేక్ సయ్యద్, కట్టెల విజయ్ కుమార్, కత్తి ఉపేందర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## మిలియన్ మార్చ్ జ్ఞాపకాలు

# మలిదశ ఉద్యమకారుల కన్నీటి ఎదురుచూపులు

పెన్ పహాడ్, మార్చి 10 (ప్రజా ప్రతిభ):



మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన మిలియన్ మార్చ్ సంఘటనకు మార్చి 10 తో 15 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమ కారుడు గండమల్ల నాగార్జున ప్రజా ప్రతిభతో మంగళవారం మాట్లాడుతూతెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ప్రజల గుండెల్లో జ్వాలలు రగిలించిన ఘట్టం మిలియన్ మార్చ్ అని ఆనాటి రోజులను గుర్తు చేసుకున్నారు.తెలంగాణ ఉద్యమ సారథి కే. చంద్రశేఖర రావు సారథ్యంలో నాటి నాయకులు, నేటి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి నాయకత్వంలో పిలుపు ఇవ్వడంతో లక్షలాది మంది తెలంగాణ బిడ్డలు సాగర తీరానికి తరలి వచ్చి తమగర్జనతో చరిత్ర సృష్టించారు.నాటి పాలకుల నిర్బంధాలు, అరెస్టులు, అడ్డంకులు ఎంతఉన్నా వెనక్కి తగ్గకుండా తెలంగాణ కోసం పోరాడిన వారు నిజమైన ఉద్యమకారులు. ఆ మహా పోరాటంలో నేనూ ఒక మలిదశ తెలంగాణ ఉద్యమకారుడిగా పాల్గొని నా వంతు బాధ్యత నిర్వర్తించినానని నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించడంలో మలిదశ ఉద్యమకారుల త్యాగాలు అపారమైనవి. కానీ స్వరాష్ట్రం వచ్చిన తరువాత చాలా మంది ఉద్యమకారుల పరిస్థితి మాత్రం మారలేదనేవిమర్శ సమాజంలో స్పష్టంగా వినిపిస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఎంతోమంది పేద ఉద్యమకారులు జీవనోపాధి కోసం కూలీలుగా పనిచేస్తున్నారు. పట్టణాలలో షాపింగ్ మాల్స్, హోటళ్లలోసర్వీస్ బాయ్స్ గా, సేల్స్ బాయ్స్ గా, ఫుడ్ డెలివరీబాయ్స్, ఓలా-ఉబర్ డ్రైవర్లుగా కష్టపడి జీవనం సాగిస్తున్నారు. తమ పిల్లలను సరిగ్గా చదివించలేక దిక్కు తోచని స్థితిలో బతుకుతున్న మలిదశ ఉద్యమకారులు చాలామంది ఉన్నారని,ఉద్యమంలో పాల్గొన్న వారిలో కొందరు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని వారి త్యాగాలకు తగినగుర్తింపు, సహాయం అందకపోవడం నిజంగా బాధాకరం అని వాపోయారు.ఉద్యమంలో పాల్గొని నాయకులకు అన్నీ వచ్చాయి, నీకుఏమి వచ్చింది నాన్న?" అని పిల్లలు అడిగితే సమాధానంచెప్పలేని దయనీయ స్థితిలో చాలామంది మలిదశ ఉద్యమకారులు ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం రావడానికి కారణం ఉద్యమకారుల పోరాటమే. కష్టం మాది... పదవులు మీవి అనే భావన సమాజంలో కలగకూడదు. తెలంగాణ కోసం ప్రాణాలుఅర్పించిన అమరుల కుటుంబాలు ఆవేదన ఒక వైపు, మలిదశ ఉద్యమకారుల బాధ మరో వైపు కనిపిస్తోంది. ఎన్నికల సమయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మలిదశ ఉద్యమకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చింది. ఆ హామీని నిలబెట్టుకుంటూ నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన గౌరవం, సహాయం అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని దిక్కుతోచని స్థితిలో జీవితాలను నెట్టుకొస్తున్న ఉద్యమకారుల తరపున నేను విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.ఉద్యమకారులకు కొంత నగదు ప్రోత్సాహం, ఇంటి స్థలం కేటాయింపు, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వడం వంటి చర్యలు తీసుకుంటే తెలంగాణ కోసం పోరాడిన వారికి నిజమైన గౌరవం లభిస్తుందనీ అన్నారు.తెలంగాణ ఉద్యమంలో అమరులైన ప్రతి అమరునికి నా వినమ్ర నివాళులు.జై తెలంగాణ... జై తెలంగాణ అంటూ తన ఆవేదనను వ్యక్తపరిచారు.

# భద్రాచలంలో ప్రైవేట్ స్కూల్స్‌కు మార్చి 16 నుంచి ఒంటిపూట బడులు

- ఇమంది నాగేశ్వరరావు
- విద్యాశాఖ నిబంధనలు పాటించాలి -- ప్రైవేట్ స్కూల్స్‌కు హెచ్చరిక
- మార్చి 16 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలి
- నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి
- విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఒంటిపూట బడులు అమలు చేయాలి




భద్రాచలం, మార్చి 10 (ప్రజా ప్రతిభ):

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నిబంధనలను భద్రాచలంలో ఉన్న అన్ని ప్రైవేట్ పాఠశాలలు తప్పనిసరిగా పాటించి అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.మంగళవారం భద్రాచలంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, వేసవి వేడిని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 16వ తేదీ నుంచి అన్ని ప్రైవేట్ స్కూల్స్ ఒంటిపూట బడులు నిర్వహించాలని సూచించారు. విద్యాశాఖ ఆదేశాలను పట్టించుకోకుండా పూర్తి సమయంతో పాఠశాలలు నిర్వహిస్తే సంబంధిత యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలలపై చర్యలు తీసుకోవడమే కాకుండా, అవసరమైతే అలాంటి స్కూళ్ల గుర్తింపును కూడా రద్దు చేయాలని ఇమంది నాగేశ్వరరావు పేర్కొన్నారు.ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు విద్యాశాఖ మార్గదర్శకాలను గౌరవించి విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఒంటిపూట బడులను అమలు చేయాలని ఆయన కోరారు.

# హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా..చైర్మెన్ పదవిస్వీకరణ

- హుజురాబాద్ అభివృద్ధికి కట్టుబడి..మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సత్యం, ఇంచార్జి వొడితల ప్రణవ్.
- అట్టహాసంగా మున్సిపల్ చైర్మెన్ పదవి స్వీకరణ కార్యక్రమం.
- దశాబ్దాల తర్వాత హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగర వేయడం సంతోషం.ప్రణవ్ ను అభినందిస్తున్న.
- ఎన్నికల వరకే రాజకీయం, తర్వాత అభివృద్దే మా ధ్యేయం.
- అంబేద్కర్ చౌక్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ.
- హాజరైన మంత్రి పొన్నం, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్.
- భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు.

హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 10, ప్రజా ప్రతిభ:

హుజురాబాద్ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఈ ప్రాంత అభివృద్ధికి తామంతా కట్టుబడి ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం రోజు హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని పదవి బాధ్యతల స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి మంత్రి పొన్నం, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగాహుజూరాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మార్గ మధ్యం లో మాజీ రాజ్యసభ సభ్యులు రాజేశ్వర్ రావు, జగ్ జీవన్ రామ్ విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, కొన్నేళ్ళ నుండి హుజురాబాద్ ప్రాంతంతో మంచి సంబంధాలు కలిగిన పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంతానికి పెద్దన్న పాత్ర పోషించాలని ఎంపీగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, అటు హుస్నాబాద్ ఇటు హుజురాబాద్ ను రెండు కళ్లతో చూస్తూ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. డిసీసీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హయంలో హుజురాబాద్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేశామని ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ లో పార్టీలకు అతీతంగా హుజూరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తున్నామని రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయం సొంతం చేసుకుంటుందని నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ పాలకవర్గానికి అభినందనలు తెలియ జేశారు. అనంతరం పొన్నం మాట్లాడుతూ, హుజురాబాద్ అభివృద్ధికి సీఎం రేవంత్ సహకరిస్తామని తన మాటగా ప్రత్యేకంగా చెప్పారని,ఎన్నికల వరకే రాజకీయాలని,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని పిలుపు నిచ్చారు. హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోసం రూ.300 కోట్ల ప్రతిపాదనలు ఇచ్చారని, ఎంపీ సహకారంతో అభివృద్ధి చేస్తామని,మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం దోహదం చేస్తోందని అన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఒక్కో హామీని నెరవేరుస్తున్నాం అన్నారు. హుజురాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, పర్యావరణం పచ్చదనంగా ఉంటేనే మానవ మనుగడ బాగుంటుందన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలోభాగంగా మెడికల్ క్యాంపులను ప్రభుత్వం పక్షాన ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలంతా అన్ని రకాల టెస్టులు చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని అన్నారు. వాహనాలు నడిపేప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్, మున్సిపల్ కమిషనర్ అహ్మద్ సయ్యద్, మున్సిపల్ అధికారులు, 30 వార్డులు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు








## పశువులకుగాలికుంటు వ్యాధి నివారణ శిబిరం



నడిగూడెం, మార్చి 10 (ప్రజా ప్రతిభ):

మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పశువైద్యాధికారి అఖిల తెలిపారు. మంగళవారం రోజు మండల పరిధిలో ని బృందావనపురం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ఉచితంగా మందులు,టీకాలు చేస్తున్న ట్లు వారు తెలిపారు.బృదావనపురం గ్రామంలో 5 ఆవులు,147 గే దెలకు టీకాలు వేయడం జరిగినదని వారు తెలిపారు.పశుపోషకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బృందావనపురం సర్పంచి సరిత,ఉపసర్పంచి సైదమ్మ సిరిపురం వైద్యాధికారిడా.ఎమ్.రవి కుమార్,పశువైద్యసిబ్బంది కరుణాకర్ రెడ్డి, నాగశ్వరరావు,రమణమ్మ ,మహేష్,గోవర్ధన్,తేజ తదితరులు పాల్గొన్నారు.ద

## గాలికుంటు నివారణ

# టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



పెన్ పహాడ్, మార్చి 10(ప్రజా ప్రతిభ):

పశువులకు సంక్రమించే గాలికుంటు వ్యాధిని నివారించే టీకాలను పశు యజమానులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్న కోరారు. మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి తో కలిసి మంగళవారం టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తెలంగాణ రాష్ట్ర పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాలలో సూచించిన తేదీలలో టీకా కార్యక్రమాన్ని మంగళవారం నుండి వచ్చేనెల ఏప్రిల్ 10 వరకు (నెల రోజుల పాటు ) నిర్వహించడం జరుగుతుందని పేర్కొంటూ 65 పశువులకు టీకాలు వేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, గోపాల మిత్రలు డి.నగేష్, మహబూబ్ అలీ, సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.ద

# పదవ విద్యార్థుల వీడ్కోలు సమావేశం






చండూరు, మార్చి 10( ప్రజా ప్రతిభ):

చండూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె. కోటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి పూర్తి స్థాయిలో కృషిచేసినట్లయితే.ఉత్తమ ఫలితాలు వస్తాయని చెప్పారు, మండల విద్యాధికారి ఊటుకూరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల శ్రమకు పదవ తరగతి ఫలితాలు గీటురాయిగా నిలుస్తాయని అన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, కానుకలు అందజేసి పదవ తరగతి విద్యార్థులకు, 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, బి. సైదులు, సతీశ్, గిరి, జి కరుణాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు...

# 129వ సావిత్రిబాయి పూలే వర్ధంతి

**పూలే కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో.**

**సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు.**

**ముఖ్య అతిథులుగా పూలే కమిటీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్.**

హుజురాబాద్ ప్రతినిధి, మార్చి10, ప్రజా ప్రతిభ:



హుజురాబాద్ పట్టణంలోని స్థానిక జ్యోతిబాపూలే కూడలిలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని పూలే కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలోకమిటీ సభ్యులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న పూలే కమిటీ గౌరవ అధ్యక్షులు చందుపట్లజనార్ధన్ మాట్లాడుతూ, స్త్రీ విద్యకొరకు ఎన్నో అవమానాలను చీత్కారాలను అగ్రకుల బ్రాహ్మణుల నుండి ఎదుర్కొని స్త్రీ విద్యతోపాటు స్త్రీ జనోద్ధరణకు తన జీవితాన్ని ధారబోసిన వీరవనిత సావిత్రి బాయి పూలే ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో ఒక దేవత మూర్తిగా కొలువై ఉంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈనాడు స్త్రీలు విద్య ఉద్యోగ రాజకీయ రంగంలో పురుషులతో పాటు సమానంగా అన్నింట ముందడుగు వేయడానికి సావిత్రిబాయి కృషి ఫలితమే తప్ప మరొకటి కాదనే విషయాన్ని మహిళలు గుర్తుంచుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట సభలలో పురుషులతో పాటు స్త్రీలకు కూడా సమాన అవకాశాలు కల్పించి పూలే దంపతుల ఆకాంక్షను నెరవేర్చాలని కోరినారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండలం ఉప సర్పంచ్ల ఫోరం కన్వీనర్ వన్నాల శివాజీ, పూలే కమిటీ గౌరవఅధ్యక్షులు సందేల వెంకన్న, ఇప్పకాయల సాగర్, చిలుక మారి శ్రీనివాస్, చీకట్ల సమ్మయ్య, ముషం రాజేందర్, గోస్కుల మధుకర్, తిరునగరి రమేష్, దేవునూరి బాబు, దివిటి సురేష్ బాబు, పోగు సమ్మయ్య, మావునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లు..

# పూర్తికాని జ్యోతిరావు పూలే అంబేడ్కర్ భవనం

**వోడితల ప్రణవ్, మంత్రి శ్రీధర్ బాబుకి, పొన్నం ప్రభాకర్ కి మెమోరాండాలి ఇచ్చినా ఫలితం శూన్యం.?**

**ప్రణవ్ స్పందించి మంత్రిని కలిసి పని చేపించాలి..ఆ భవనానికి నిధులు మంజూరు చేయాలి.**





హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 10, ప్రజా ప్రతిభ:

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడేళ్లు కావస్తున్న పూర్తికాని జ్యోతిరావు పూలే అంబేద్కర్ భవనం. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ ని కలిసి, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకి, పొన్నం ప్రభాకర్ కి మెమోరాండాలి ఇచ్చినా ఫలితం శూన్యం.? మంగళవారం రోజు హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి పూలే బిఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి గతంలో కోటి రూపాయలు ఎస్సీ కార్పొరేషన్ నిధులనుంచి మంజూరైనాయి. ఆ కాంట్రాక్టర్ నిధులు ఇరవై ఒక్కలక్ష మంజూరు చేసుకుని పునాది వరకు వదిలి పెట్టినారు. ఇంకా రూ.79లక్షల నిధులు మిగిలి ఉన్నాయి. ఇప్పుడు కొత్త ప్రోసిడింగ్ తీసి కొటేషన్ వేసి టెండర్ వేయాలి అని మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రొసీటింగ్ కాపీ ఇవ్వడం జరిగింది. ప్రజా పాలన 99 రోజుల సభలో ఇవ్వడం జరిగింది. దయచేసి కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ వెంటనే స్పందించి మంత్రితో కలిసి పని చేపించాలని ఆ భవనానికి నిధులు మంజూరు చేర్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో వేల్పుల ప్రభాకర్, తునికి సమ్మయ్య, వేల్పుల రత్నం, బత్తుల రాజలింగం, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నాము**

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా**



రామగుండం మార్చి 10 (ప్రజా ప్రతిభ)

8 ఇంక్లైన్ కాలనీ లో ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించి, అభివృద్ధి పనులను ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నియోజకవర్గంలోని 8 ఇన్క్లైన్ కాలనీ, 15వ డివిజన్,19వ డివిజన్ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పాల్గొని స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీ ప్రాంతాల్లో ఉన్న తాగునీటి సమస్యలు, మౌలిక వసతులు, డ్రైనేజీ, రహదారులు వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ప్రాంతంలో ఏర్పాటు చేసిన నూతన నీటి పంపులను ఎమ్మెల్యే ప్రారంభించారు. దీని ద్వారా కాలనీ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కాలనీలో అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ మన వాడల్లో సమస్య వస్తే కేవలం ప్రజా ప్రతినిధుల కోసం ఎదురు చూడకుండా, మనమే భాగస్వాములై అధికారులతో మాట్లాడి పరిష్కారం కనుక్కుంటేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజల భాగస్వామ్యంతో జరిగే అభివృద్ధి మాత్రమే స్థిరమైన అభివృద్ధి అవుతుంది అని తెలిపారు ప్రజల సహకారం, ప్రభుత్వ మద్దతుతో రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి డివిజన్లో ఉన్న సమస్యలను గుర్తించి, వాటికి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వొడితల ప్రణవ్ సమక్షంలో

# కాంగ్రెస్ పార్టీలో చేరాల మనోహర్ చేరిక

**రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చేరాల మనోహర్.**

**హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో.**

**ప్రణవ్ చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక.**

హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 10, ప్రజా ప్రతిభ:

మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చేరాల మనోహర్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రణవ్ చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరినట్టుగా మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కాశిరెడ్డి, రామకృష్ణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడూరు స్వామి రెడ్డి, నేరెళ్ల మహేందర్ గౌడ్, బండారి సదానందం, కాజీపేట శ్రీనివాస్,పొద్దుటూరు స్వామి రెడ్డి, విల్సన్ సంపత్ గౌడ్, చేరాల హరికృష్ణ, సురా కంటి తిరుపతిరెడ్డి, బైరవైన సదానందం, గౌతం రెడ్డి, నానాజీ, చేరాలు, కుర్రే రవి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రంలో ఘనంగా

# వగ్గు సోమన్న జన్మదిన వేడుకలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి10(ప్రజా ప్రతిభ):

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఆంధ్రప్రభ సీనియర్ పాత్రికేయులు వగ్గు సోమన్న జన్మదిన వేడుకలను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వాయి జానయ్య సోమన్న ను శాలువా తో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాల్వాయి జానయ్య మాట్లాడుతూ వగ్గు సోమన్న నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని, తన పదునైన కలంతో ప్రజా సమస్యలను వెలికితీసి పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు చలిగంటి పుల్లారావు, దుస్స చంద్రశేఖర్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి నందిపాటి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు గుడపూరి ప్రభాకర్ (ప్రభు), జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్వాయి అజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి నీలకంఠం జయరామకృష్ణ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఐ

## మధ్యాహ్న భోజన పథకం

# అమలు తీరుపై సర్వే



పెన్ పహాడ్, మార్చి 10 (ప్రజా ప్రతిభ):

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, నాణ్యత, నిర్వహణపై సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తు సూర్యపేట జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి(ప్లానింగ్ విభాగం) రీసెర్చ్ ఆఫీసర్ సంపత్రావు ఆధ్వర్యంలోని బృందం పలు పాఠశాలలను సందర్శిస్తూ చేస్తున్న సర్వేలో భాగంగా మంగళవారం ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ బి.నాగరాజు మండల పరిధిలోని ఎంపీపీఎస్ గుండెపుకుంటా తండా పాఠశాలను సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణతో కలిసి విద్యార్థుల వివరాలు, భోజనం నాణ్యత, మెనూ ప్రకారం అమలు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనంచేసే సమయంలో తీసుకుంటున్న జాగ్రతలు, వంటశాల పరిశీలన, నిల్వ సౌకర్యాలు, అమలులో ఎదురవుతున్న సమస్యలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రశ్నావళి అందజేసి వారి అభిప్రాయాలను రికార్డు చేశారు. భోజనం రుచి, నాణ్యత, పరిమాణం, పరిశుభ్రతతోపాటు విద్యార్థులు భోజనం చేయకపోతే కారణాలు నమోదు చేశారు. పాఠశాల వంట వారితో మాట్లాడి , మధ్యాహ్న భోజన పథకంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పానుగోతు యాదగిరి, విద్యార్థులు, భోజన ఏజెన్సీ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# స్వచ్ఛ పెన్ పహాడ్ లక్ష్యం



పెన్ పహాడ్, మార్చి 10(ప్రజా ప్రతిభ):

స్వచ్ఛ పెన్ పహాడ్ గా తీర్చిదిద్దడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ వగ్గు రవి కోరారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను ఎంపీ ఓ బీసు రాజేశ్వర్ తో కలిసి మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని డ్రైనేజ్ కాలువలను శుభ్రపరచి, బ్లీచింగ్ పౌడర్ ను చల్లించినామని తెలిపారు. పారిశుధ్య లోపంతో వివిధ రకాల వ్యాధులు విధులు మించే ప్రమాదం ఉందని చెత్తారహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీ ఓ మాట్లాడుతూ పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా మార్చడమే 99 రోజుల ప్రణాళిక ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కారోబార్ శ్రవణ్, గ్రామపంచాయతీ సిబ్బంది చిలివేరు సైదులు, ఒగ్గు నరేష్, యడవెల్లి ఎల్లమ్మ, మామిడి రజిత, వగ్గు సత్తెమ్మ, వగ్గు నీరజ, వగ్గు రమణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పెన్ పహాడ్ లక్ష్యం

పెన్ పహాడ్, మార్చి 10(ప్రజా ప్రతిభ):

స్వచ్ఛ పెన్ పహాడ్ గా తీర్చిదిద్దడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ వగ్గు రవి కోరారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను ఎంపీ ఓ బీసు రాజేశ్వర్ తో కలిసి మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని డ్రైనేజ్ కాలువలను శుభ్రపరచి, బ్లీచింగ్ పౌడర్ ను చల్లించినామని తెలిపారు. పారిశుధ్య లోపంతో వివిధ రకాల వ్యాధులు విధులు మించే ప్రమాదం ఉందని చెత్తారహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీ ఓ మాట్లాడుతూ పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా మార్చడమే 99 రోజుల ప్రణాళిక ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కారోబార్ శ్రవణ్, గ్రామపంచాయతీ సిబ్బంది చిలివేరు సైదులు, ఒగ్గు నరేష్, యడవెల్లి ఎల్లమ్మ, మామిడి రజిత, వగ్గు సత్తెమ్మ, వగ్గు నీరజ, వగ్గు రమణ తదితరులు పాల్గొన్నారు.



# 1వ డివిజన్ మేడిపల్లిలో ఇందిరమ్మ ఇల్లును ప్రారంభం చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**ప్రజా పాలనలో ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటాను ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**ఇందిరమ్మ ఇల్లు ద్వారా లబ్ధిదారుల జీవితాల్లో వెలుగు నింపడం నా ధ్యేయం**

**1వ డివిజన్ కార్పొరేటర్ మడిపల్లి మల్లేష్ విజయ ఆధ్వర్యంలో**



రామగుండం మార్చి 10 (ప్రజా ప్రతిభ)

గోదావరిఖని లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లబ్ధిపొందిన కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించడం జరుగుతోంది. ఈ పథకం కింద నిర్మించబడిన ఎన్ టి పి సి 1వ డివిజన్ మేడిపల్లి విలెజ్ ని నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ వారితో పాటు మేయర్ మహంకాళి స్వామి, హాజరై, నూతన గృహాన్ని ప్రారంభించి లబ్ధిదారులను అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అనే కలను నిజం చేయడం రాష్ట్ర ప్రభుత్వ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ లక్ష్యం. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఎంతో మంది నిరాశ్రయులకు స్థిర నివాసం లభిస్తోంది. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం స్థానిక నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు ప్రజలు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

# 2కె రన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**19వ డివిజన్ అల్లూరులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా**








రామగుండం మార్చి 10 (ప్రజా ప్రతిభ)

8 ఇంక్లైన్ కాలనీ లో 2కె రన్ ప్రోగ్రామ్ ను ప్రారంభించి చెత్త రహిత రామగుండం గా తీర్చి దిద్దే కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రాణాలికలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పిలుపునిచ్చారు 8 ఇంక్లైన్ కాలనీ లో 19వ డివిజన్ అల్లూరు లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలా భాగంగా 19 వ డివిజన్ కార్పోరేటర్ మారెల్లి సుశీల రాజిరెడ్డి, డ్రైనేజ్ క్లీనింగ్ బుస్సెస్ కటింగ్ కొరకు రెండు జెసిబిలు బ్లడ్ డాక్టర్స్ మున్సిపల్ సిబ్బందిని ఏర్పాటు చేశారు వారు పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అలాగే ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ మేడం హాజరై నాలాలను నాలాలలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాట్లాడారు 19 డివిజన్ సంబంధించి అన్ని ఏరియాలలో పేరుకుపోయిన డ్రైనేజీ చెత్త,నాళాలు ,కాళీ ప్రదేశంలో పేరుకుపోయిన చెట్లను బ్లడ్ ట్రాక్టర్ తో, మున్సిపల్ సిబ్బందితో క్లీన్ చేపించారు కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ వారితో పాటు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి,డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్, పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, కార్పొరేటర్లు ముస్తఫా, దూళికట్ట సతీష్, అనుము రాములు, డివిజన్ ప్రెసిడెంట్ మార్కరాజు, మోత్కూరి శంకర్, పూజరీ రాకేష్, సోషల్ మీడియా ఇంచార్జి -- మేకల అజయ్, బొల్లం రాజు, దేవయ్య, సాదుల రాజేష్, మోను, సాదుల అరుణ్, మున్సిపల్ సిబ్బంది సూపర్వైజర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఆరెంద జడ్పీహెచ్‌ఎస్‌లో పదవ తరగతి వీడ్కోలు వేడుక

**పరీక్షలు ధైర్యంగా రాయండి --- గురువుల ప్రోత్సాహం**

**భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించండి --- సీఆర్పీ మల్లన్న**




మంథని ప్రతినిధి, మార్చి 10 (ప్రజా ప్రతిభ):

మంథని మండలం ఆరెంద జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు మంగళవారం ఘనంగా ఫేర్వెల్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు మాట్లాడుతూ --- పబ్లిక్ పరీక్షలు జీవితంలో ఒక సువర్ణావకాశం, భయపడకుండా ధైర్యంగా రాయండి అని విద్యార్థులను ఉత్తేజపరిచారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని పాఠాలు పునరావృతం చేసుకుంటే మంచి ఫలితాలు తప్పకుండా వస్తాయని, క్రమశిక్షణ మరియు పట్టుదల మీ అసలైన బలమని స్పష్టం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఆర్పీ మల్లన్న మాట్లాడుతూ, చదువుతోపాటు మంచి వ్యక్తిత్వం పెంచుకోండి --- అదే మిమ్మల్ని సమాజంలో ఉన్నత స్థానానికి తీసుకెళ్తుందని విద్యార్థులను ఆకాంక్షించారు.

పదవ తరగతి విద్యార్థులు పాఠశాలలో గడిపిన అనుభూతులను పంచుకుంటూ గురువుల మార్గదర్శకత్వం తమ జీవితానికి మార్గదీపమని కృతజ్ఞతగా పేర్కొన్నారు. పాటలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకను స్మరణీయంగా మార్చిన విద్యార్థులు, పాఠశాలకు జ్ఞాపికను అందజేశారు. మీకు చదువు నేర్పిన ఈ పాఠశాల గోడలు మీ విజయాల కోసం ఎదురు చూస్తున్నాయి --- అంటూ తొమ్మిదవ తరగతి విద్యార్థులు సీనియర్లను హృదయపూర్వకంగా సాగనంపారు.




# ఈద్గా వద్ద నూతన సిసి రోడ్డు: కౌన్సిలర్ సిరిగిరి సంగీత.. శ్రీకాంత్

**రంజాన్ మాసం వేల ముస్లిం సోదరులకు తీరనున్న ఇబ్బందులు..**

వేములవాడ, ప్రతినిధి మార్చి 10 (ప్రజా ప్రతి):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరుల సౌకర్యార్థం వేములవాడ పట్టణంలోని 10 వ వార్డులోని ఈద్గా వద్ద నూతనంగా సిసి రోడ్డును నిర్మించారు. స్థానిక ముస్లింల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక సర్వతో మునిసిపల్ చైర్మన్ పుల్కం రాజు సహకారంతో ఈ పనులు చేపట్టారు. స్థానిక కౌన్సిలర్ సిరిగిరి సంగీత, శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈద్గా మెయిన్ గేటు నుండి లోపలికి వెళ్లే దారిలో సుమారు 50 మీటర్ల మేర ఈ రోడ్డును పూర్తి చేశారు. పండుగ వేళ ప్రార్థనలకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని నే ఉద్దేశంతో యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేసినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు.



# పరీక్ష ప్యాడ్స్ పెన్నులు పంపిణీ



రాయికల్, మార్చి 10 (ప్రజా ప్రతిభ)

రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల మరియు బాలుర పాఠశాలలో వందేమాతరం యూత్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాఘవులు మాట్లాడుతూ..యువత సామాజిక సేవలు చేయడం అభినందనీయం అని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు ఇవ్వడం ద్వార ప్రభావితం అయ్యి మరింత యూత్ సేవలకు ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి యువత కృషి చేయాలని దాంతో ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. యూత్ సభ్యులు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో మధ్య తరగతి విద్యార్థుల చదువు కోసం వారి కుటుంబ సభ్యులు ఎంతో కష్టపడతారని వారి కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదివి అత్యున్నత మార్కులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్,కౌన్సిలర్ పుర్రె శ్రీధర్ ప్రెస్ క్లబ్ జెఎసి అధ్యక్షులు చింతకుంట సాయికుమార్, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ నాయకులు మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, తోపారపు సురేష్, కునారపు భూమేష్, యూత్ సభ్యులు లింగంపల్లి శంకర్, చింతకుంట రాజేష్ ,చిలుక సత్యానంద్ ,బద్దిన పల్లి ప్రశాంత్,కుంచాల ప్రవీణ్ ఆడెపు మనోజ్ భీమానాతి రాజు,మిట్టపల్లి శ్రీనాథ్, వాసాలరాం ప్రసాద్, పాలెపు నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జి-1 ఏరియా ఓసి-5

# రవాణాలో విజయ కేతనం






రామగుండం మార్చి 10 (ప్రజా ప్రతిభ)

ఆర్జి-× ఏరియా ఓసి-5 ప్రాజెక్ట్ నందు 2025-26 వార్షిక రవాణ లక్ష్య సాధనలో కేటాయించిన 32 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 32 లక్షల 7 వేల టన్నుల బొగ్గు రవాణా చేసి 100 శాతం బొగ్గు రవాణా సాధించినారు ఈ రికార్డును 20 రోజుల ముందుగానే నెలకొల్పిన సందర్భంగా ఆర్జి-1 ఏరియా జిఎం లలిత్ కుమార్, జిడికే, ఓసి-5 ప్రాజెక్ట్ ఉద్యోగులను, మహిళా ఉద్యోగులను, కాంట్రాక్టు కార్మికులు, సూపర్వైజర్లను అధికారులను, యూనియన్ ప్రతినిధులను అభినందించినారు ఈ అద్భుత విజయాలు ఆర్జి-× ఏరియాకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు ఈ విజయాలు స్ఫూర్తినిస్తాయని తెలిపారు ఇదే విధంగా ఈ ఆర్థిక సంవత్సారానికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను కూడా ఇదే స్ఫూర్తితో అధిగమించాలని జిఎం తెలిపారు

## ఆర్జి-1 ఏరియాలో

# సావిత్రిబాయి పూలే వర్ధంతి

రామగుండం మార్చి 10 (ప్రజా ప్రతిభ)

సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్జి-1 ఏరియా జిఎం కార్యాలయంలో నందు ఆర్జి-1 ఏరియా లో సావిత్రిబాయి పూలే వర్ధంతి ఈ కార్యక్రమానికి కె. చంద్రశేఖర్ ఎస్.ఓ.టు జిఎం ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడము జరిగినది ఈ సందర్భంగా ఎస్.ఓ.టు జీఎం మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణిగా సావిత్రి భాయి ఫులే ఆశయాలను కొనసాగించాలని ప్రసంగించడం జరిగింది ఈ కార్యక్రమంలో డి జిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎకౌంట్ ఆఫీసర్ మోహన్ రావు, సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి వి.దేవచారి ,ఫిట్ సెక్రటరి పల్లె అంజయ్య, , పర్సనల్ మేనేజర్, అధికారులు సౌమ్య, రాజన్న, వేణు, శ్రావణ్ కుమార్, హనుమంతరావు, జిఎం కార్యాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



# స్త్రీ,విద్య,సమానత్వం కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే

**వేములవాడ, ప్రతినిధి మార్చి 10 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ, భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేముల క్రాంతి జ్యోతి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహిళలు, దళితులు, శూద్రులు చదువు పొందకూడదని కఠినమైన సామాజిక ఆంక్షలు ఉన్న కాలంలో వాటన్నింటినీ చేదించి విద్య మాత్రమే ముక్తికి మార్గమని నిరూపించిన ధైర్య శాలి సావిత్రిబాయి పూలే అని, అణచివేత అవమానం అపహాస్యం వంటి ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ కూడా సమానత్వం మానవత్వం న్యాయం అనే విలువ కోసం ఆమె అలుపెరగకుండా పోరాడాలని సావిత్రిబాయి పూలే దృష్టిలో చదువు అనేది కుల లింగ వివక్ష నుండి విముక్తి పొందే ఆయుధం అని ఇలాంటి పోరాటాల ఫలితంగానే బాలికల విద్య దళితుల చదువు వితంతుల జీవితాల్లో వెలుగులు మొదలైంది అని సావిత్రిబాయి పూలే కేవలం బోధనకే పరిమితం కాలేదని, అనాధల వితంతువుల రోగుల సేవలోనూ పాల్గొని ఉపాధ్యాయ వృత్తికి మానవీయ విలువలను జోడించారని భారతీయ సమాజంలో అట్టడుగు వర్గాల జీవితాల్లో ప్రత్యక్షంగా సంస్కరణలు తీసుకొచ్చిన తొలి వ్యక్తిగా ఆమెను పరిశీలిస్తే సావిత్రిబాయి పూలే నిజమైన మొదటి సంస్కర్త అని సమాజం కోసం జీవించి సమాజం కోసం మరణించిన వ్యక్తి మాత్రమే అసలైన సంఘసంస్కర్త అవుతారని ప్రమాణానికి పూర్తిగా సరిపోయిన తొలి వ్యక్తి సావిత్రి భాయి పూలే నని ఆమె తన భర్త జ్యోతి బాపూలే తో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని, ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేనని పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కార్యని ఆమె 1897 లో ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ అదే వ్యాధితో



మరణించారని మహిళా విద్య, కుల వివక్ష నిర్మూలనకు ఆమె చేసిన సేవలను స్మరించుకుంటూ నేడు ఆమె చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్నారని శ్రీవిద్య సమానత్వం కోసం పోరాడిన క్రాంతి జ్యోతి, సావిత్రిబాయి పూలే ఆశయాలను స్మరించుకోవడం నేటి తరం బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దురిసేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి

## కలెక్టర్ గరీమ అగర్వాల్

**వేములవాడ, ప్రతినిధి మార్చి 10 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ప్రతి ప్రభుత్వ కార్యాలయం నిరుపయోగ వస్తువులు పరికరాలు తొలగించాలని కలెక్టర్ గారి ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం స్వచ్ఛత.. పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించగా కలెక్టర్ గరీమ అగర్వాల్ హాజరై తనిఖీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ లోని నీటి పారుదల శాఖ, ఈఈ పి ఆర్, ఆర్ అండ్ బి, బి సి సంక్షేమ శాఖ, డి టి సి పి ఓ, కార్మిక శాఖ, భూగర్భ శాఖ, డిఆర్డిఓ, మైనింగ్, సిపిఓ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, ఎక్సైజ్ విద్య శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పౌర సరఫరాల శాఖ, ఉపాధి కల్పన శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా పంచాయతీ ఆఫీస్, ట్రెజరీ శాఖ, ఏవో ఆఫీస్, డి పి ఆర్ ఓ, సంక్షేమ శాఖ, తదితర కార్యాలయాలను కలెక్టర్ గరీమ అగర్వాల్ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి తనిఖీ చేశారు. కార్యాలయాల్లోని వివిధ గదుల్లో ఉన్న ఫర్నిచర్, ఫైల్స్ రికార్డులు సామాగ్రి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరీమ అగర్వాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి.. ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా శాఖ కార్యాలయం మండలాలలోని కార్యాలయాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయంలోని ఫైలు, రిజిస్టర్లు, స్టోర్ రూమ్స్ సిద్ధం చేయాలని, నిబంధనల ప్రకారం భద్ర పరచాలని స్పష్టం చేశారు. అనవసరమైనవి తొలగించాలని సూచించారు. కార్యాలయం ఆవరణలోని నిరుపయోగ వస్తువులు ఎలక్ట్రానిక్ పరికరాలు తొలగించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న కుండీలలో మొక్కలు పెట్టాలని



కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో కలెక్టర్రేట్ ఏవో రామ్ రెడ్డి సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఉచితంగా బాలికలకు 100 సైకిళ్లు

## జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి









**మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మార్చ్ 10 (ప్రజా ప్రతిభ)**

మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా. బాలికలు చదువులో ముందుండి అన్నిరంగాలలో రాణించాలని అందుకు అవసరమైన సహాయ సహాకారం ప్రభుత్వం అందిస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఉచితంగా బాలికలకు 100 సైకిళ్లు అందించే కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బాలికలకు సైకిళ్ల ను పంపిణి చేసారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుతూ వంద శాతం హాజరు ఉన్న బాలికలకు మంజూరు చేసి, మంగళవారం 21 మంది విద్యార్దినులకు సైకిళ్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఎస్బిఐరీజినల్ మేనేజర్, డిఈఓ విజయ కుమారి, విద్యార్థనులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వాసికి దక్కిన అరుదైన గౌరవం

## పీఎచ్.డి డిగ్రీ పొందిన డా,,వంగ్యాల నవ్య

**ఎల్బీ.నగర్, మార్చి10(ప్రజా ప్రతిభ )**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శరణ్య గ్రీన్ హోమ్స్కు చెందిన డా. వంగాల నవ్యకు పీహెచ్.డి. డిగ్రీ ప్రదానం చేశారు . హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజేటిఎయూ ) సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో “మిర్చి (కాప్సికం అనుమ్ ఎల్ .) లో న్యూట్రియంట్ –డాపెడ్ కార్బన్ నానోడాట్స్ ద్వారా విత్తన నాణ్యత మెరుగుదల సాంకేతికత ప్రమాణీకరణ అనే అంశంపై నిర్వహించిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిఎచ్.డి ) డిగ్రీని ప్రదానం చేసింది.ఈ పరిశోధనను జగిత్యాల అగ్రికల్చరల్ కాలేజ్‌లోని డివిజన్ ఆఫ్ ప్లాంట్ సైన్సెస్‌కు చెందిన ప్రొఫెసర్ హెడ్ డా. పట్టా సుజాత మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు.విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన డా. నవ్య అండర్ గ్రాడ్యుయేషన్‌లో మెరిట్ స్కాలర్‌షిప్, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో మెరిట్ అవార్డు, అలాగే పీహెచ్.డి. చదువుతున్న సమయంలో యంగ్ రీసెర్చర్ అవార్డు అందుకున్నారు. అదనంగా ఇండో–జర్మన్ బైలాటరల్ సీడ్ డెవలప్‌మెంట్ కోఆపరేషన్ ప్రోగ్రామ్ కింద జర్మనీ, నెదర్లాండ్స్ దేశాలకు స్టూడెంట్



ఎక్స్‌పోజర్ విజిట్ చేసే అవకాశం కూడా పొందారు.డా. నవ్య సాధించిన ఈ ఘనత పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఉపాధ్యాయులు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# గ్లామర్ స్టూడియో డయూనిసెక్స్ సెలూన్ షాప్‌ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ మార్చ్ 10 (ప్రజా ప్రతిభ )ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి వాసులు నూతనంగా ఏర్పాటు చేసిన గ్లామర్ స్టూడియో డయూనిసెక్స్ సెలూన్ షాప్‌ను ముఖ్య అతిథిగా హాజరై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారుఈ కార్యక్రమంలో చీవీజ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, సిద్దనోల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్ణకు తరలిన విద్యుత్ కార్మికులు



**మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మార్చి 10 (ప్రజా ప్రతిభ)**

శామీర్ పేట: విద్యుత్ కార్మికులు మహాధారణకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మంగళవారం విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ శామీర్ పేట విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని అలియాబాద్ సెక్షన్, శామీర్ పేట సెక్షన్లలోని విద్యుత్ కార్మికులు శామీర్ పేట కట్ట మైసమ్మ ఆలయం వద్ద పూజల నిర్వహించి తరలి వెళ్లారు. విద్యుత్ యాజమాన్యం సమస్యలను పరిష్కరించే వరకు ఈ పోరాటమ ఆపేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ





**మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మార్చి 10 ( ప్రజాప్రతిభ)**

శామీర్ పేట : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేటకు చెందిన డాక్టర్ సాయి కృష్ణ- కనక దుర్గాదేవి దంపతులు, కుమారుడు పవన్ కృష్ణ, వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టగా శామీర్ పేట సెలబ్రిటీ లోని మంచి కట్ల రాములు-అనురాధ దంపతులు, కుమార్తె అనన్య లు 25 కిలోల బియ్యం అందజేశారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## సబ్సిడీపై వ్యవసాయ
# యాంత్రికరణ పనిముట్ల పంపిణీ



**మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మార్చి 10 (ప్రజా ప్రతిభ)**

శామీర్ పేట: సబ్సిడీపై వ్యవసాయ యాంత్రికరణ పనిముట్ల ను పంపిణీ చేశారు. మంగళవారం శామీర్ పేట మండలం అలియాబాద్ మున్సిపల్ లోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై నూతన పనిముట్లను అందజేశారు. రైతులు ఆధునిక వ్యవసాయం చేయాలనే ఉద్దేశంతో రోటవేటర్లు, స్ప్రేయర్లు, బేలర్స్ పనిముట్లను పంపిణీ చేశారు. అలాగే అట్మ (ఎటీఎంఏ) పథకం కింద వ్యవసాయ సాంకేతిక రైతులకు శిక్షణ నిర్వహించారు. ఇందులో రైతులకు మేలు రకం విత్తనాల ఎంపిక, యూరియా వాడటం, ఆధునిక వ్యవసాయం, యూరియా బుకింగ్ యాప్, వరి పంటలు చేయవలసిన మెలకువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ శిరీష కృష్ణారెడ్డి, జిల్లా ఆర్టిఏ సభ్యుడు జైపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మాలతి మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్షపతి, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ చంద్రకళ, ఏ డి ఏ వెంకట్రాంరెడ్డి, వ్యవసాయ అధికారి రమేష్, ఏఈవోలు రవికుమార్, సుధీర్ కుమార్, కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, జస్వంత్ రెడ్డి, దీపిక, హనుమాన్ దాస్, వనజ, మౌనిక, దీప, యమునా, వెంకటేష్, రైతులు కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, రవీందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, హరి శంకర్ గౌడ్, ఆనంద్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
## లద్నూర్ గ్రామ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు





**మద్దూరు మార్చి 10, ప్రజా ప్రతిభ/జాకబ్,**

పారిశుద్ధ్య గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు అన్నారు. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మండలంలోని లద్నూరు గ్రామంలో సర్పంచ్ రేణుక కనకరాజు, పాలక వర్గం అధ్వర్యంలో గ్రామంలోని రోడ్లు, మురికి కాలువలు శుభ్రం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామాన్ని గ్రామస్థుల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అందుకు అధికారులు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివకుమార్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సాలకాపూర్ లో సి.సి రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ భూమి పూజ



**మద్దూరు మార్చి10, ప్రజా ప్రతిభ/జాకబ్,**

మండలంలోని సలాఖపూర్ లో జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో ఈజిఎస్ లో రూ.15లక్షల నిధులతో చేపట్టిన సి సి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం గ్రామ సర్పంచ్ గడిపె మౌనిక అనిల్ కుమార్ గారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. గ్రామస్థుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ చెట్టె ఐలయ్య, మాజీ సర్పంచ్ వంగ భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు మౌనిక-శ్రీకాంత్, రాజు, ప్రసాద్, నిర్మల-బిక్షపతి,బాల్ రెడ్డి, సోనియా, చంద్రవ్వ, బి అర్ ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, మండల నాయకులు బియ్య రమేష్, కార్యదర్శి అశోక్, మాజీ వార్డు సభ్యులు గ్రామస్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ కుతుబ్షాహీ
# అలంగిర్ మస్జీద్‌లో రంజాన్ తోఫా పంపిణీ
### ముఖ్య అతిధి గా తోటకూర వజేష్ యాదవ్







**మేడిపల్లి, మార్చి 10,(ప్రజా ప్రతిభ): శంకర్ చారి:**

– రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం "ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకాన్ని అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ కుతుబ్ షాహీ అలంగీర్ మసీదులో "ఈద్ కా తోఫా" పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, హజ్ కమిటీ సభ్యులు ముజీబ్ హాజరై అర్హులైన కుటుంబాలకు రంజాన్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ నెల అనేది ఉపవాసం, ఆత్మ నియంత్రణ, దానం మరియు సోదరభావానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన కాలమని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సంక్షేమం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రంజాన్ సందర్భంగా పేద మరియు అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా రంజాన్ నెలలో మసీదుల్లో నిర్వహించే ఇఫ్తార్ విందుల కోసం డివిజన్కు ఒక మసీదుకు ?1 లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సహాయంతో మసీదుల్లో సామూహిక ఇఫ్తార్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సోదరభావం మరింత బలపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, సీసా వెంకటేష్ గౌడ్, భుఖ్య సుమన్, బొమ్మక్ కళ్యాణ్, చీరాల నరసింహ, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి హరినాద్ రెడ్డి, మసీదు వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ యాకూబ్, మాజీ ప్రెసిడెంట్ మొహమ్మద్ తాజుద్దీన్, మొహమ్మద్ సమీ, మొహమ్మద్ ఖాదర్, ముస్తాక్, అబ్దుల్ హమీద్, మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# గుర్తింపు లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్చకండి
## రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్

**రాజేంద్రనగర్ ప్రతినిధి: మార్చి 10,(ప్రజా ప్రతిభ)**



గుర్తింపు లేని పాఠశాలల్లో తమ పిల్లల(విద్యార్థుల)ను చేర్పోద్దని రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. రాజేంద్రనగర్ మండల పరిధిలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సరైన అనుమతులు లేకుండా మరియు తప్పుడు ప్రచారం ద్వారా తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తూ విద్యాసంస్థలను నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ దృష్టికి వచ్చిందని మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తెలిపారు. ప్రత్యేకంగా రిసోనాన్స్ స్కూల్, శ్రీవిద్య స్కూల్, షీన్ ఇస్లామిక్ స్కూల్,ఇన్ సైట్ ఇంటర్నేషనల్ స్కూల్ (ఈపాఠశాలలు)సరైన ప్రభుత్వాన్ని అనుమతులు లేకుండా తప్పుడు సమాచారం చేస్తూ ప్రవేశాలు తీసుకుంటున్నట్లు విద్యాశాఖ గుర్తించిందన్నారు. కొన్ని పాఠశాలలు తమ పాఠశాల సిబీఎస్ఈ బోర్డు కు అనుబంధం ఉందని లేదా సిబీఎస్ఈ కరీకులం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తున్నాయన్నారు. అయితే రాజేంద్రనగర్ మండలంలో ప్రస్తుతం మాత్రమే 12 సిబీఎస్ఈ బోర్డు నుంచి అనుమతులు పొందిన పాఠశాలలు ఉన్నాయన్నారు. మిగిలిన పాఠశాలలు స్టేట్ సిలబస్ ప్రకారం మాత్రమే నడుస్తున్నాయని ఎంఈఓ తెలిపారు. అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను పై పేర్కొన్న అనధికారిక పాఠశాలల్లో చేర్చకూడదని విజ్ఞప్తి చేశారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ అనుమతి పొందిన పాఠశాలలలో మాత్రమే ప్రవేశాలు చేయించాలని ఆయన కోరారు. రాజేంద్రనగర్ మండలంలో ఉన్న అధికారిక సిబిఎస్ఈ పాఠశాలల జాబితా ఈ ప్రకటనకు అనుబంధంగా జత చేయబడిందని తెలియజేశారు. విద్యాశాఖకు సహకరించి, సరైన అనుమతులు లేని పాఠశాలలపై సమాచారం అందించాలని తల్లిదండ్రులు మరియు ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ మండల పరిధిలోని సీబీఎస్ఈ బోర్డు నుంచి అనుమతి పొందిన పాఠశాలల్లో 1.భారతీయ విద్యా భవన్ విద్యాశ్రయం,2.ఓలీమౌంట్ గ్లోబల్ స్కూల్, 3.మహేష్ విద్యా భవన్,4. బ్రిగెడు పబ్లిక్ స్కూల్,5. ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ,6 ఇడిఫై వరల్డ్ స్కూల్, 7. లోటస్ నేషనల్ స్కూల్, 8.గేట్ వే ఇంటర్నేషనల్ స్కూల్ సోలి టైర్ గ్లోబల్ స్కూల్ (ఉప్పరపల్లి),9.గ్రీన్ విచ్ అకాడమీ 10. కేమ్ బ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, 11. సోలి టైర్ గ్లోబల్ స్కూల్ (కాటేదాన్),12.కేంద్రీయ విద్యాలయాలకు మాత్రమే సీబీఎస్ఈ అనుమతి ఉందని ఎంఈఓ తెలిపారు. కనుక విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అనుమతులు ఉన్న పాఠశాలల్లో మాత్రమే చేర్పించాలని ఆయన సూచించారు.

## నరసయ్య పల్లి ఉన్నత పాఠశాల
# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించిన సర్పంచ్

**మద్దూరు మార్చి10, ప్రజా ప్రతిభ/జాకబ్,**



మండలంలోని నర్సాయపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుంకరి రాజేశం ఆధ్వర్యంలో నర్సాయపల్లి సర్పంచ్ శనిగరం సత్యనారాయణ చేతుల మీదుగా పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం పాఠశాల ఆవరణలో వారికి అవసరమైన ప్యాడ్స్ మరియు పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని కష్టపడితే ఫలితం కచ్చితంగా వస్తుందని కావున విద్యార్థినీ విద్యార్థులు మంచిగా చదువుకొని జిల్లా మరియు మండల స్థాయిలో మన పాఠశాలను ముందంజలో ఉంచాలని కోరుతూ పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన వారికి 5555 రూపాయల నగదు బహుమతిని, శ్రీద్వితీయ స్థానం పొందిన వారికి 2555 రూపాయల నగదు బహుమతి ప్రకటించారు. అలాగే మీకు భవిష్యత్తులో ఉన్నత చదువుల కొరకు ఎలాంటి సహాయాన్ని అయినా అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుంకర రాజేశం పాఠశాల అభివృద్ధికి చేదోడువాదోడుగా ఉంటున్న సర్పంచుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ మంతెన భరత్ రెడ్డి మరియు వార్డు సభ్యులు రాగుల బాల్ నర్సయ్య, ఉపాధ్యాయులు ఆంజనేయులు,నరసింహులు, రత్నమాల, సుభాషిని, మరియు రజనీకాంత్ గ్రామ యూత్ సభ్యులు రామకృష్ణ,శశిధర్ రెడ్డి ,పాండు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి
# టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
### బైరాన్ పల్లి సర్పంచ్ బర్మా రాజమల్లయ్య

**మద్దూరు మార్చి10, ప్రజా ప్రతిభ/జాకబ్,**

మండలంలోని బైరాన్‌పల్లి గ్రామ పరిధిలోని ప్రాథమిక పశువైద్య కేంద్రం వేదికగా మంగళవారం 8వ విడత గాలికుంటు వ్యాధి (ఎఫ్ ఎం డి) నివారణ టీకాల కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. పశువైద్య సహాయ శస్త్రచికిత్సకులు డాక్టర్ సాజిద్ అలీ పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి టీకాల పంపిణీని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాజిద్ అలీ మాట్లాడుతూ పశువులలో సంభవించే గాలికుంటు వ్యాధి వల్ల పశుపోషకులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని, దానిని అరికట్టేందుకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈటీకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలోని పశువులన్నింటికీ వంద శాతం టీకాలు వేసేలా ప్రణాళిక రూపొందించామని ఆయన తెలిపారు. సర్పంచ్ రాజమల్లయ్య మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పశువైద్యుల సూచనలు పాటిస్తూ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధులు, వార్డు మెంబర్ రమేష్, పశువైద్య కేంద్ర సిబ్బందితో పాటు గోపాల మిత్రలు ఆంజనేయులు, దాసరి పురిషోత్తం, సంజీవరెడ్డి, రమేష్ రాములు మరియు స్థానిక రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా టి వై ఆర్ ఫౌండేషన్
# చైర్మన్ టి రాజు జన్మదిన వేడుకలు

**మహంకాళి అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు**

**ప్రభుత్వ దవాఖానలో బ్రెడ్ పండ్లు పంపిణీ**





గజ్వేల్ నియోజకవర్గం, మార్చి 10 (ప్రజా ప్రతిభ):

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మంగళవారం టి వై ఆర్ ఫౌండేషన్ చైర్మన్ టి రాజు జన్మదినం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,టి రాజు అభిమానులు బారీ కేట్ కటింగ్ చేసి,ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గజ్వేల్ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ ప్రవీణ్,సామాజిక కార్యకర్త సాదిక్ పాషా,సీనియర్ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సేవకుడు స్వార్థం లేని నాయకుడు,టి వై ఎస్ ఫౌండేషన్ చైర్మన్ టి రాజు అని,నిరుపేదలకు అండగా ఉంటూ,వివిధ ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటు చేసి,బుక్స్,పెన్నులు, అందజేస్తూ,గజ్వేల్ పట్టణంలో తన స్వంత భవనంలో అధునాతన లైబ్రరీ ఏర్పాటు చేసి విద్యార్థులకు, ఉద్యోగస్తులకు అండగా నిలుస్తూ,వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న టి రాజు జన్మదినం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు

## నాచారం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ
# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న అయిత సత్యనారాయణ

గజ్వేల్ నియోజకవర్గం, మార్చి 10 (ప్రజా ప్రతిభ):

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు మంగళవారం నాచారం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం తో అందరూ బాగుండాలని కోరుకుంటూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం కోసం దాతలు విరాళం అందజేశారు అని వాటిని ఈ ఓ రంగాచారి కి అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో నరేందర్,సుధాకర్,సంతోష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడలో ఘనంగా
# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మెర్సీ రాణికి “నేషనల్ ఉమెన్స్ ఎక్సలెంట్ -- మహిళా కీర్తి రత్న అవార్డు”**

**చిన్నారి సమీక్షకు కీర్తిరత్న అవార్డు ప్రదానం**





మంచిర్యాల బ్యూరో మార్చ్ 10 (ప్రజా ప్రతిభ)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీశ్రీ కళావేదిక ఉమెన్స్ ఫోరం ఆధ్వర్యంలో విజయవాడలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ మహాత్మా గాంధీ రోడ్‌లో బెంజ్ సర్కిల్ సమీపంలోని సార్వతీత గ్రంథాలయంలో జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వివిధ రంగాల్లో విశిష్టంగా రాణిస్తున్న సుమారు 400 మంది మహిళలను గుర్తించి లి“నేషనల్ ఉమెన్స్ ఎక్సలెంట్ -- మహిళా కీర్తి రత్న అవార్డు 2026”లిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్పర్సన్ మెర్సీ రాణికి నేషనల్ ఉమెన్స్ ఎక్సలెంట్ 2026 మహిళా కీర్తి రత్న అవార్డు ప్రదానం చేశారు. అలాగే చిన్నారి సమీక్షకు కూడా కీర్తిరత్న అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక చైర్పర్సన్ కత్తిమండ ప్రతాప్ మాట్లాడుతూ మహిళలు నేటి సమాజంలో అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తూ దేశాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి, కట్ల భాగ్యలక్ష్మి, జాతీయ అధ్యక్షులు డా. పార్థసారథి, భూషణం, ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సపల్లి హారిక చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. అవార్డు అందుకున్న అనంతరం మెర్సీ రాణి మాట్లాడుతూ తాను అందుకున్న ఈ గౌరవానికి శ్రీశ్రీ కళావేదిక చైర్పర్సన్ కత్తిమండ ప్రతాప్‌తో పాటు విజయవాడ జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మహిళల సాధికారత కోసం మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

# రామకృష్ణాపూర్‌లో కార్మిక సంఘం పోస్టర్ల విడుదల

**- మార్చి 16న కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపు**

మంచిర్యాల బ్యూరో మార్చి 10 (ప్రజా ప్రతిభ)

సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్ సి సి డబ్ల్యూ యూ – ఐ ఎఫ్ టీ యూ ) ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయం వద్ద మంగళవారం పోస్టర్లను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ పోస్టర్లను విడుదల చేసి, మార్చి 16న మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ముట్టడికి కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్–సీసీడబ్ల్యూయూ–ఐఎఫ్‌టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో అమలులో ఉన్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్, వేతనాల కోడ్, పని భద్రత పని పరిస్థితుల కోడ్, సామాజిక భద్రత కోడ్ వంటి చట్టాలను అమలు చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తోందని తెలిపారు. ఈ కోడ్‌ల వల్ల కార్మికులు తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించి, కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం, సమ్మె చేసే హక్కు సంఘాలు ఏర్పాటు చేసే హక్కులను పరిమితం చేయడం ఈ చట్టాల ప్రధాన ఉద్దేశమని ఆరోపించారు. కొత్త విధానాల ప్రకారం పరిశ్రమలను ఎప్పుడైనా మూసివేయడం, కార్మికులను తొలగించడం సులభం అవుతుందని, మహిళలను రాత్రి పూట డ్యూటీలకు పంపే అవకాశాలు కూడా కల్పించబడుతున్నాయని చెప్పారు. అలాగే 8 గంటల పని సమయాన్ని 10 లేదా 12 గంటల వరకు పెంచే అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఫిక్స్డ్ టర్మ్, టైమ్‌బౌండ్ ఎంప్లాయ్‌మెంట్ విధానాలను ప్రవేశపెట్టి శాశ్వత ఉద్యోగాల అవకాశాలు తగ్గించే పరిస్థితి ఏర్పడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు కార్మిక సంఘాలు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తాయని బ్రహ్మానందం హెచ్చరించారు. మార్చి 16న మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్జి మల్లేష్, నడిగోట శంకర్, రామస్వామి, ముత్యాల వెంకటేష్, అప్పారావు, నాగరాజు శంకర్, రాణి, నరసమ్మ, లక్ష్మి, ఉమా తదితరులు పాల్గొన్నారు.



# సాలకాపూర్ అంగన్వాడి కేంద్రంలో టీచర్స్ డే



మద్దూరు మార్చి10, ప్రజా ప్రతిభ/జాకబ్,

మండలంలోని సాలకాపూర్ గ్రామంలోనీ అంగన్వాడి టిచర్ గడిపే సరోజ అధ్వర్యంలో మంగళవారం టీచర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు టీచర్స్ గా వ్యవహరించి చక్కని ప్రతిభ కనబరిచారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సోనియా, ఏ ఎన్ ఏం కవిత, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం,తల్లులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చేర్యాల ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ హమీద్



చేర్యాల మార్చి 10 ప్రజా ప్రతిభ

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యక్రమం లో భాగంగా, మంగళవారం రోజు అదనపు కలెక్టర్ హమీద్ చేర్యాల మండలం ఆకునూరు గ్రామం తో పాటు, చేర్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది.

ఈ సందర్భంగా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమపథకాల అమలు, పారిశుధ్యం మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు. సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఆదేశాలు జారీ చేశారు గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# చేర్యాలలో రెండు చోట్ల చోరీ




చేర్యాల మార్చి 10 ప్రజా ప్రతిభ

చేర్యాల పట్టణ కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రెండు చోట్ల చోరీ చేసి సెల్ఫోన్లో ఇతర సామాగ్రి దొంగిలించినట్టు సమాచారం చేర్యాల భాస్కర్ మొబైల్ షాప్ లో సెల్ ఫోన్లు ఇతర సామాగ్రి అదే విధంగా కొత్త బస్టాండ్ వద్ద ఒక ఇంట్లో చోరీకి పాల్పడ్డట్టు తెలిసింది మంగళవారం ఉదయం స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు

## సాఫ్ట్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో
# సర్టిఫికెట్ అందుకున్న తాడి సుభాష్

గజ్వేల్ నియోజకవర్గం, మార్చి 10 (ప్రజా ప్రతిభ):

హైదరాబాద్ లో సాఫ్ట్ మీడియా అకాడమీ అఫిలియేటెడ్ విత్ సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జరిగిన స్క్రిప్ట్ రైటింగ్ వర్క్ షాప్ ముగింపు కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపల్ తాడి సుభాష్ సర్టిఫికెట్ అందుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్లోబల్ డైరెక్టర్ రాజమౌళి తండ్రి లెజెండరీ సినిమా రచయిత విజయేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకోవడం సంతోషంగా ఉందని,ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో షార్ట్ మీడియా చైర్మన్ పుష్ప రెడ్డి, తెలుగు యూనివర్సిటీ డి ఎన్ నటరాజన్ మూర్తి,సినీనటులు కాశీ విశ్వనాథ్, డైలాగ్ రైటర్ రాజా, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సలహాదారు సభ్యులు డాక్టర్ ఖాజా పాషా, తదితరులు పాల్గొన్నారు.



https://prajapratibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
బుధవారం
11 మార్చి 2026

# విద్యార్థులే ఉపాధ్యాయులైనవేల

## జగదేవపూర్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**గజ్వేల్ నియోజకవర్గం, మార్చి 10 (ప్రజా ప్రతిభ):**

జగదేవపూర్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులందరు మంగళవారం రోజు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.స్వయం పరిపాలన దినోత్సవంలో సమీరా ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించగా,తమన్ జిల్లా కలెక్టర్ గా,కె.గౌతమ్ డీఈవో గా,జబేర్ ఎంఈఓగా వ్యవహారించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వారి పాత్రలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వారిలో ఉన్నటువంటి నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ సైదులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్ రావు,ఉపాధ్యాయులు షకీరా బేగం,పృధ్వి,రాజేశ్వరి,సునీత,ఐఇఆర్పి కరుణాకర్,ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు సరస్వతి,మౌనిక,ఏఏపీసి చైర్మన్ శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు నారెడ్డి మోహన్ రెడ్డి గారి మృతి పట్ల షబ్బీర్ అలీ సంతాపం...

**కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 10 ( ప్రజా ప్రతిభ ):**



రామారెడ్డి మాజీ జెడ్పిటిసి, పోసానిపేట వాస్తవ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నమ్మకమైన సీనియర్ నాయకులు నారెడ్డి మోహన్ రెడ్డి గారు రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత బాధాకరమని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఆవేదన వ్యక్తం చేశారు.?ఈ దురదృష్టకర వార్త తెలిసిన వెంటనే షబ్బీర్ అలీ గారు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మోహన్ రెడ్డి గారితో ఉన్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, పార్టీకి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.?"మోహన్ రెడ్డి గారి మరణం కాంగ్రెస్ పార్టీకి, వ్యక్తిగతంగా నాకు తీరని లోటు. నిరంతరం ప్రజల కోసం పరితపించే గొప్ప నాయకుడిని మనం కోల్పోయాము. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానుమోహన్ రెడ్డి గారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో దైవం ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.

# క్రీడలతో ప్రపంచవ్యాప్త గుర్తింపు

## జిల్లాస్థాయిక్రికెట్ పోటీలను ప్రారంభించి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**మహబూబునగర్ ప్రతినిధి/ రవిశంకర్ మార్చి 10 (ప్రజా ప్రతిభ)**

వనపర్తి మండలం చిమనగుంట పల్లి గ్రామంలో ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వివేకనంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలను మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు ఉన్నత చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారిస్తే ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని వారు పేర్కొన్నారు.జిల్లా క్రికెట్ క్రీడా పోటీలలో 32 జట్లు పాల్గొంటున్నాయని క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సమానమని ఎవరు ఎలాంటి నిరుత్సాహానికి గురి కాకుండా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మండలం మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య శివ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల ప్రభుత్వాస్పత్రి స్థాయి వంద పడకలకు పెంపు

**జడ్చర్ల ప్రతినిధి మార్చ్ 10, ప్రజా ప్రతిభ**



OFFICE OF THE COMMISSIONER, TELANGANA VAIDYA VIDHANA PARISHAD, HYDERABAD

U.O. Note No.668/PLG-II/2014 Dated:09 .03.2026

Sub: TVVP – IHFMS - Revised RBS (Reckonable Bed Strength) for certain hospitals for the financial year 2025-26 –Communicated – Reg.

Ref:
1. U.O. Note No.668/PLG-II/2024, Dt:14.07.2025.
2. Rc.N Spl/Plg/SDHH/MBNR/2026, Dt:30.11.2025 of the Superintendent, DHQs, Mahabubnagar District.
3. Rc.No.225/PLG/SDHH/WNPY/2026, Dt:27.01.2026 of the Superintendent, DHQs, Wanaparthy District.
4. Rc. No. MIS/Spl/DHH-JGL/2026, Dt:05.02.2026 of the Superintendent, DHQs, Jagitial District.
5. Note No.435/MIS/TVVP/2025, Dt:05.01.2026 of MIS section of this office.

&&&&&

In continuation to this office U.O. Note reference 1st cited, as per the request of the Superintendent, DHQs, concerned districts vide reference 2nd to 4th cited, and also as per the revised actual BOR furnished by the MIS section of this office vide reference 5th cited, the revised RBS (Reckonable Bed Strength) of following hospitals for the financial year 2025-26 is communicated for taking further action.

| S. No. | Name of the Hospital | District | Functional Beds | Earlier BOR furnished by MIS | Earlier permitted RBS | Revised BOR | Eligible RBS |
|---|---|---|---|---|---|---|---|
| 1. | AH Badepally | Mahabubnagar | 100 | 41 | 50 | 98 | 100 |
| 2. | CHC Balanagar | Mahabubnagar | 30 | 0 | 23 | 91 | 30 |
| 3. | CHC Veepanagandla | Wanaparthy | 30 | 73 | 23 | 72 | 23 ( remains same) |
| 4. | CHC Athmakur | Wanaparthy | 30 | 66 | 23 | 81 | 30 |
| 5. | CHC Dharmapuri | Jagitial | 30 | 10 | 15 | 149 | 45 |
| 6. | DH Mulugu | Mulugu | 100 | 95 | 100 | 147 | 147 |

Sd/- Dr.J.Ajaya Kumar
Commissioner

To
The Finance Officer, TVVP, Hyderabad.
The Superintendent, DHQs, Mahabubnagar, Wanaparthy, Jagitial and Mulugu Districts.
Spare.

// Attested//
Civil Surgeon Specialist

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం జడ్చర్ల ప్రభుత్వాస్పత్రి స్థాయి వంద పడకలకు పెంపు.గతంలో 100 నుంచి 50 పడకలకు స్థాయి తగ్గింపు.తాజాగా మళ్లీ 100 పడకల స్థాయి పెంచుతూ ఉత్తర్వులు.బాలానగర్ ఆస్పత్రిలో పడకల సంఖ్య 23 నుంచి 30 కి పెంపు.ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి.జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో పడకల సంఖ్యను 50 నుంచి 100 కు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. గతంలో జడ్చర్ల ఆస్పత్రిలోని పడకల సంఖ్యను 50 కు తగ్గిస్తూ గత ఏడాదిలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. అయితే పడకల సంఖ్యను తగ్గించిన కారణంగా ఆమేరకు ఆస్పత్రికి కేటాయించే సిబ్బంది, సౌకర్యాలు కూడా తగ్గిపోతాయని ప్రజల్లో ఆందోళన వ్యక్తమైన నేపథ్యంలో ఈ విషయాన్ని తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. దీంతో ప్రభుత్వం జడ్చర్ల (బాదేపల్లి) ఆస్పత్రిలో పడకల సంఖ్యను 50 నుంచి 100 కు పెంచుతూ వైద్యవిధాన పరిషత్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని వివరించారు. దీంతో జడ్చర్ల ఆస్పత్రికి వంద పడకల ఆస్పత్రికి వచ్చే అన్ని సౌకర్యాలు లభిస్తాయని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే బాలానగర్ సీహెచ్ సీ లో పడకల సంఖ్యను గతంలో 30 నుంచి 23 కు తగ్గించగా దీన్ని కూడా మళ్లీ 30 పడకలకు పెంచుతూ ప్రభుత్వం వైద్యవిధాన పరిషత్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

# విశారదన్ మహారాజ్ అరెస్టుపై తీవ్ర నిరసనలు

## "ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే" -- డీఎస్పీ నాయకులు

**మంచిర్యాల బ్యూరో మార్చి 10 (ప్రజా ప్రతిభ)**

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) అధ్యక్షుడు, బీసీ--ఎస్సీ--ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డా. విశారదన్ మహారాజ్‌ను పోలీసులు తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని డీఎస్పీ నాయకులు తీవ్రంగా ఖండించారు.మార్చి 10 తెల్లవారుజామున పోలీసులు విశారదన్ మహారాజ్‌ను బలవంతంగా అదుపులోకి తీసుకుని రహస్యంగా తరలించారని తెలిపారు. ఈ చర్యను మందమర్రి గడ్డ సాక్షిగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని జిల్లా నాయకులు నందిపాటి రాజు, మాదాసు రాజు పేర్కొన్నారు.వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల పక్షాన పోరాడుతున్న నాయకుడిని ఈ విధంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు అన్నారు. ప్రజల కోసం పోరాడుతున్న నాయకుడిని తెల్లవారుజామున అరెస్టు చేయాల్సిన అవసరం పోలీసులకు ఎందుకు వచ్చిందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విశారదన్ మహారాజ్‌ను ఎక్కడ ఉంచారో వెంటనే వెల్లడించి, ఆయన క్షేమ సమాచారం ప్రజలకు తెలియజేయాలని కోరారు.లాఠీలతో ఉద్యమాలను ఆపలేరని, జైలు గోడలతో బహుజన విప్లవాన్ని అణచలేరని నాయకులు హెచ్చరించారు.డీఎస్పీ నేతల డిమాండ్లుడా. విశారదన్ మహారాజ్‌ను వెంటనే బేషరతుగా విడుదల చేయాలి.వెలుగుమట్లలో కూల్చివేసిన బాధితుల ఇళ్లను అదే స్థలంలో తిరిగి నిర్మించి ఇవ్వాలి.పేదలపై ఉక్కుపాదం మోపుతున్న



నిరంకుశ ధోరణిని ప్రభుత్వం మానుకోవాలి.విశారదన్ మహారాజ్ అరెస్టుకు నిరసనగా మందమర్రి పట్టణం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని డీఎస్పీ, జేఏసీ శ్రేణులకు నాయకులు పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల గొంతుకను నొక్కివేయాలనే ప్రయత్నం చేస్తే మందమర్రి గడ్డ తిరగబడటం ఖాయమని హెచ్చరించారు.విశారదన్ మహారాజ్‌ను వెంటనే విడుదల చేయాలని, వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని డీఎస్పీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గ్రామీణ శిబిరానికి వెళ్ళిన సోషల్ వర్క్ విద్యార్థులు..

**కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 10 (ప్రజా ప్రతిభ):**

భిక్కనూరు సౌత్ క్యాంపస్ కు చెందిన సోషల్ వర్క్ విద్యార్థులు గ్రామీణ శిక్షణ శిబిరానికి తరలి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా॥ సుధాకర్ గౌడ్ జెండా ఊపి ఈ శిబిరాన్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ వర్క్ విద్యార్థులు గ్రామీణ శిబిరాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయం అని కొనియాడారు. బీబీపేట్ మండలం యాడారం గ్రామంలో ఈ నెల 11 వ తేదీ నుంచి 13 వ తేదీ వరకు మూడు రోజుల పాటు శిబిరం నిర్వహించనున్నట్లు సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ హెచ్. ఓ.డి. డా.అంజయ్య చెప్పారు .అక్కడ మూడు రోజుల పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి, బాయ్స్ హాస్టల్ వార్డెన్ డా. యాలాద్రి అధ్యాపకులు డా.నర్సయ్య, డా. రమాదేవి, డా.సంతోష్ గౌడ్ మరియు ఇతర అధ్యాపక బృంధం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, ప్రగతి వైపు అడుగులు వేస్తుంది

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

## ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర ప్రతినిధి, మార్చి 10 (ప్రజా ప్రతిభ )**



99రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజలు ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గం పరిధిలో ని భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజా ప్రభుత్వం ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు తదితర ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ గా 5 దశల్లో 5 ప్రత్యేక కార్యక్రమాలు 99 రోజులు జరుగుతాయని తెలిపారు.ఏప్రిల్2 గ్రామసభలు, గ్రామస్థాయి కార్యక్రమాలుఏప్రిల్ 16 మండల స్థాయి కార్యక్రమాలుమే 2 నియోజకవర్గస్థాయి కార్యక్రమాలుమే 22 జిల్లాస్థాయి కార్యక్రమాలు జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశుభ్రత, ఆరోగ్యం, యువత, క్రీడలు విద్య,పిల్లల భద్రత, డ్రగ్స్ కు అడ్డుకట్ట, రైతు సంక్షేమం, వ్యవసాయం,మహిళలు, పర్యావరణం వంటి కీలక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ప్రగతి వైపు అడుగులు వేస్తుందని అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాలనీలు, వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి పౌరుడు కూడా పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.



# వనపర్తిలో విద్యుత్తు సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## 3 కోట్లు 50 లక్షలతో అదనపు నియంత్రికల ఏర్పాటు

## వనపర్తి పట్టణానికి అదనంగా 13 యాంత్రికల ఏర్పాటు

## జిల్లా మొత్తంలో 250 నియంత్రికలు ఏర్పాటు

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి వెల్లడి

**మహబూబ్ నగర్ ప్రతినిధి/రవిశంకర్ మార్చి 10 (ప్రజా ప్రతిభ)**

వనపర్తి పట్టణంలో వేసవికాలం దృష్ట్యా విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఇబ్బంది లేకుండా పట్టణంలోని 23వ వార్డులో ఏర్పాటు చేసిన నూతన నియంత్రికను ప్రారంభించిన ఎమ్మెల్యే వేసవిలో విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని లో వోల్టేజ్, ఓవర్ లోడ్ సమస్యలను తగ్గించేందుకు వనపర్తి జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.మూడు కోట్ల 50 లక్షల రూపాయలతో వనపర్తి జిల్లా వ్యాప్తంగా 250 నియంత్రికలను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు.ఇందులో 13 నియంత్రికలను వనపర్తి పట్టణంలోనే ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.వేసవిలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండడం వలన ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని అందుకు అనుగుణంగానే ఈ నియంత్రికల ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు, విద్యుత్ శాఖ అధికారులు సూపరిడెంట్ ఆఫ్ ఇంజనీర్ తిరుపతిరావు, డి ఈ శ్రీనివాస్, ఏడి శ్రీనివాస్, సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్లోబల్ బ్రాండ్‌గా ఇప్పపూల సారాను తయారు చేయాలి

## తెలంగాణా సాంప్రదాయక సారాగా గుర్తించాలి.జడ్చర్ల ఎమ్మెల్యే

**జడ్చర్ల ప్రతినిధి మార్చ్ 10, ప్రజా ప్రతిభ**



మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం గ్లోబల్ బ్రాండ్ గా ఇప్పపూల సారాను తయారు చేయాలి.తెలంగాణా సాంప్రదాయక సారాగా గుర్తించాలి.5 వేల ఏళ్ల నుంచే దేశంలో ఇప్పసారా ఉంది.ఇప్పసారాతో రాష్ట్రానికీ గిరిజనులకు ఆదాయం.ఇప్పసారా సేవనంతో ఆరోగ్యం.రసాయనాలతో తయారు చేసే సారాకు నేను వ్యతిరేకం.ఇప్పసారా విషయంగా అసెంబ్లీలో మాట్లాడుతా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.రసాయనాలు ఉపయోగించి తయారు చేసే కల్తీ సారా గురించి తాను మాట్లాడటం లేదని, అడవుల్లో సహజంగా దొరికే ఇప్పపూలతో తయారు చేసే సారాను ప్రమోట్ చేయాలని మాత్రమే కోరుతున్నానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. ఇప్పపూలతో తయారు చేసే సారాతో తెలంగాణ బ్రాండ్ ను క్రియేట్ చేయాలని, తద్వారా అటు ప్రభుత్వానికీ ఇటు ఆదివాసీ, గిరిజనులకు కూడా భారీ ఎత్తున ఆదాయం వచ్చేలా చూడాలని తాను ప్రభుత్వాన్ని కోరనున్నామని తెలిపారు. ఇప్పపూల సారా అనేది తన వ్యక్తిగత ఆలోచన అని, కేవలం తాను గిరిజనుల కోసమే దీని గురించి అసెంబ్లీలో మాట్లాడాలని నిర్ణయించుకున్నానని వివరించారు.జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం క్రిక్కిరిసిన విలేఖరుల సమావేశంలో అనిరుధ్ రెడ్డి తాను సారాపై చేసిన వాఖ్యలకు వివరణ ఇచ్చారు. ఇప్పపూలతో సారా తయారు చేయడం అనేది 5వేల ఏళ్ల క్రితం నుంచే మన దేశంలో ఉందని, అయితే బ్రిటీష్ వాళ్లు మన దేశానికి వచ్చిన తర్వాత వారు తయారు చేసే మద్యాన్ని అమ్ముకోవడానికి ఇప్పసారా తయారీని బంద్ చేయించారని చెప్పారు. గతంలో ఇప్పసారా తాగిన వాళ్లు 115 ఏళ్ల వరకూ బతికే వారని, అయితే ఇప్పుడు తాగుతున్న మద్యం కారణంగా 60 ఏళ్లకే మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయం గురించి తాను ఎంతో పరిశోధన చేసిన తర్వాతనే ఈ విషయాలపై మాట్లాడుతున్నానని తెలిపారు. విదేశాల్లో మన ఇప్పపూల తరహాలోనే తయారు చేసి టకీలా అనే సారా ద్వారా దాన్ని తయారు చేసే దేశం లక్ష కోట్ల ఆదాయాన్ని సంపాదిస్తోందని, అలాగే చైనా, జపాన్ లు కూడా తమ సాంప్రదాయపు మద్యాన్ని తయారు చేసి ప్రపంచ వ్యాప్తంగా అమ్ముతున్నాయని అన్నారు. అదే విధంగా సాంప్రదాయకమైన ఇప్పసారా ను కూడా తెలంగాణ రాష్ట్రంలో ప్రమోట్ చేయడం ద్వారా మన రాష్ట్రానికి కూడా లక్ష కోట్ల ఆదాయాన్ని సంపాదించి పెట్టాలని, దాని ద్వారా ఆదివాసీ, గిరిజనులు కూడా ప్రతి యేటా లక్షల రుపాయల ఆదాయాన్ని సంపాదించుకోవాలన్నదే తన లక్ష్యమని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని నల్లమల తో సహా అటవీ ప్రాంతాల్లో ఇప్పపూలు విస్తారంగా లభిస్తాయని వాటిని సేకరించడం ద్వారా ఆదివాసీ బిడ్డలకు ఉపాధి లభిస్తుందన్నారు. ఇప్పసారాకు ప్రపంచ వ్యాప్తంగా ఒక గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్ ను తీసుకురావాలన్నదే తన ఆలోచన అని అనిరుధ్ రెడ్డి చెప్పారు. అయితే రసాయనాలు ఉపయోగించి తయారు చేసే కల్తీ సారా గురించి తాను మాట్లాడటం లేదని ఆయన స్పష్టం చేసారు. చీఫ్ లిక్కర్ గురించి కూడా మాట్లాడబోనన్నారు. బెల్టుషాపులను అరికట్టడంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయని, తాను కూడా గతంలో తన నియోజకవర్గంలో వాటిని పూర్తిగా అరికడతానని హామీ ఇచ్చానని, అయితే నిబంధనల ప్రకారంగా 7 బాటిళ్ల కంటే తక్కువ మద్యం ఉన్నప్పుడు వాటిని పట్టుకొని కేసు చేయడం సాధ్యం కాదని చెప్పారు. ఈ లొసుగు ఆధారంగా బెల్టుషాపుల్లో 6 బాటిళ్ల కంటే తక్కువ మద్యాన్ని పెట్టుకొని అమ్ముకుంటున్నారని వాపోయారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారమే ఇప్పసారా అని అభిప్రాయపడ్డారు. ఇప్పసారాను ప్రమోట్ చేయాలన్నది గిరిజనులు, ఆదివాసీలకు ఉపాధి కల్పించాలనే తన సొంత ఆలోచన మాత్రమేనని విలేఖరులు అడిగిన ఒక ప్రశ్నకు బదులుగా ఎమ్మెల్యే స్పష్టీకరించారు. ఇప్పసారాతో లాభాలు ఉన్నాయని, అలాగే కొన్ని నష్టాలు కూడా ఉన్నాయని వీటన్నింటిని గురించి తాను అసెంబ్లీలో మాట్లాడుతానని ఈ విషయంలో తప్పొప్పులు ఏమైనా ఉంటే అసెంబ్లీలోనే సరిదిద్దుకుంటానని అనిరుధ్ అన్నారు. తాను ఇప్పసారా గురించి మాత్రమే మాట్లాడితే కొన్ని మీడియా సంస్థలు వాటికి మసాలాలు జోడించి తాను సారా ప్రభుత్వమే అమ్మాలని, సారా దుకాణాలు మళ్లీ తెరవాలని చెప్పినట్లుగా ప్రచారం చేసాయని వాటిలో వాస్తవం లేదని స్పష్టం చేసారు.

# ఉదండాపూర్ నిర్వాసితులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.జడ్చర్ల ఎమ్మెల్యే

**జడ్చర్ల ప్రతినిధి మార్చ్ 10, ప్రజా ప్రతిభ**



మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం ఉదండాపూర్ నిర్వాసితులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.సింగిల్ ఫ్యామిలీ పరిహారం రూ.6 నుంచి 18 లక్షలు పెంచాం.జాయింట్ ఫ్యామిలీ పరిహారం రూ.16 నుంచి 18 లక్షలు చేసాం.తేడాల్లేకుండా అందరికీ సమానమైన పరిహారం ఇస్తాం.2 నెలల్లోనే రూ.374 కోట్ల పరిహారం చెల్లిస్తాం.ప్లాట్లు కూడా ఉచితంగా రిజిష్టర్ చేసి ఇప్పిస్తాం.ఇప్పుడు కూడా ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే ఊరుకోం. జ డ్చ ర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ.తాను హామీ ఇచ్చిన విధంగానే ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ఇచ్చే పరిహారాన్ని పెంచామని ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పనులను ఎవరైనా అడ్డుకుంటే తాను ఊరుకోనని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. అవార్డు పాసైన తర్వాత పరిహారాన్ని పెంచిన దాఖలాలు ఎక్కడా లేవని కానీ సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ప్రత్యేకంగా ఉదండాపూర్ నిర్వాసితులకే పరిహారాన్ని పెంచారని వివరించారు.జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం క్రిక్కిరిసిన విలేఖరుల సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగిల్ ఫ్యామిలీ, జాయింట్ ఫ్యామిలీ అనే తేడాను చూపించి, సింగిల్ ఫ్యామిలీకి రూ.6.5 లక్షలు, జాయింట్ ఫ్యామిలీకి రూ.16 లక్షలు పరిహారంగా నిర్ణయించారని చెప్పారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల విషయంలో ఇలాంటి తేడాలు చూపించలేదన్నారు. అయితే ప్రస్తుతం తమ ప్రభుత్వం సింగిల్ ఫ్యామిలీ, జాయింట్ ఫ్యామిలీ అనే తేడా లేకుండా అందరికీ ఒకే పరిహారంగా రూ.18 లక్షలు ప్రకటించిందని తెలిపారు. దీంతో నిర్వాసితులకు రూ. 2 నుంచి రూ.12 లక్షల దాకా అదనపు పరిహారం లభిస్తుందన్నారు. ఇదివరకే పరిహారం మొత్తాలను అందుకున్న వల్లూరు, వల్లూరు తాండాలకు కూడా పెంచిన అదనపు పరిహారాన్ని ప్రభుత్వం అందించనుందని చెప్పారు. పెంచిన పరిహారం కోసం అదనంగా రూ.146 కోట్లతో కలిపి మొత్తం రూ.374 కోట్ల మొత్తాన్ని రెండు నెలల్లోపుగా నిర్వాసితులకు అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా హామీ ఇచ్చారని గుర్తు చేసారు. అదనపు పరిహారం కోసం విడుదల చేసిన జీవో నెంబర్.1 కేవలం ఉదండాపూర్ నిర్వాసితులకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసిందని వెల్లడించారు. ఉదండాపూర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెంపు సమస్య పరిష్కారమైన నేపథ్యంలో ఉదండాపూర్ ప్రాజుక్టు పనులు సాఫీగా కొనసాగించడానికి అందరూ సహకరించాలని కోరారు. ఇప్పుడు కూడా ఎవరైనా చిల్లర రాజకీయాలు చేసి ప్రాజెక్టు పనులను అడ్డుకోడం జరిగితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. ప్రాజెక్టు పనులకు ఆటంకం కలిగిస్తే గడువు లోపుగా రిజర్వాయర్ పనులు పూర్తి చేయలేమన్నారు. అలాగే నిర్వాసితులకు ఇచ్చే ప్లాట్లను కూడా రిజిష్టర్ చేసి ఇవ్వాలని తాను మంత్రి ఉత్తమ్ ను కోరారని, ఆయన కూడా దీనికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇచ్చిన తరహాలోనే ఉదండాపూర్ నిర్వాసితులకు కూడా ప్లాట్లను ప్రభుత్వమే ఉచితంగా రిజిష్టర్ చేసి ఇచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయాలి

## న్యాయ వ్యవస్థను కాపాడాలి

## కొల్లాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతుల నాగరాజు

**మహబూబునగర్ ప్రతినిధి/ రవిశంకర్ మార్చి 10 (ప్రజా ప్రతిభ)**

రోజురోజుకు న్యాయవాదులపై జరుగుతున్న దాడులు బెదిరింపులు, హత్యలు వెంటనే అరికట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల కోసం రక్షణ చట్టం అమలు చేయాలని కొల్లాపూర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతుల నాగరాజ్ డిమాండ్ చేశారు. న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల రిలే నిరాహార దీక్షలు చేసిన విషయం ఆయన గుర్తు చేశారు. ఈ విషయం పైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ న్యాయవాదులకు రక్షణ చట్టం అమలుపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా వెంటనే జోక్యం చేసుకొని ప్రత్యేక చట్టం రూపొందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. న్యాయం కోసం న్యాయస్థానాలలో వాది /ప్రతివాది తరపున కోర్టులో న్యాయం కోసం వాదించే అత్యంత ఉదాతమైన వృత్తిలో ఉన్న న్యాయవాదుల పైన అకారణంగా దాడులు చేస్తూ బెదిరిస్తున్నారని కొన్నిచోట్ల చివరకు న్యాయవాదులను హత్య చేసిన ఘటనలు కూడా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బెదిరింపులు హత్యలు దాడులు అరికట్టడానికి భద్రతను నిర్ధారించడానికి న్యాయవాదుల రక్షణ చట్టం అడ్వకేట్ ప్రొటెక్ట్ యాక్ట్ అత్యంత అవసరమని ఈ చట్టం ద్వారా న్యాయవాదులకు కఠినమైన భద్రత ఫిర్యాదుల వేగవంతమైన పరిష్కారం దాడులు బెదిరింపులు చేస్తే కఠిన శిక్షలు చర్యలు తీసుకునే విధంగా చట్టాన్ని రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. వృత్తిపరమైన బాధ్యతలను నిర్వహిస్తున్న న్యావధులపై జరిగే దాడులను అరికట్టడానికి ప్రతి ఒక్కరు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కూడా ఆయన సూచించారు. న్యాయవాదులపై దాడులు చేస్తున్న దుర్మార్గులపై వేగవంతంగా విచారణ చేసి శిక్షలు కఠినంగా విధించే విధంగా చట్టాన్ని రూపొందించాలని కూడా ఆయన సూచించారు. న్యాయవాద వృత్తి చట్టాన్ని అధ్యయనం చేసి వాజ్యపరమైన వివాదాల లో వాది/ ప్రతిపాదన తరపున కోర్టులో న్యాయం కోసం వాదించే న్యాయవాదుల పైన ఇలాంటి దాడులు చేయడం దురదృష్టకరమని అన్నారు. వెంటనే చట్టాన్ని అమలు చేసి న్యాయవాదులకు పూర్తి రక్షణ కల్పించాలని కొల్లాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతుల నాగరాజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.





# పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

## పాఠశాల చైర్మన్ నరేందర్



**కోయిలకొండ మార్చ్ 10 ప్రజా ప్రతిభ**

కోయిలకొండ మండలం పారుపల్లి గ్రామంలోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్లో చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి విజయకేతన ఎగరవేయాలని పాఠశాల చైర్మన్ నరేందర్ విద్యార్థుల కు సూచించారు. మంగళవారం పాఠశాలలో ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల చైర్మన్ నరేందర్ మాట్లాడుతూ శ్వేత విద్యా మందిర్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు గతంలో మంచి ఫలితాలు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం సైతం మన పాఠశాల విద్యార్థులు కష్టపడకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నృత్యాలకు, పాటలకు సహ చర విద్యార్థులు ఈలలతో ప్రోత్సహించారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, విద్యార్థుల ఉపన్యాసాలు పలు అంశాలపై ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సుహార, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

## ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ



**కల్వకుర్తి మార్చి 10, ( ప్రజా ప్రతిభ );**

విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు చేరాలని కోరుకొండ ఎస్సై కృష్ణదేవ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై కృష్ణదేవ పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు పరీక్షకు ఉపయోగపడేలా జామెట్రీ బాక్సులు, పెన్నులు బహుకరించడం జరిగింది.

పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి ఆనంద్, ఉపాధ్యాయులు శ్రీశైలం, జగదీష్, సురేష్ బాబు, కృష్ణయ్య, ఇబ్రహీం, పర్వతాలు, సరళ, స్వస్తిత, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.ద

# పాఠశాలపై ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించిన అధికారులు

## పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యుత్ శాఖ అధికారి

**కోయిలకొండ మార్చు 10 ప్రజా ప్రతిభ**

కోయిలకొండ మండలం ఇబ్రహీం నగర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల పై ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ వైర్లను జిల్లా విద్యుత్ శాఖ అధికారి తన సిబ్బందితో కలిసి పరిశీలించి వెంటనే వైర్లను తొలగించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కోళ్ల నరసింహులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలపై ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్తు వైర్ల గురించి అధికారులకు తెలియజేయగానే వెంటనే స్పందించి విద్యుత్ వైర్లను తొలగించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామస్తులు విద్యుత్ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## నాగర్ కర్నూలు జిల్లాలో ఇసుక పంపిణీ

### పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా

### నిర్వహించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశం

నాగర్ కర్నూలు ప్రతినిధి/ శ్రీనివాస్ మార్చి 10 (ప్రజా ప్రతిభ ):



ప్రజలు ఇసుక కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని పొందే విధంగా చర్యలుప్రజల అవసరాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కూడా ఆన్‌లైన్ ద్వారానే పంపిణీఇసుక పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనట్రాక్టర్ యాజమాన్యాలు వాహనా లను ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేస్తే ప్రాధాన్యతజీపీఎస్ కలిగిన, మైనింగ్ శాఖ వద్ద రిజిస్టర్ అయిన వాహనాల ద్వారానే ఇసుక రవాణాజిల్లాలోని 18 ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశంపోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖల పర్యవేక్షణలో ఇసుక రీచ్‌లు నిర్వహణఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక లోడింగ్అక్రమంగా ఇసుక తరలిస్తే రూ.20 వేల వరకు జరిమానా విధించాలని కలెక్టర్ హెచ్చరికజిల్లాలో మరిన్ని ఇసుక రీచ్‌ల ప్రారంభానికి తహసీల్దార్లు ఆన్‌లైన్ ద్వారా ప్రతిపాదనలు పంపాలని సూచనకలెక్టరేట్‌లో రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్

## 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో విద్యార్థులకు ఆరోగ్య



నాగర్ కర్నూలు ప్రతినిధి/ శ్రీనివాస్మార్చి 10 (ప్రజా ప్రతిభ ):

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గుండాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పాండురంగ (శిశు వైద్య నిపుణులు) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలనలో భాగంగా చేపట్టిన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఉచిత మందులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సింధు, డాక్టర్ రమణ కుమార్, కవిత, డా. చంద్ర సింగ్ (ఆయుర్వేద వైద్య నిపుణులు) పర్యవేక్షకులు మరియు సూపర్ వైజర్లు మురళీకృష్ణ, మనోజ్ కుమార్, కవిత, ఫార్మసీ ఆఫీసర్ పుష్ప, ఏఎన్ఎం లు జహంగీర్ బీ, లక్ష్మీ కళ, ఆశా కార్యకర్త సుజాత మరియు వైస్ ప్రిన్సిపాల్ కోడెం భాస్కర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ం

## మృతుడు అమర్ సింగ్ మరియు ఘంస్య నాయక్ కుటుంబానికి అండగా నిలిచిన

### సేవలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జర్పుల జాగ్రం భగత్ ట్రస్ట్ చైర్మన్,డ గనుగుమర్ల తండా గ్రామ డిప్యూటీ సర్పంచ్ జర్పుల లక్పతి నాయక్



నాగర్ కర్నూలు ప్రతినిధి/ శ్రీనివాస్మార్చి 10 (ప్రజా ప్రతిభ ):

కడ్తాల్ మండల కేంద్రంలోని గానుగుమర్ల తండా గ్రామపంచాయతీలోని గనుగుమర్ల తండా కు చెందిన అమర్ సింగ్ అనారోగ్య కారణాలవల్ల మృతి మరియు ఘంస్య నాయక్ రోడ్డు ప్రమాదం లో మరణించారు.ఈ సందర్భంగా వారి పార్థవ దేహానికి నివాళులర్పించి పూలమాలవేసి అమర్ సింగ్ కుటుంబసభ్యులకు 5,000/-రూపాయిలు మరియు ఘంస్య నాయక్ కుటుంబసభ్యులకు 5,000/-రూపాయిలు జర్పుల లక్పతి నాయక్ 10,000/- రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి బిక్యా నాయక్,మాజీ డిప్యూటీ సర్పంచ్ శారద పందు నాయక్,వార్డు సభ్యులు లచ్య నాయక్,నాగార్జున్ నాయక్,నాయకులు లక్ష్మణ్ నాయక్,రాజు నాయక్,శంకర్ నాయక్,పండు నాయక్,దేశ్య,మహేష్,నాయకులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల సంత ప్రారంభించిన సర్పంచ్ సునీత రెడ్డి

కల్వకుర్తి మార్చి 10, ( ప్రజా ప్రతిభ ) ;



మా అభివృద్ధిలో మరో ముందు అడుగు వేసి గ్రామ ప్రజల సౌకర్యార్థం కూరగాయల సంతను మంగళవారం రోజు గ్రామ సర్పంచ్ సునీత రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. నాగర్ కర్నూల్ జిల్లా మండలంలోని ఇప్ప పహాడ్ గ్రామంలో సంత ప్రారంభోత్సవశీ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలు నిత్యవసర సరుకులైన కూరగాయలు కొనుక్కోవడానికి వేరే గ్రామం వెళ్లకుండా మన గ్రామంలో అందరికీ అందుబాటులో రైతులు పండించిన నాణ్యమైన కూరగాయలు అందుబాటులో తీసుకో రావాలని ఉద్దేశంతో కూరగాయల సంతను ప్రారంభించామని ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాగ్యరాణి శివ , వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు రంగుల జెండా కింద ఏకమైన ముగ్గురు నాయకులు

### జెండా! ఎజెండా ఒకటే!!

### కాంగ్రెస్ కమిటీలలో కలిసిన క్యాడర్

### వనపర్తి కాంగ్రెస్ లో కళ కళ !

### ఉత్సాహంగా కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు

### నాయకులలో కార్యకర్తల లో నూతనోత్తేజం

మహబూబ్ నగర్ ప్రతినిధి/ రవిశంకర్ మార్చి 10 (ప్రజా ప్రతిభ)



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్యను తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నూతన గ్రామ కమిటీలు మండల కమిటీలతో పాటు జిల్లా కమిటీలను నియమిస్తున్న చేస్తున్న నేపథ్యంలో వనపర్తి జిల్లాలో 8 మండలాలలో రెండు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 15 లోపు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో పాటు మండల కమిటీలను పూర్తి చేయాలని అదేవిధంగా మార్చి 30 లోపు గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీలు పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి వనపర్తి కాంగ్రెస్ పార్టీలో స్థానిక ఎమ్మెల్యే తూడీ మేఘారెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేన రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి జి చిన్నారెడ్డి ముగ్గురు నాయకులు వర్గాలు వర్గవిభేదాలు పక్కకు పెట్టి పార్టీ ఆదేశాలను ధిక్కరించకుండా వనపర్తి కాంగ్రెస్ లో అసమ్మతి లేదు అసంతృప్తి లేదు అంటూ కాంగ్రెస్ జెండా కింద ముగ్గురు నాయకులు కలిసికట్టుగా ఐకమత్యంతో అందరిని సమన్వయం చేసుకుంటూ ఒకే జెండా! ఒకే ఎజెండా! అనే నినాదాన్ని ప్రజలకు బలంగా వినిపిస్తూ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా కిందిస్థాయి నుంచి పార్టీ కోసం జెండా మోసి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు నష్టం జరగకుండా కాంగ్రెస్ పార్టీ కమిటీలలో సామాజిక న్యాయం పాటిస్తూ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నుంచి వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే తో పాటు ఇక్కడ బలమైన మాజీ మంత్రి ప్రస్తుతం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న జి చిన్నారెడ్డి మధ్య వైరుధ్యం వర్గ విభేదాలు వర్గ పోరు కొనసాగినప్పటికీ చివరకు ఈ నియోజకవర్గంలో ఇద్దరు నాయకుల మధ్య పచ్చి గడ్డి వేస్తే బగ్గు మంటున్న రాజకీయాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ కమిటీ నియామకలలో కలిసికట్టుగా చెయ్యి చెయ్యి కలిపి చెయ్యి గుర్తు కమిటీలను నియమించడంతో ఆ పార్టీ వర్గాలలో నూతనత్తేజం కనిపిస్తుంది. ఇద్దరు నాయకుల తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేన రెడ్డి ముగ్గురు పార్టీ క్యాడర్ కు భరోసా బాధ్యతను కల్పిస్తూ అందరిలో ఉత్సాహం కలిగే విధంగా పనిచేస్తున్నారు. ఈనెల 9 నుంచి ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ మండల కమిటీలలో భాగంగా ఇప్పటికే వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం లోని మండలాలతో పాటు వనపర్తి జిల్లాలోని వివిధ మండలాల నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 9న శ్రీరంగాపురం మండలం కాంగ్రెస్ పార్టీ కమిటీతో పాటు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ అదేవిధంగా ఈనెల 10న పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ , ఖిల్లాగణపురం మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలను నియమించారు. అదేవిధంగా ఈనెల 11న ఏదుల మండల కాంగ్రెస్ కమిటీతో పాటు గోపాల్పేట, కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలను నియమిస్తున్నారు. అదేవిధంగా ఈనెల 12న వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీతో పాటు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ నియామకం ఉంటుందని ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అదేవిధంగా అదే రోజు జిల్లాలోని పాన్ గల్ మండల పార్టీ కమిటీ నియామకం కూడా జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఈనెల 14న వనపర్తి జిల్లాలోని వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ తోపాటు చిన్నంబాయి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎంపిక ఉంటుందని అదేవిధంగా ఈనెల 15న కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ కమిటీతోపాటు మదనాపురం మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని నియమిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 16న వనపర్తి జిల్లాలోని అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ తో పాటు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ నియామకం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం పూర్తి అయిన నేపథ్యంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలలో ఆ తర్వాత జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలలో అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందడం ప్రజా పాలన పైన ప్రజలకు విశ్వాసం తో ఉన్నారని గమనించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు పార్టీని రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల వరకు గ్రామస్థాయి నుంచి మారుమూల ప్రాంతాలలో సైతం కాంగ్రెస్ పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తూ 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి రెండోసారి ఈ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని అదేవిధంగా కేంద్రంలో ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి దేశ ప్రధానిగా భావి భారత ప్రధాన మంత్రిగా యువ నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో పూర్తిస్థాయిలో పార్టీకి పునర్జీవం పోస్తూ పూర్వవైభవం తీసుకురావడానికి ఈ కమిటీలు ఎంతో దోహద పడతాయని ఆ పార్టీ నాయకులు అంటున్నారు.. కేవలం ప్రభుత్వ పాలనకే పరిమితం కాకుండా రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో ఇప్పటికే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడానికి ఆ పార్టీ నూతన గ్రామ కమిటీలు మండల కమిటీలు జిల్లా కమిటీలు ఎంతో బాధ్యతతో పనిచేయాల్సి ఉంటుందని ఆ పార్టీ నాయకులు అంటున్నారు.. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని ప్రాక్షలను చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో అందులో భాగంగానే ఈ కమిటీలను నియమిస్తున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు మండల పార్టీ కమిటీల పునర్వ్యవస్థీకరణ కు శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీని గాడిలో పెట్టేందుకు అగ్ర నాయకుల పిలుపు మేరకు ఈ కమిటీలు నియమిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలియజేశాయి.గత 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుంచి నేటి వరకు ప్రజా పాలన పేరుతో ప్రజలకు పరిపాలన అందించిన ఆ పార్టీ తిరిగి రాబోయే మూడు సంవత్సరాల సమయం లో మరింత అభివృద్ధి చేసి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడానికి ఈ నూతన గ్రామ కమిటీలు మండల కమిటీలు కీలకంగా పనిచేస్తాయని అందుకే ఆ పార్టీ సంస్థాగతంగా పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేయడానికి వర్గాలు వర్గ విభేదాలను పక్కన పెట్టి అసంతృప్తి నాయకులను బుజ్జగించి కొత్త పాత తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ నియమిస్తున్న కమిటీలలో పార్టీ కోసం పనిచేసే నాయకులకు కార్యకర్తలకు స్థానం కల్పిస్తూ పదవులు కేటాయిస్తున్నారు. ఎక్కడ కూడా వ్యతిరేకత అసంతృప్తి లేకుండా ప్రతి ఒక్కరిని సమన్వయంతో కలిసికట్టుగా ఐక్యమత్యంతో కాంగ్రెస్ పార్టీ కమిటీలను పూర్తి చేయడానికి కంకణం కట్టుకున్నారు.

## కలిసికట్టుగా పని చేద్దాం

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం!!

### గ్రామ గ్రామాలలో కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి

### గ్రామ అధ్యక్షుడి, బూత్ కన్వీనర్ల పాత్ర కీలకం

### ఖిల్లా ఘణపురం, పెద్దమందడి మండలాల కాంగ్రెస్ కమిటీలు

### వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శివసేన రెడ్డి

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మార్చి 10 (ప్రజా ప్రతిభ)

వనపర్తి జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన సంస్థ గతంగా బలోపేతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల తోపాటు బూత్ కన్వీనర్ల పాత్ర చాలా కీలకంగా ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘణపురం, పెద్దమందడి మండలాల్లో ఏర్పాటుచేసిన మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.పార్లమెంట్ లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ నీ బావి భారత ప్రధాని గా చేసింతవరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్విరామంగా శ్రమించాలని అందుకు ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న గ్రామ మండల స్థాయి కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని వారన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా నాయకులుగా పార్టీ తరపున ఏర్పాటు చేసే వివిధ విభాగంలో ఉండే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ పార్టీపరమైన ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని, పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని వారు సూచించారు.పార్టీ నాయకులుగా కార్యకర్తలుగా గ్రామ అధ్యక్షులుగా,మండలాధ్యక్షులుగా వివిధ ఆర్గనైజేషన్ లో ఉండి పార్టీ కార్యక్రమాల పట్ల మనకెందుకులే అనే ధోరణిని విడనాడాలని, మనకెందుకులే అనుకునే వారెవరు కూడా రాజకీయంగా రాణించలేరని, అలాంటి వారి సహవాసంలో మనం ఉండకూడదన్నారు.బినాకేంటి అనే ధోరణి వదిలేసి నేనున్నాగా అంటూ పార్టీ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అందరం కలిసి ముందుకెళ్తే గ్రామాల్లో మనకు ఎదురుపడే వారే లేరని ప్రతిపక్షాలన్నింటికీ పాతర వేయవచ్చునని వారన్నారులిబిగ్రామాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీ కోసం పనిచేసే వారికి మొదటి ప్రాధాన్యత మొదటి ప్రాధాన్యత ఉంటుందని వారు తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో వెనకబడి పోతున్నామని ప్రభుత్వం చేసే పనులను గ్రామంలోని ప్రతి గడపకు చేరవేయాల్సిన బాధ్యత మనకుందని వారు సూచించారు.ఈ సందర్భంగా వారు ఖిల్లా ఘణపురం మండలం, పెద్దమందడి గ్రామ అధ్యక్షులకు సంబంధించినటువంటి ఆశావాహుల పేర్లను వారు సేకరించారు.అధ్యక్ష పదవి కోసం ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు దరఖాస్తు చేసుకోవడంతో దరఖాస్తుదారుల వివరాల పూర్వాపరాలను పరిశీలించి కమిటీని త్వరలోనే ప్రకటించినట్లు వారు తెలిపారు తెలిపారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, ాదీజ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, వెంకటస్వామి, రమేష్ గౌడ్, వేణుగోపాలకృష్ణ, మండలాధ్యక్షులు విజయ్ కుమార్, పెంటయ్య యాదవ్, సాయి చరణ్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, క్యామ వెంకటయ్య, వెంకట్రావు, ఐ సత్య రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య , న్యాయవాది తిరుపతయ్య, నందిమల్ల త్రినాథ్, మొగిలి సత్య రెడ్డి, చీర్ల జనార్ధన్, టైలర్ రవి, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# రైతు సంక్షేమ ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి





దేవరకద్ర ప్రతినిధి, మార్చి 10(ప్రజా ప్రతిభ )

రైతు సంక్షేమ ప్రభుత్వ ప్రధాన దేవని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జింద్రాల గ్రామంలో దేవరకద్ర చిన్న చింతకుంట మండలాల చెందిన వివిధ గ్రామాల రైతులకు ప్రభుత్వం నుంచి సబ్సిడీపై వచ్చిన స్పింకర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేసినా ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. అదేవిధంగా వరి కొనుగోలు పై రైతులకు 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో 30 లక్షల నిధులతో ఆహార ధాన్యాల నిలువ గోదాం నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సీసీ కుంట, కౌకుంట్ల, దేవరకద్ర మండలాల రైతులకు స్పింక్లర్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగమ్మ తాసిల్దార్ దీపిక ఎంపీడీవో శ్రీనివాసరావు మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప మండల పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, నాయకులు కుమ్మరి సాయన్న, గోవర్ధన్ రెడ్డి, ఫారుక్, నరహరి రాములు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూలు ప్రతినిధి/ శ్రీనివాస్మార్చి 10 (ప్రజా ప్రతిభ ):

అచ్చంపేట మున్సిపాలిటీలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశంఅచ్చంపేట 3వ వార్డు హిందూ స్మశాన వాటికలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్స్మశాన వాటికలో ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని సూచనదహన సంస్కారాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా దారి వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్కు ఆదేశంమార్చి 6 నుంచి జూన్ 12 వరకు ఐదు దశల్లో 99 రోజులపాటు కార్యక్రమాల నిర్వహణపది ముఖ్య అంశాలపై వివిధ శాఖల సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టాలని సూచనమార్చి 6 నుంచి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక డ్రైవ్కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల త్వరిత పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణపై దృష్టిగ్రామాలు, మున్సిపాలిటీలలో తడి--పొడి చెత్త వేరు సేకరణకు చర్యలుబహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచనకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఆర్డీఓ యాదగిరి, కమిషనర్ మురళి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి..

### ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించిన అంబేద్కర్ యువజన సంఘం..!!

### మండల ఉపాధ్యక్షుడు బేగరి శివరాజ్..

నవాబుపేట్ మార్చి 10( ప్రజా ప్రతిభ )

నవాబుపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే 129వ. వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం దళితరత్న గ్రహీత అవార్డు బేగరి శివరాజ్, ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం కోశాధికారి (నింగిజాన్). ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని మండల యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘాల వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే (1831–1897) భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, గా గొప్ప సంఘ సంస్కర్త కవయిత్రి. ఆమె తన భర్త జ్యోతిరావ్ పూలేతో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు. స్త్రీ విద్య, దళితుల హక్కులు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, వితంతువుల కోసం ఆశ్రమాలు, సత్యశోధక్ సమాజ్ను ఏర్పాటు చేసి సామాజిక మార్పుకు కృషి చేశారు. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర:జననం బాల్యం: సావిత్రిబాయి 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా, నైగావ్ గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించారు.వివాహం విద్య: 9 సంవత్సరాల వయసులో జ్యోతిరావ్ పూలేతో వివాహం జరిగింది. ఆ కాలంలో మహిళలకు చదువు లేకపోయినా, జ్యోతిరావ్ ప్రోత్సాహంతో ఆమె అక్షరాస్యురాలై, ఉపాధ్యాయ శిక్షణ పొందారు.స్త్రీ విద్యా వ్యాప్తి: 1848లో పూణేలోని భిడే వాడలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు. ఛాందసవాదుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైనా, పాఠశాలకు వెళ్లే దారిలో పేడ, రాళ్లతో దాడి చేసినా వెనకడుగు వేయకుండా విద్యా బోధన చేశారు.
సామాజిక సంస్కరణలు: 1873లో 'సత్యశోధక్ సమాజ్' ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు వితంతువుల కోసం ప్రత్యేక గృహాన్ని (బాలహత్యా ప్రతిబంధక గృహం) ఏర్పాటు చేశారు.రచనలు: ఆమె 'కావ్య పూలే', 'బావన్ కషి సుబోధ రత్నాకర్' వంటి పుస్తకాల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావడానికి కవిత్వం రాశారు.మరణం: ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తుండగా, ఆ వ్యాధి సోకి 1897 మార్చి 10న మరణించారు. భారతదేశంలో స్త్రీల సాధికారతకు విద్యకు ఆమె పునాదులు వేశారు, అందుకే ఆమెను భారతీయ మహిళా విద్యకు మాతృమూర్తిగా భావిస్తారనీ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గేట్ వనంపల్లి మాజీ సర్పంచి రత్నం, మాదిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ బేగా రీ శ్యామ్ రావు, ఎక్మామిడి మాజీ సర్పంచ్ దేవయ్య, చిట్టి గిద్ద స్థానిక సర్పంచ్ పోతురాజు శ్రీధర్ రావు, ఎక్ మామిడి ఈశ్వర్, ముబారకప్పూర్ దశరథ్,మాదిరెడ్డిపల్లి రవి, చిట్టిగిద్దా సుధాకర్, బక్కని నర్సింలు, మీనెపల్లి కావలి అంజయ్య, మాదిరెడ్డిపల్లి బద్రి, గణపురం శ్రీనివాస్, నింగి శ్రీనివాస్, మాదిరెడ్డిపల్లి శాంతికుమార్, బషీర్,మండల రిపోర్టర్లు, లక్ష్మణ్, పాండు, పాండురంగం, ఫీల్డ్ అసిస్టెంట్లు, అశోక్,వెంకటేష్,శ్రీనివాస్, మండలం పరిధిలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పక్కాగా భూ హక్కుల కోసం రీ సర్వే నిర్వహిస్తున్నాం

## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 10, ప్రజా ప్రతిభ / ఏ. పెంటయ్య :

గ్రామాల వారీగా పక్కాగా భూ హక్కులు కల్పించేందుకు రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.మంగళవారం రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో నిర్వహించిన భూభారతి రీ సర్వే అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు 100 సంవత్సరాల క్రితం నిజాం ప్రభుత్వం 35 నుండి 40 సంవత్సరాల పాటు శ్రమించి భూమి నక్షాలను రూపొందించిందన్నారు. అప్పటి నుంచి కొన్ని గ్రామాల్లో భూ నక్షాల్లో సమస్యలు తలెత్తినట్లు తెలిపారు. ఆ సమస్యలను పరిష్కరించేందుకే భూ రీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని చెప్పారు.రీ సర్వే ద్వారా ప్రతి భూ కమతాన్ని ఆన్లైన్ డిజిటలైజేషన్లో నమోదు చేసి, భవిష్యత్తులో భూ వివాదాలు లేకుండా భూములకు భూధార్ అందజేయనున్నట్లు తెలిపారు. భూమి ప్రతి రైతుకు ఒక సెంటిమెంట్ అని, రైతులు భూమి కోసం ఎంతగానో కష్టపడతారని అన్నారు. రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు.జిల్లాలోని 24 గ్రామాల్లో భూ రీ సర్వేను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించి రైతుల భూ హక్కులను పరిరక్షించనున్నట్లు తెలిపారు. రీ సర్వే అనంతరం విదేశాల్లో ఉన్న వారు కూడా తమ భూములను ఆన్లైన్లో పక్కాగా పరిశీలించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, ఎడీ ల్యాండ్ సర్వే కిషన్, డీపీఆర్వో రామచంద్రరాజు, తహసీల్దార్ రజనీ, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీపల్లిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు




దేవరకద్ర ప్రతినిధి, మార్చి 10(ప్రజా ప్రతిభ )

మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవరించి అందరిని అలరించారు. ఈ సందర్బంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. కలెక్టర్ గా శ్వేతా మహంతి, డి ఈ ఓ గా సాయి వరుణ్ తేజ్, ఎంఈఓ తనుజశ్రీ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం గా బల్సు చందన లు పాఠశాల ను సందర్శించి తనిఖీ చేయడం అందరిని ఆకట్టుకుంది. హెచ్ యం గా యం. నవ్య శ్రీ ఉపాధ్యాయులు గా తారక రాము, బాలకృష్ణ, అఖిల, అమూల్య, సౌమ్య,అర్చన, ఆశమ్మ, వైష్ణవి, కావ్య శ్రీ, ఇందు,లక్ష్మీ, సుప్రియ, జగదీశ్, గోపాల కృష్ణ లు ఉపాధ్యాయులుగా వ్యవరించారు.ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో
పాఠశాల హెచ్ఎం కల్పన, ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, విద్యా వాలింటర్ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాను పశువులకు తప్పనిసరిగా వేయించాలి

### పశు వైద్యాధికారి రాజేష్



నాగర్ కర్నూలు ప్రతినిధి/ శ్రీనివాస్మార్చి 10 (ప్రజా ప్రతిభ ):

పశు పోషకులు పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాది నివారణ టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి రాజేష్, సర్పంచ్ తిరుగుడు మంజుల రాజు యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలో గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకితే పాల ఉత్పత్తి తగ్గుతుందని సూచించారు. కావున ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీదేవి జంగయ్య, వెటర్నరీ అసిస్టెంట్ నరసింహ, ఆఫీస్ సబార్డినేట్ శ్రీను, గోపాల మిత్ర మొగులయ్య, సాయిబాబు, రైతులు లింగయ్య, తానయ్య, మల్లయ్య, గోరటి మల్లయ్య, తగుళ్ళ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.ద

## మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం



నాగర్ కర్నూలు ప్రతినిధి/ శ్రీనివాస్మార్చి 10 (ప్రజా ప్రతిభ ):

మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యమని లింగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మహమ్మద్ అన్వర్ పాషా అన్నారు. వెల్దండ మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం మహిళా శక్తి సమైఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ సురేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ రాములమ్మ లింగమయ్య, దేవదానం,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి...

### ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి...

వికారాబాద్ మార్చ్ 10 (ప్రజా ప్రతిభ):-

ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు రికార్డులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణీలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత పాటిస్తూ, రోగులకు ఎల్లప్పుడూ మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ స్వర్ణకుమారి, వైద్యులు సౌమ్య, రజని తదితరులు పాల్గొన్నారు.

# ఫైల్ క్లియరెన్స్ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 10, ప్రజా ప్రతిభ / ఏ. పెంటయ్య :

ఫైల్ క్లియరెన్స్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని వివిధ సెక్షన్‌లను ఆమె పరిశీలించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వివిధ శాఖల కార్యాలయాలను సందర్శించి స్వచ్ఛత, పరిశుభ్రత పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయాల్లో ఉన్న నిరుపయోగ వస్తువులు, పరికరాలను తొలగించాలని సూచించారు. ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, రికార్డులు మరియు ఫైళ్లను నిబంధనల ప్రకారం భద్రపరచాలని సిబ్బందికి ఆదేశించారు.అలాగే ప్రజలకు సంబంధించిన ఫైళ్లను ఆలస్యం చేయకుండా త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**అదనపు కలెక్టర్ మెంచు నగేష్**

**- ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ**



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 10, ప్రజా ప్రతిభ / ఏ. పెంటయ్య :

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇంటర్మీడియట్ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ తెలిపారు. మంగళవారం మెదక్ పట్టణంలోని 26వ వార్డులో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు.అనంతరం హజాంపూర్‌లోని గీతా జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయని తెలిపి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ దొంతి నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ జిన్నారం ప్రసాద్ గౌడ్ సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి

**ప్రముఖ న్యాయవాది జి. శ్రీనివాస్ గౌడ్**

శివ్వంపేట, మార్చ్ 10 ( ప్రజా ప్రతిభ ) :

మెదక్ జిల్లా శివ్వంపేట మండల మాజీ సర్పంచ్ గూడూరు గ్రామానికి చెందిన స్వర్గీయ జిన్నారం పెద్దగొని ప్రసాద్ గౌడ్, మండల ప్రజలకు అందించిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని ప్రముఖ న్యాయవాది జి. శ్రీనివాస్ గౌడ్, అన్నారు. స్వర్గీయ ప్రసాద్ గౌడ్ 22వ వర్ధంతి వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ప్రజాప్రతినిధులు కూడా హాజరై స్వర్గీయ ప్రసాద్ గౌడ్, కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది శ్రీనివాస్ గౌడ్,సర్పంచ్ బ్యాగరి నరసయ్య, ఉపసర్పంచ్ కొత్తపేట వెంకటేష్ గౌడ్, మాట్లాడుతూ స్వర్గీయ ప్రసాద్ గౌడ్ రాత్రింబవళ్లు శ్రమించి శివంపేట గూడూరు గ్రామాలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి. శివకుమార్ గౌడ్, స్వర్గీయ ప్రసాద్ గౌడ్, పేరిట చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి వివిధ రకాల సేవలు నిరవధికంగా అందిస్తున్నారని వారు వివరించారు. స్వర్గీయ ప్రసాద్ గౌడ్, పేరు కూడా ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా గూడూరు గ్రామంలోని ప్రసాద్ గౌడ్, విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శివ్వంపేట శివారులోని ప్రసాద్ గౌడ్ సమాధి వద్ద కూడా పూలమాలలు వేసి ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం గూడూరు మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, ప్రస్తుత సర్పంచ్ బ్యాగరి నరసయ్య, ఉపసర్పంచ్ కొత్తపేట వెంకటేష్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త రాజ్యం బిక్షపతి యాదవ్, జిన్నారం పెద్ద గొని సూర్య కుమార్ గౌడ్, ఆధ్వర్యంలో గూడూరు పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది . అదేవిధంగా దొంతి శివారులోని బేతని సంరక్షణ అనాధ ఆశ్రమంలో అనాథ పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఇసుగారి మల్లేష్ ,భీమనపల్లి మురళి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధుల బిక్షపతి కే. సత్యనారాయణ గౌడ్, కొత్తపేట కిషన్ గౌడ్, కొమరయ్య, కొత్తపేట రాములు గౌడ్, శెట్టిపల్లి కృష్ణ గౌడ్, చెన్నాపూర్ ఎరుకల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.





## గ్రామ పెద్దలారా...

# గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ.. లో గ్రామ ప్రజలు సహకరించాలి..**

**మీ గ్రామ సర్పంచ్ వడ్ల శోభా పరమేశ్వర్...**

**గ్రామపంచాయతీ సెక్రెటరీ వెంకటలక్ష్మి...**

వికారాబాద్ మార్చ్ 10 (ప్రజా ప్రతిభ ):-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ భాగంగా వికారాబాద్ జిల్లా నవపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో విస్తృతంగా పనులకు శ్రీకారం చుట్టారు. లింగంపల్లి గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేశ్వర్ గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటలక్ష్మి వార్డు సభ్యులతో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ. ప్రజలకు ఉపయోగపడే అన్ని విషయాల గురించి పొందుపరచుకుంటూ. గ్రామంలో ప్రతి కాళీ స్థలాన్ని శుభ్రం చేసుకోవాలంటూ కాళీ ప్లాట్లు ఉన్న యజమానులకు హెచ్చరించారు. అదేవిధంగా వడ్ల శోభ పరమేశ్వర్ మాట్లాడుతూ. మన గ్రామంలో పెద్ద మనుషులు యువకులు యువత. మహిళలు నాతోటి అక్కచెల్లెళ్లకు. మా ప్రియమైన ఓటర్ దారులకు. 99 రోజుల ప్రజా పాలన భాగంగా గ్రామం మొత్తానికి. కార్యచరణలో అందరూ సహకరించాలని. ఆమె కోరారు. అందరూ సహకరిస్తేనే మన గ్రామం అభివృద్ధి పడుతుందని. ప్రజలను వేడుకున్నారు. మీరు సహకరిస్తేనే రానున్న రోజుల్లో వచ్చే



పథకాలు వచ్చే నిధులు నేను ఇచ్చిన మాట ప్రకారం నా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి లింగంపల్లి గ్రామ ప్రజలంతా నాకు సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ శోభ పరమేశ్వర్. గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటలక్ష్మి. ఉపసర్పంచ్ ప్రవీణ కుమార్. వార్డు సభ్యులు. గౌతమీ శంకర్ గౌడ్ మల్లమ్మ మానయ్య. కాంతి పాండు. గోవింద్ రెడ్డి.కండ్లపల్లి పాండు. తలారి పాండురంగం.

# మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయండి

**సర్వే నంబర్ 3లో 5.13ఎకరాలు, 30లో 3 ఎకరాలు**

**తోలుకట్ట ఎల్లయ్యకు ఆరుగురు కుమారులు**

**తోలుకట్ట గోపయ్య వాటా భూమిని అక్రమంగా తమ పేర్లపైన బదలాయించుకున్న తోలుకట్ట శివయ్య వారసులు బందయ్య, రాజు**

**బాధితురాలు తోలుకట్ట వెంకటమ్మ భర్త కీ.శే.తోలుకట్ట గోపయ్య.**

వికారాబాద్ మార్చ్ 10 (ప్రజా ప్రతిభ ):-

సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయాలని తోలుకట్ట వెంకటమ్మ భర్త కీర్తిశేషులు తోలుకట్ట గోపయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బాధితురాలు తోలుకట్ట వెంకటమ్మ ఆమె కుమారులు తోలుకట్ట బాబురావు తోలుకట్ట కృష్ణలతో కలిసి మీడియాతో మాట్లాడారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా పరిధిలోగల పూడూరు మండలానికి చెందిన ఎన్కేపల్లి గ్రామ నివాసి తోలుకట్ట ఎల్లయ్యకు ఆరుగురు కుమారులు. తోలుకట్ట శివయ్య, తోలుకట్ట లక్ష్మయ్య, తోలుకట్ట చంద్రయ్య, తోలుకట్ట జంగయ్య, తోలుకట్ట నర్సిములు, తోలుకట్ట గోపయ్య. సర్వే నంబర్ 3 లో 5.13 ఎకరాలు, సర్వే నంబర్ 30 లో 3 ఎకరాలు కలదని బాధితురాలు తోలుకట్ట వెంకటమ్మ భర్త కీ.శే.గోపయ్య తెలిపారు. మొత్తం 8.13 ఎకరాల భూమి ఉన్నదని ఆమె స్పష్టం చేశారు. తోలుకట్ట ఎల్లయ్య ఆరుగురు కుమారులు భూమిని పంచుకుంటే ముగ్గురికి 1.15ఎకరాలు, మరో ముగ్గురికి 1.16 ఎకరాలు రావల్సి ఉన్నదని ఆమె చెప్పారు. 1985వ సంవత్సరం నుండి 2005 వరకు పహాణిలో ఆరుగురి పేర్లపై రికార్డె ఉందని ఆమె అన్నారు. కానీ, కీ.శే. తోలుకట్ట గోపయ్యకు రావాల్సిన భూమిని కీ.శే.తోలుకట్ట శివయ్య వారసులైన తోలుకట్ట బందయ్య, తోలుకట్ట రాజు అక్రమంగా మా భూమిని తమ పేర్లపై చేసుకున్నారని తోలుకట్ట వెంకటమ్మ తెలిపారు. సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి పరిశీలించి మాకు రావాల్సిన భూమిని మాకు ఇప్పించి బాధ్యులను కఠినంగా శిక్షించి మాకు న్యాయం చేయాలని ఆమె కోరారు. మాకు రావాల్సిన భూమి గురించి తహశీల్దార్ కు, ఆర్డీఓకు, జిల్లా కలెక్టర్ కు 2026 ఫిబ్రవరి 9 న లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామని ఆమె తెలిపారు. నేను ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి స్పందన లేకపోవడంతో 2026 మార్చి 9న కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశామని ఆమె తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె, ఆమె కుమారులు చెప్పారు.



# మెదక్‌లో పోలీసు వార్షిక క్రీడోత్సవాలకు ఘన ఆరంభం

**- ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 10, ప్రజా ప్రతిభ / ఏ. పెంటయ్య :

మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పోలీసు వార్షిక క్రీడోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ జెండా ఆవిష్కరించి క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.క్రీడోత్సవాల ప్రారంభానికి ముందు నిర్వహించిన పరేడ్‌ను ఎస్పీ పరిశీలించి సిబ్బంది నుంచి వందనం స్వీకరించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొంటూ క్రీడా స్ఫూర్తిని చాటారు.

ఈ సందర్భంగా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీసు సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తూ అనేక సవాళ్లను ఎదుర్కొంటారని, అలాంటి పరిస్థితుల్లో శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించి విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయని తెలిపారు.అదేవిధంగా క్రీడా పోటీలు సిబ్బందిలో ఐక్యత, జట్టు భావన, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. విధుల్లో ఎంత నిబద్ధతతో పనిచేస్తారో అదే ఉత్సాహంతో క్రీడల్లో కూడా పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచించారు. ఇటువంటి క్రీడా కార్యక్రమాలు పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా కీలకంగా ఉంటాయని చెప్పారు.ఈ క్రీడోత్సవాల్లో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, పరుగుపందెం, లాంగ్ జంప్, షాట్‌పుట్ వంటి పలు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీసు అధికారులు,



సిబ్బందికి ముగింపు కార్యక్రమంలో బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, సీఐలు మహేష్, రేణుక రెడ్డి,

## ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో

# భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులకు శిక్షణ

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 10 (ప్రజా ప్రతిభ / ఏ. పెంటయ్య :

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మార్చి 12వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల శిక్షణా తరగతులకు సంబంధించి మినిట్ టు మినిట్ కార్యక్రమాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు, అలాగే మార్చి 12న నిర్వహించనున్న మున్సిపల్ చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజాపాలనను మరింత ప్రజలకు చేరువ చేయడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం కోసం స్థానిక ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించడం ముఖ్యమని తెలిపారు. అందుకు అనుగుణంగా మార్చి 12న నిర్వహించే శిక్షణా కార్యక్రమానికి సంబంధించి విభాగాల వారీగా మినిట్ టు మినిట్ ప్రోగ్రామ్ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలను ప్రతిరోజూ సమీక్షిస్తూ మున్సిపల్ అధికారులు, జిల్లా పంచాయతి అధికారులు రోజువారీ నివేదికలు అందించాలని సూచించారు.ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, గ్రామాలు మరియు పట్టణాల్లో శుభ్రత, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భారత్‌లో వరల్డ్ కప్ గెలవడం చాలా ప్రత్యేకం

**సూర్యకుమార్ యాదవ్**

**రెండ్రోజుల పాటు బాగా తిని, హాయిగా నిద్రపోతా**

**తదుపరి లక్ష్యం 2028 ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలవడమేనని వెల్లడి**

**నాపై రోహిత్ శర్మ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టానన్న సూర్యకుమార్**

**విజయం తర్వాత ఉదయం 8 గంటల వరకు సంబరాలు చేసుకున్నామని వెల్లడి**



**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ వంటి మెగా టోర్నీని గెలిచిన తర్వాత మీ తదుపరి ప్రణాళిక ఏంటి? అని అడిగితే ఏ కెప్టెన్ అయినా తర్వాతి సిరీస్‌ల గురించో, భవిష్యత్ సవాళ్ల గురించో చెబుతారు. కానీ టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం చాలా సరదాగా, సింపుల్‌గా సమాధానమిచ్చాడు. "ప్రస్తుతానికి నా ప్లాన్ ఒక్కటే. ఇంటికి వెళ్లి, మంచి భోజనం చేసి, రెండ్రోజులు హాయిగా నిద్రపోవాలి. ఆ తర్వాతే మిగతా విషయాల గురించి ఆలోచిస్తా" అని తన తక్షణ కర్తవ్యాన్ని వెల్లడించాడు. స్వదేశంలో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో గెలిచి, ఈ ఘనత సాధించిన తొలి ఆతిథ్య జట్టుగా చరిత్ర సృష్టించిన ఆనందంలో ఉన్న సూర్య... ముంబైలోని తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడాడు. ఈ విజయం జట్టు సభ్యులదే కాదు, అభిమానులది కూడా అని అన్నాడు. "మీరంతా మాతో సమానంగా సంబరాలు చేసుకున్నారు. మీ అందరికీ అభినందనలు. భారత్‌లో ప్రపంచకప్ గెలవడం చాలా ప్రత్యేకమైన అనుభూతి. ఎంతో మంది మద్దతు, ప్రార్థనల వల్లే ఇది సాధ్యమైంది" అని తెలిపాడు.

ఈ విజయం వెనుక మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ప్రోత్సాహం ఎంతో ఉందని సూర్య గుర్తు చేసుకున్నాడు. "2024లో రోహిత్ కెప్టెన్సీలోనే మేం టీ20 ప్రపంచకప్ గెలిచాం. ఆ తర్వాత అతడు కెప్టెన్సీ నుంచి తప్పుకున్నప్పుడు నాపై పూర్తి నమ్మకం ఉంచాడు. గత రెండేళ్లుగా ఈ జట్టును విజయవంతంగా నడిపించాను. ఇప్పుడు ప్రపంచకప్ కూడా గెలిచాం. నాపై రోహిత్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టడం చాలా ఆనందంగా ఉంది. ఈ విజయం యావత్ భారతదేశానిది" అని సూర్య వివరించాడు. టోర్నమెంట్‌కు ముందు రోహిత్ వ్యాఖ్యలను కూడా సూర్య పంచుకున్నాడు. "మీ జట్టు చాలా బాగుంది. ధైర్యంగా ఆడండి. గెలుపు మీదే అవుతుంది" అని రోహిత్ చెప్పిన మాటలు తమలో స్ఫూర్తి నింపాయని అన్నాడు.

ప్రస్తుత విజయంతోనే ఆగిపోమని, భవిష్యత్ లక్ష్యాలపై తమకు స్పష్టమైన ప్రణాళిక ఉందని సూర్య వెల్లడించాడు. "2028లో జరగనున్న ఒలింపిక్స్‌లో క్రికెట్ తరపున దేశానికి స్వర్ణ పతకం అందించడమే మా తదుపరి లక్ష్యం. అదే ఏడాది మరో టీ20 ప్రపంచకప్ కూడా ఉంది. కాబట్టి హ్యాట్రిక్ ప్రపంచకప్‌లు గెలిచేందుకు మా వంతు కృషి చేస్తాం" అని ధీమా వ్యక్తం చేశాడు. ప్రపంచకప్ గెలిచిన రాత్రి జరిగిన సంబరాల గురించి చెబుతూ... "ఆ రాత్రి మేం ఏం చేశామో చెప్పాలనుంది కానీ... ఉదయం 8 గంటల వరకు మేల్కొనే ఉన్నాం. ఒక టీమ్‌గా గెలిచినప్పుడు సంబరాలు కూడా కలిసే చేసుకోవాలి. అందుకే మేమంతా కలిసే ఆనందాన్ని పంచుకున్నాం" అని సూర్య తెలిపాడు.

వరుసగా రెండుసార్లు (2024, 2026) ఐసీసీ టోర్నీలు గెలవడంతో తమపై ఒత్తిడి ఉన్నప్పటికీ, సరైన సమయంలో రాణించామని సూర్య పేర్కొన్నాడు. ఒత్తిడి లేకపోతే ఆటలో మజా ఉండదని వ్యాఖ్యానించాడు. ముంబై చేరుకున్న తర్వాతే ప్రపంచకప్ గెలిచామనే అసలైన భావన కలుగుతోందని, ఈ ఆనందం చాలాకాలం పాటు తనతోనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. తన క్రికెట్ ప్రయాణం మొదలైన ముంబైని ఎప్పటికీ వీడనని, తాను భారతీయుడిగా గర్విస్తున్నానని సూర్య పేర్కొన్నాడు.

## బ్యాంకు ఖాతాల్లో మినిమం బ్యాలెన్స్ లేకపోవడంతో మూడేళ్లలో రూ.11,000 కోట్లు వసూలు

**కనీస నిల్వలు లేనందుకు ప్రైవేటు రంగ బ్యాంకులు వసూలు చేసిన ఛార్జీలు రూ.11 వేల కోట్లు**

**రూ.8 వేల కోట్లు వసూలు చేసిన ప్రభుత్వరంగ బ్యాంకులు**

**పార్లమెంటుకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చిన నిర్మలా సీతారామన్**



**న్యూఢిల్లీ:** బ్యాంకు ఖాతాల్లో కనీస నిల్వలు (మినిమం బ్యాలెన్స్) లేని కారణంగా గడిచిన మూడేళ్లలో ప్రైవేటు రంగ బ్యాంకులు ఖాతాదారుల నుంచి రూ.11 వేల కోట్లు వసూలు చేసినట్లు కేంద్రం పార్లమెంటుకు వెల్లడించింది. ఇదే కాలంలో ప్రభుత్వరంగ బ్యాంకులు రూ.8 వేల కోట్లు వసూలుచేసినట్లు తెలిపింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటుకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

ప్రైవేటు రంగ బ్యాంకుల్లో హెచ్‌డీఎఫ్‌సీ అత్యధికంగా రూ.3,800 కోట్లు కనీస నిల్వల నిబంధన పేరుతో ఖాతాదారుల నుంచి వసూలు చేసినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. ఆ తర్వాత యాక్సిస్ బ్యాంకు రూ.2,700 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంకు రూ.1,200 కోట్ల చొప్పున వసూలు చేశాయి. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో పంజాబ్ నేషనల్ బ్యాంకు అత్యధికంగా రూ.1,500 కోట్లు వసూలు చేయగా, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.1,200 కోట్లు, ఇండియన్ బ్యాంకు రూ.1,100 కోట్ల చొప్పున వసూలు చేసినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. కాగా, కనీస నిల్వలపై ఎస్బీఐ 2020 మార్చి నుంచి ఛార్జీలు వసూలు చేయడం లేదు. గత ఏడాది నుంచి పంజాబ్ నేషనల్ బ్యాంకు, కెనరా బ్యాంకు కూడా ఈ ఛార్జీలను తొలగించాయి.

## ట్రంప్ వ్యాఖ్యలతో మార్కెట్లకు జోష్..

**రెండు రోజుల నష్టాలకు బ్రేక్**

**రెండు రోజుల నష్టాలకు తెరదించుతూ లాభాల్లో ముగిసిన మార్కెట్లు**

**ఇరాన్ యుద్ధం త్వరలో ముగియవచ్చన్న ట్రంప్ వ్యాఖ్యలతో సానుకూల సంకేతాలు**

**640 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్, 233 పాయింట్లు పెరిగిన నిఫ్టీ**

**సూచీలను మించి రాణించిన మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు**

**ఆటో రంగంలో కొనుగోళ్ల మద్దతు, ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి**



**ముంబై:** రెండు రోజుల వరుస నష్టాలకు తెరదించుతూ మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. ఇరాన్‌తో యుద్ధం త్వరలోనే ముగియవచ్చంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. దీంతో అంతర్జాతీయంగా ఆందోళనలు తగ్గడంతో కొనుగోళ్లకు మద్దతు లభించింది.

మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 639.82 పాయింట్లు పెరిగి 78,205.98 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 233.5 పాయింట్లు లాభపడి 24,261.6 వద్ద ముగిసింది. ఇరాన్‌తో వివాదం కారణంగా గత కొన్ని రోజులుగా అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనయ్యాయి. అయితే, ఈ వివాదం త్వరలోనే పరిష్కారమవుతుందని ట్రంప్ సూచించడంతో గ్లోబల్ మార్కెట్లలో సానుకూల వాతావరణం నెలకొంది. ఈ పరిణామంతో అంతర్జాతీయ ముడిచమురు ధరలు కూడా దిగిరావడంతో మార్కెట్లకు కలిసొచ్చింది.

ట్రేడింగ్‌లో బెంచ్‌మార్క్ సూచీల కంటే బ్రాడర్ మార్కెట్లు మెరుగైన పనితీరు కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 1.62 శాతం, స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.12 శాతం మేర లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఆటో సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి. అయితే, నిఫ్టీ ఐటీ సూచీ అమ్మకాల ఒత్తిడికి గురైంది. ఆయిల్ అండ్ గ్యాస్ రంగం కూడా బలహీనంగానే కదలాడింది. టెక్నికల్‌గా నిఫ్టీకి 24,300 వద్ద తక్షణ నిరోధం ఉందని, దానిని దాటితే 24,600 స్థాయికి చేరవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో, 24,000 స్థాయి కీలక మద్దతుగా పనిచేస్తుందని విశ్లేషకులు తెలిపారు. మధ్యప్రాచ్యంలోని పరిణామాలు, అంతర్జాతీయ ఆర్థిక సంకేతాలను బట్టి మార్కెట్ల భవిష్యత్ గమనం ఆధారపడి ఉంటుంది.

## ఇరాన్ యుద్ధం ఎఫెక్ట్...

**బెంగళూరు తర్వాత ముంబైలో 20 శాతం హోటళ్లు బంద్**

**వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా ముంబైలో హోటళ్లు బంద్**

**రాబోయే రెండు రోజుల్లో నగరంలో సగం హోటళ్లు మూతపడే అవకాశం**

**ఢిల్లీ, బెంగళూరులలోను తాత్కాలికంగా హోటళ్లు బంద్**



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం నిత్యావసర వస్తువులపై భారీగా పడుతోంది. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉండటం లేదంటూ బెంగళూరులో హోటల్స్ అసోసియేషన్ ఈరోజు నుంచి రెస్టారెంట్లు, హోటళ్లను మూసివేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా ముంబైలో కూడా 20 శాతం హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడ్డాయి.

ఈ మేరకు ముంబై హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ మంగళవారం వెల్లడించింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రెండు రోజుల్లో నగరంలో సగం హోటళ్లు మూతపడతాయని ఆందోళన వ్యక్తం చేసింది. వాణిజ్య సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో ఢిల్లీ, బెంగళూరు సహా వివిధ నగరాల్లో పలు హోటళ్లను తాత్కాలికంగా మూసివేశారు. సిలిండర్ల కొరత కారణంగా తమ వ్యాపారం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గ్యాస్ సిలిండర్ల కొరత వల్ల కొన్ని ప్రాంతాల్లో బ్లాక్‌లో విక్రయాలు జరుగుతున్నాయి. బ్లాక్‌లో విక్రయాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని ప్రస్తుతం ఉన్న 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. వాణిజ్య సిలిండర్ల సరఫరాను సమీక్షించేందుకు చమురు మంత్రిత్వ శాఖ ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

## క్షమాపణ సరిపోలేదు.. భారత పేసర్‌కు భారీ జరిమానా..!



**న్యూఢిల్లీ:** పొట్టి ప్రపంచకప్ విజయాన్ని ఆస్వాదిస్తున్న భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు భారీ జరిమానా పడింది. ఫైనల్ మ్యాచ్‌లో ఐసీసీ నియమావళిని ఉల్లంఘించిన అతడు మ్యాచ్ ఫీజులో పెద్ద మొత్తాన్ని కోల్పోవాల్సి వచ్చింది. న్యూజిలాండ్ క్రికెట్ డారిల్ మిచెల్ మీదకు అకారణంగా బంతిని విసిరినందుకు భారత పేసర్‌కు మొట్టికాయలు వేసింది అత్యున్నత క్రికెట్ మండలి. మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్ క్షమాపణలు చెప్పినా ఐసీసీ మాత్రం ఫైన్ ఫైనే అని మరోసారి అలా ప్రవర్తించకుండా కఠిన చర్య తీసుకుంది. అసలేం జరిగిందంటే..

భారత్, న్యూజిలాండ్ మధ్య నరేంద్ర మోడీ స్టేడియంలో మార్చి 8న జరిగిన ఫైనల్లో అర్ష్‌దీప్ సింగ్ ఐసీసీ కోడ్‌ను ఉల్లంఘించాడు. టీమిండియా నిర్దేశించిన 256 పరుగుల ఛేదనలో 77 పరుగులకే సగం వికెట్లు పడిన వేళ.. కెప్టెన్ మిచెల్ శాంట్నర్(43)తో కలిసి డారిల్ మిచెల్ (17) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. అయితే.. 11 వ ఓవర్లో బంతి అందుకున్న అర్ష్‌దీప్‌ను ఉతికేస్తూ మిచెల్ రెండు భారీ సిక్సర్లు బాదాడు. దాంతో, అసహనానికి గురయ్యాడీ పేసర్. మూడో బంతిని కివీస్ బ్యాటర్ స్ట్రెయిట్‌గా ఆడడంతో గబుక్కున అందుకున్న అర్ష్‌దీప్ బంతిని వేగంగా అతడివైపు విసిరాడు. బంతి నేరుగా వెళ్లి మిచెల్‌కు గట్టిగానే తాకింది.

భారత పేసర్ తీరుతో చిర్రెత్తుకొచ్చిన మిచెల్.. 'ఏయ్ మ్యాన్ నీకేమైనా పిచ్చా.. ఏమైంది.. ఎందుకిలా విసిరావు' అని కోపంగా అరుస్తూ అర్ష్‌దీప్ వైపు వచ్చాడు. అంతలోనే టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కలుగచేసుకొని.. కివీస్ స్టార్‌కు నచ్చచెప్పాడు. అంపైర్ రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ సైతం భారత బౌలర్ ప్రవర్తనను తప్పుపట్టి మందలించాడు. ఆ ఓవర్ చివరి బంతికి మిచెల్, అర్ష్‌దీప్ షేక్ హ్యాండ్ ఇచ్చుకోవడంతో అంతా సద్దుమణిగింది అనిపించింది. భారత్ గెలిచిన తర్వాత అర్ష్‌దీప్ తాను మిచెల్‌కు సారీ చెప్పానని వెల్లడించాడు. కానీ, మిచెల్ తేలికగా తీసుకున్న ఈ విషయాన్ని ఆన్‌ఫీల్డ్ అంపైర్లు, రిఫరీలు మాత్రం వదల్లేదు.

మైదానంలో అనుచిత ప్రవర్తనకు పాల్పడిన అర్ష్‌దీప్ ఐసీసీ నియమ నిబంధనలను ఉల్లంఘించడాన్ని నేరంగా పరిగణించాడు. ఆర్టికల్ 2.9 ప్రకారం క్రికెట్ వస్తువులను అగౌరపరచడం, బంతి లేదా.. బ్యాటుతో ఆటగాళ్లను గాయపరచాలని చూడడం వంటివి తీవ్రమైన నేరం కిందకు వస్తాయి.

## ప్రపంచ కప్ విజేతలకు బీసీసీఐ భారీ నజరానా..

**రూ.131 కోట్ల ప్రైజ్‌మనీ..**

**ఎలా పంచుతారంటే..**



**న్యూఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్ 2026 ట్రోఫీ గెలిచిన భారత జట్టుకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. గత రికార్డులను తిరగరాస్తూ ఏకంగా రూ.131 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటించింది. ఇది ఇప్పటివరకు వరల్డ్ కప్ విజేతలైన భారత జట్టుకు ఇచ్చిన అత్యధిక నజరానా. ఈ విషయాన్ని బీసీసీఐ సెక్రెటరీ దేవ్‌జిత్ సైకియా మంగళవారం వెల్లడించారు. గతంలో 2024లో రోహిత్ శర్మ నాయకత్వంలో భారత జట్టు టీ20 వరల్డ్ కప్ గెలిచిన సంగతి తెలిసిందే.

అప్పట్లో ఈ జట్టుకు రూ.125 కోట్ల ప్రైజ్‌మనీ అందించగా, ఇప్పుడు అంతకంటే ఎక్కువగా బహుమతి ప్రకటించింది బీసీసీఐ. రూ.6 కోట్లు పెంచి రూ.131 కోట్లను బహమతిగా ఇవ్వనుంది. ఇక టోర్నీలో విజేతగా నిలిచిన జట్టుకు అందించే ప్రైజ్‌మనీగా ఇండియాకు ఐసీసీ నుంచి రూ.27.48 కోట్లు దక్కిన సంగతి తెలిసిందే. రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్ జట్టుకు రూ.14.65 కోట్లు అందాయి. బీసీసీఐ ప్రకటించిన రూ.131 కోట్లను జట్టులోని 15 మంది సభ్యులకు అందజేస్తారు. అలాగే కోచింగ్ స్టాఫ్, ఇతర సపోర్టింగ్ స్టాఫ్‌కు కూడా ఇందులో వాటా ఉంటుంది. ఈ నగదు బహుమతికి సంబంధించిన బ్రేక్‌డౌన్‌ను బీసీసీఐ అధికారికంగా వెల్లడించదు. కానీ, అత్యధిక అమౌంట్ ఆటగాళ్లకు సమంగా అందుతుంది. ఆ తర్వాత కోచింగ్ స్టాఫ్‌కు దక్కుతుంది.

చివరగా సపోర్టింగ్ స్టాఫ్‌కు అందజేస్తారు. వీరికి ఎంత ఇవ్వాలి అనేది బీసీసీఐ పెద్దలు నిర్ణయిస్తారు. ఇక కెప్టెన్ సూర్య కుమార్‌కు అందరికంటే ఎక్కువగా భారీగా ప్రోత్సాహం అందుతుంది. ఆదివారం జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచులో న్యూజిలాండ్‌పై ఇండియా భారీ విజయం సాధించింది. అందులోనూ సొంతగడ్డపై ఇలా తొలిసారి టోర్నీ గెలిచింది. దీంతో దేశవ్యాప్తంగా జట్టుపై ప్రశంసల వర్షం కురుస్తోంది.

## ఐపీఎల్ కోచ్‌గా ఆస్ట్రేలియా దిగ్గజం..

**ఆ జట్టు బ్యాటింగ్ అదరడం ఖాయం..!**



**న్యూఢిల్లీ:** పొట్టి ప్రపంచకప్ ముగియడమే ఆలస్యం ఐపీఎల్ హంగామాకు తెరతీసింది బీసీసీఐ. మార్చి 28 నుంచి 19వ సీజన్ ఆరంభం కానుందని భారత బోర్డు ప్రకటించింది. మెగా టోర్నీకి మరో పద్దెనిమిది రోజులే ఉండడంతో ఫ్రాంచైజీలు అన్ని విభాగాలను సరి చూసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే గుజరాత్ టైటాన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. గత సీజన్‌లో వైఫల్యాన్ని దృష్టిలో ఉంచుకొని దిగ్గజ ఆటగాడిని బ్యాటింగ్ కోచ్‌గా నియమించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఒకప్పుడు విధ్వంసక ఆటగాడైన ఆస్ట్రేలియా వెటరన్ మాథ్యూ హేడెన్‌కు బాధ్యతలు అప్పగించింది గుజరాత్ యాజమాన్యం.

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ ప్రారంభ తేదీ రావడమే ఆలస్యం గుజరాత్ టైటాన్స్ జోరు పెంచింది. బ్యాటింగ్ యూనిట్‌ను మరింత సానబెట్టేందుకు మాథ్యూ హేడెన్‌ను కోచ్‌గా నియమించింది. ఈ విషయాన్ని మంగళవారం ఎక్స్ వేదికగా ఫ్రాంచైజీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ విక్రమ్ సోలంకీ వెల్లడించాడు.

'గుజరాత్ టైటాన్స్ ప్రయాణంలో మాథ్యూ హేడెన్‌ను కోచ్‌గా నియమించడం చాలా కీలకమైనది. ఫ్రాంచైజీగా మేము అత్యున్నత ఆటను.. దీర్ఘ కాలిక విజయాలను సాధించాలనుకుంటున్నాం. అందుకే నిరంతరం జట్టును పటిష్టం చేయడంపై దృష్టి సారిస్తాం. అంతర్జాతీయ క్రికెట్‌లో హెడేన్ అనుభవం.. మెంటార్‌గా అతడు అందించిన సేవలు గుజరాత్ బ్యాటింగ్ బలోపేతంలో కీలకం కానున్నాయి' అని సోలంకీ తెలిపాడు.

తనను గుజరాత్ ఫ్రాంచైజీ బ్యాటింగ్ కోచ్‌గా నియమించడంపై ఆస్ట్రేలియా వెటరన్ సంతోషం వ్యక్తం చేశాడు. 'మంచి బ్యాటింగ్ ప్రదర్శన చేయాలంటే ఒత్తిడి ఉండాలి. అత్యుత్తమ ఆట మ్యాచ్‌ను శాసిస్తుంది. ఈ ప్రమాణాలనే గుజరాత్ టైటాన్స్ జట్టులో పెంపొందించాలని అనుకుంటున్నా' అని హేడెన్ పేర్కొన్నాడు.

### 15 వేలకు పైగా పరుగులు

మేటి ఓపెనర్, అత్యుత్తమ ఆటగాడైన హెడేన్ ఆసీస్ వరల్డ్‌కప్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. మొత్తంగా 273 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 40 సెంచరీల (టెస్టుల్లో30 , వన్డేల్లో 10)తో కలిపి 15,000లకు పైగా పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించాడీ చిచ్చరపిడుగు. వీడ్కోలు తర్వాత కామెంటేటర్‌గా, కోచ్‌గానూ రాణిస్తున్న హెడేన్ కొన్ని రోజులు పాకిస్థాన్ జట్టుకు సేవలందించాడు.

ఇకపై ఈ వెటరన్ ప్లేయర్ గుజరాత్ టైటాన్స్ విజయాల్లో భాగం కానున్నాడు. 2022లో ఐపీఎల్‌లో అడుగుపెడుతూనే హార్దిక్ పాండ్యా సారథ్యంలో విజేతగా నిలిచిన గుజరాత్.. రెండోసారి మాత్రం ఫైనల్లో తడబడింది. గత సీజన్‌లో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో ప్లే ఆఫ్స్ చేరలేకపోయిన గుజరాత్ ఈసారి గొప్పగా రాణించాలనే పట్టుదలతో ఉంది.

## దివ్యాంగురాలికి పుష్ప అండ

**జీవితాంతం నెలకు రూ. 7,500 సాయం ప్రకటన**



**టాకీస్:** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో గత నెల 28న జరిగిన బాణసంచా తయారీ కేంద్రం అగ్నిప్రమాదం అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘోర ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయి అనాథగా మిగిలిన మానసిక దివ్యాంగురాలు కడింపల్లి దుర్గ దీనస్థితి సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ హృదయ విదారక గాథపై స్పందించిన టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, ఆమెకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. దుర్గ పోషణ కోసం తన వంతు సహాయంగా జీవితాంతం ప్రతి నెలా రూ. 7,500 ఆమె బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు అల్లు అర్జున్ ప్రకటించారు. బన్నీ వాసు పర్యవేక్షణలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు నేరుగా దుర్గ నివాసానికి వెళ్లి, ఆమె కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, భవిష్యత్తులోనూ ఆమెకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు.

## ఎట్టకేలకు ఓటీటీలోకి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'..



**టాకీస్:** మాస్ మహారాజా రవితేజ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రం ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద మంచి విజయం అందుకున్నప్పటికీ డిజిటల్ ప్రీమియర్ కోసం ప్రేక్షకులు భారీగా ఎదురుచూస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. దీంతో ఈ వారం మార్చి 13 శుక్రవారం నుంచి ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. డైరెక్టర్ కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఫ్యామిలీ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి కథానాయికలుగా నటించారు. సునీల్, సత్య, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించగా, భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. థియేటర్లలో విడుదలైన దాదాపు 60 రోజుల తర్వాత ఓటీటీలోకి వస్తున్న ఈ చిత్రం, రవితేజ మార్క్ కామెడీ మరియు ఫ్యామిలీ సెంటిమెంట్‌ను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ వీకెండ్‌లో మంచి వినోదాన్ని అందిస్తుందని చెప్పవచ్చు.



# గోపీచంద్ మూవీలో రీతూవర్మ

**టాకీస్:** హీరో గోపీచంద్ మరో ప్రతిష్టాత్మక చిత్రంతో అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. సంకల్ప్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. గోపీచంద్ 33వ చిత్రంగా ఇది ప్రచారంలో ఉంది. భారీ బ్జడెట్‌తో రానున్న ఈ సినిమాలో రీతు వర్మను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఆమె పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో రీతూ 'సత్యవతి' అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. పోస్టర్‌లో ఆమె లుక్ పవర్‌ఫుల్‌గా, పాత్రకు తగ్గట్టుగా వైవిధ్యంగా కనిపిస్తోంది.



7వ శతాబ్దానికి చెందిన, చరిత్రలో పెద్దగా వెలుగులోకి రాని ఓ యదార్థ సంఘటన నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతుండటం విశేషం. మరింత సమాచారం, ఇతర నటీనటుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్'కు యు/ఏ సర్టిఫికెట్.. రన్ టైమ్ ఎంతంటే..

**పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' సెన్సార్ పూర్తి**
**సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి యు/ఏ సర్టిఫికెట్**
**మార్చి 19న ఉగాది పండుగ కానుకగా ప్రపంచవ్యాప్త విడుదల**
**2 గంటల 29 నిమిషాల రన్ టైమ్‌తో రానున్న చిత్రం**

**టాకీస్:** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా విడుదలకు రంగం సిద్ధమైంది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్ సీ) ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికేట్ జారీ చేసింది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ ఓ కొత్త పోస్టర్‌తో అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా రన్ టైమ్ 2 గంటల 29 నిమిషాలుగా ఖరారైంది. హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు.

వాస్తవానికి ఈ సినిమాను మార్చి 26న విడుదల చేయాలని మొదట భావించారు. అయితే, అదే తేదీకి రావాల్సిన 'టాక్సిక్' అనే మరో సినిమా వాయిదా పడటంతో, ఆ స్లాట్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' దక్కించుకుంది. దీంతో ఉగాది పండుగను పురస్కరించుకుని మార్చి 19నే ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఇదే రోజున రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2' కూడా విడుదల కానుండటంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొంది.



ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ పాటలు స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. సెన్సార్ పనులు కూడా పూర్తి కావడంతో, ప్రమోషన్ల వేగాన్ని పెంచి, ప్రకటించిన తేదీకి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

## ప్రభాస్ స్పిరిట్ కోసం అభిమానుల ఎదురుచూపు

**టాకీస్:** రాజాసాబ్ డిజాస్టర్‌తో ఇప్పుడు ప్రభాస్ అభిమానులు ఆయన తదుపరి సినిమా స్పిరిట్ కోసం తెగ ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్‌లలో ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా స్పిరిట్ అభిమానుల అంచనాలకు తగ్గట్లుగా రూపొందించడంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రయత్నిస్తున్నారు. ఈ చిత్రం ఒక పవర్‌ఫుల్ కాప్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి తృప్తి దిమ్రి నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ప్రస్తుత షెడ్యూల్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ జరుగుతుండగా, అది పూర్తయ్యిన వెంటనే ఒక గ్రాండ్ సాంగ్‌ను షూట్ చేయాలని చిత్రబృందం ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ పాట సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా ఈ సాంగ్‌లో ప్రభాస్ మాస్ స్టెప్స్‌తో పాటు తృప్తి దిమ్రి గ్లామర్ కూడా హైలైట్‌గా ఉండనుందని చెబుతున్నారు. భారీ సెట్స్, గ్రాండ్ విజువల్స్‌తో ఈ పాటను తెరకెక్కించేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక 'స్పిరిట్' సినిమా మొత్తంగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఇందులో ప్రభాస్ ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్



ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా ప్రభాస్ లుక్ పూర్తిగా వైల్డ్ అండ్ మాస్ అవతార్‌లో ఉండటంతో అభిమానుల్లో ఈ సినిమాపై హైప్ మరింత పెరిగింది. కథలోని ఎమోషన్, యాక్షన్‌కు తగ్గట్టుగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రత్యేకంగా ఉండబోతుందని సమాచారం. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను టి-సిరీస్‌తో పాటు భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కథ విషయానికి వస్తే, 'స్పిరిట్' మెయిన్ కాన్సెప్ట్ పూర్తిగా కొత్తగా ఉండబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

## రామ్‌చరణ్ కోసం రెండు వర్షన్లలో కథ

**దర్శకుడు సుకుమార్ స్పష్టీకరణ**

**టాకీస్:** రామ్‌చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఆర్సీ 17'గా ఇది ప్రచారంలో ఉంది. ఇటీవల ఈ సినిమా గురించి సుకుమార్ అసిస్టెంట్, దర్శకుడు హుస్సేన్ షా కిరణ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ చేసిన కామెంట్స్ అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. తాజాగా ఆయన తన కామెంట్స్‌పై క్లారిటీ ఇచ్చారు. రామ్ చరణ్ సినిమా కోసం రెండు కథలు రాస్తున్నట్లు హుస్సేన్ షా చెప్పారు. దీంతో కథ ఇంకా ÷నైల్ కాలేదని, సినిమా సెట్స్ పైకి వెళ్లడానికి చాలా సమయం పడుతుందేమోనని మెగా అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా ఆ కామెంట్స్‌పై ఆయన క్లారిటీ ఇచ్చారు. రెండు కథలు కాదని.. ఒకే కథ రెండు వెర్షన్‌లు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. వాటిలో అత్యుత్తమమైన దాన్ని ఎంపిక చేసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ఆర్సీ17 చిత్రానికి సంబంధించిన కథ ఇప్పటికే పూర్తిగా లాక్ అయిందని, సినిమా ఆలస్యం అవుతుందన్న వార్తల్లో వాస్తవం లేదని అన్నారు. 'రంగస్థలం' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సుకుమార్ - రామ్‌చరణ్ కాంబినేషన్‌లో రానుండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చరణ్ 'పెద్ది'తో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది.



Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341